సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 22 మే, 2016 సంపుటి : 1 సంచిక 34 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

సీఎం గారూ ...

ఒక్కసారి మా ఇంటికి రారూ...

ఫ్లాష్

రాజధాని ప్రతినిధి ,(రాయపూడి) : గుండెల్లో ప్రతిష్టితమైన సీతారామస్వామిని భక్తాంజనేయలు గుండె చీల్చుకొని ప్రదర్శించినట్లే మహ్మద్ రబ్బానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామి భక్తిని నిరూపించు కుంటున్నారు. నా జీవితం చంద్రబాబునాయుడు ప్రసాదించిందని ఆయన ఏం చెయ్యమంటే అది చేస్తాను...ఆయనే నా దైవం.. ఆయన లేనిదే నా జీవితం లేదని, భావోద్వేగాలతో చలించిపోయారు రబ్బానీ... ఇప్పటికే చంద్రబాబునాయుడు ప్రతిమ పరిమాణం కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేసిన మహ్మద్ రబ్బాని వార్తల్లోకి ఎక్కారు. తన సంపాదనలోని 30 శాతాన్ని వాటికే కేటాయిస్తున్నానని ప్రస్తుతం నారాలోకేష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపారు. వివరాల్లోకెళితే...

వినుకొండకు చెందిన మహ్మద్ రబ్బానీ సీలింగ్ పనులు చేస్తుంటారు. చిన్నప్పటి నుంచి బాలకృష్ణకు వీరాభిమాని అలా తెలుగుదేశానికి చేరువై నిజమైన కార్యకర్తగా పనిచేశారు. అనుకోని సమస్యలు ఎదురై ఎంతమందికి విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది. సమస్యలు చుట్టుముట్టడంతో విరక్తి చెందిన తాను కుటుంబంతో కలిపి ఆత్మహత్య చేసుకుందామని, దానికి ముందు ఒకేసారి తన ప్రాణం అయిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలుద్దామని భార్య, కూతురు, తను కలసి హైదరాబాద్ వెళ్లామన్నారు. అయితే సెక్యూరిటీ వాళ్లు తమను లోపలికి పంపలేదని, అదే సమయానికి చంద్రబాబును కలవటానికి వెళుతున్న ములుగు ఎమ్మెల్యే సీతక్కను పట్టుకొని తన భార్య ఏడ్చిందని, కాసేపటికి మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చారని వారిరువురి దయతో తన కుటుంబానికి చంద్రబాబు దర్శనం కలిగిందన్నారు. మా అర్జీతీసుకొని, బాధలు విన్న చంద్రబాబు వెనువెంటనే ప్రతిస్పందించి , 24 గంటలు కాకముందే తమ సమస్యలు తీర్చారని, మా ఈ జీవితాలు చంద్రన్న కే అంకితమన్నారని, ఆయనకు ప్రాణాలిమ్మన్నా ఇస్తామని రబ్బానీ తెలిపారు.

ఆయన చేసిన మేలుకు కృతజ్ఞతగా ఆయన ప్రతిమ సైజు కాంస్యవిగ్రహాన్ని ఇంటిముందు నిలువెత్తు స్తంభం ఏర్పాటుచేసి దానిపై పెట్టానన్నారు. దీంతో తాను చంద్రబాబు రుణం తీరిపోయిందనుకోవడం లేదని, తాను ఉడతాభక్తిగా చేయగలిగిందేనని ఆయన

➤ మిగతా 2లో..

రబ్బానీ కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు నాయుడు



ఇంటి ఎదుట ఏర్పాటుచేసిన సీఎం కాంశ్య విగ్రహం

ఇప్పుడు కూడా మంచి ముహూర్తాలున్నాయ్ ....

ఆకుల వేణునాథ్

రాజధాని ప్రతినిధి, విజయవాడ : శుక్ర మౌఢ్యమి కావడంతో వివాహానికి ముహూర్తాలు లేవని అంటున్నారని అయితే అటువంటి దేమీ లేదని, నిరభ్యంతరంగా పెళ్లిళ్లు చేసుకోవచ్చని ప్రముఖ సిద్ధాంతి ఆకుల వేణునాథ్ తెలిపారు. నిజానికి శుక్ర మౌఢ్యమి చాలా మంచిదని అయితే ఈ ముహూర్తాల్లో పెళ్లి చేసుకున్నవారిలో ఆడవారిది పై చేయిగా ఉండే అవకాశం ఉన్నందువల్ల పెళ్లిళ్లు జరపరని రాజధాని వార్తలకు తెలిపారు. పుట్టుకతో అందరూ మంచి ముహూర్తాలతో పుట్టరని అయినప్పటికీ , పెళ్లిళ్లు కాకుండా ఎవ్వరూ మిగలరు దీనికి కారణం గ్రహసంయోగం, భగవదేచ్ఛ అంటారాయన. మే 8నుంచి జూన్1 వరకు వైశాఖమని దీనిలో చాలా ముహూర్తాలున్నాయన్నారు. గురువు సింహరాశిలో సంచారం చేయటం వల్ల వివాహానికి గొప్ప అదృష్టమని, దీనిలో పెళ్లిళ్లు చేసుకున్నవారు సుఖసంతోషాలతో తృప్తిగా జీవనం కొనసాగిస్తారన్నారు. శుక్ర మౌఢ్యమి అంటే శుక్రుడు,మేషం,వృషభంలోనూ రెండు రాశుల్లో బలం అదృష్టం .గురినికి శుక్రుడు పంచమ భాగ్యాధిపతి స్థానంలో సంచారం వల్ల భార్యాభర్తలు ఒకరికి ఒకరు అనుకూలించి నడుస్తారన్నారు. 1970 నుంచి 1985 వరకు పుట్టిన వారిలో వివాహయోగం (లేటుపెళ్లిళ్లు) ఇంతవరకు లేనివారికి ఈ సమయం చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రేమ, పెద్దలు కుదిర్చిన వివాహాలతో పాటు 1985 తర్వాత పుట్టిన వారుకూడా పెళ్లిళ్లు చేసుకోవచ్చన్నారు. సిద్దాంతులు, పురోహితులు ఈ విషయంపై ఆలోచించాలన్నారు. గురువు పంచమ చూపుతో ధనుస్సు సప్తమి చూపుతో కుంభం, భాగ్యచూపుతో మేషం చూడటంతో అన్ని విశేషాలు కలుగుతాయన్నారు. సూర్యుడు మేషరాశి,ఉచ్ఛస్థానం వృషభం మిత్రమ క్రుత్రిక 3, రోహిణి 4 పాదాలు మృగశిర 4 పాదాలు సొంత మిత్ర నక్షత్రాలు సంచారం మరింత అదృష్టమని వేణనాథ్ తెలుపుతూ వివాహంకోసం ప్రయత్నిస్తున్నవారు దీనిపై ఆలోచించాలన్నారు. ఇప్పటికే మంచి సమయం అంటూ ముహూర్తాలు చూసి ఆపరేషన్‌తో పిల్లలను తీస్తున్న డాక్టర్లు ఉన్నారని, రానున్న రెండేళ్లలో ప్రతిరోజు వివాహాలు, సంక్రాంతి 20,25 తారీఖులో చేయవలసి

➤ మిగతా 4లో..

ఆదివారం రాజధాని

- మచిలీపట్నం ఓడరేవు నిర్మాణ పనులు
- అమరావతిలో పురావస్తు కార్యాలయం నిర్మించాలి : జాస్తి వీరాంజనేయులు
- ఆగష్టు నెలాఖరు నాటికి రాజధాని వాసులకు ఇళ్ల స్థలాలు
- 'పుట్టుమచ్చ' ఖాదర్ మొహిద్దీన్‌కు ప్రజల్విత సాహితి సేవామూర్తి పురస్కారం
- పురోహితులకు గుర్తింపు కార్డులు ఇవ్వనున్న దేవదాయ శాఖ
- ప్రవాస ఆంధ్రుల కోసం స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేయనున్న ఏపీ ప్రభుత్వం
- తూర్పుముఖంగా రాజధానిలో శ్రీవారి ఆలయం –చదలవాడ కృష్ణ మూర్తి టిటిడి ఛైర్మన్
- అమరావతి వెళ్లే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం 3 రోజులు ప్రత్యేక సాధారణ సెలవులు
- రాజధాని వాసులకు ఉచిత వైద్యం, విద్య
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా లావు నాగేశ్వరరావు ప్రమాణం
- రూ.11924 కోట్లలో పుష్కరాల సందర్భంగా రూ.80 లక్షలతో తుళ్ళూరు మండల ఆలయాల అభివృద్ధి
- 2018 చివరికి అమరావతికి మెట్రోరైలు
- మత్స్యశాఖలో పథకాల అమలుకు మార్గదర్శకాల ఆమోదం
- యు.ఆర్.రావుకు (ఐఎయఫ్) అంతర్జాతీయ అంతరిక్ష పురస్కారానికి ఎంపిక
- రాయపూడిలో ఇంకుడు గుంతల కార్యక్రమం
- ఐసిసి క్రికెట్ ఛైర్మన్‌గా మళ్లీ అనీల్ కుంబ్లే
- వెలగపూడిలో పోలీసు కార్యలయానికి స్థలం కోరిన అధికారులు

ఎడారిగా మారుతున్న కృష్ణా-గోదావరి డెల్టా

- రాష్ట్ర దుర్భిక్షానికి ఎగువ రాష్ట్రాల జలదోపిడీయే కారణం
- డెల్టా సస్యశ్యామలంగా ఉంటేనే నవ్యాంధ్ర అభివృద్ధి
- మేధావుల ఆందోళన

రాజధాని ప్రతినిధి, విజయవాడ : ఎగువ రాష్ట్రాల జలదోపిడీ కారణంగా సుమారు 40 లక్షల ఎకరాల ఆయకట్టుగల కృష్ణా–గాదావరి డెల్టా త్వరలోనే ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉందని నీటిపారుదల రంగ నిపుణులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్, జర్నలిస్ట్ ఆంగ్ల మాసపత్రిక ఆధ్వర్యాన 'కృష్ణా గోదావరి డెల్టా భవిష్యత్– ప్రభుత్వ వైఖరి'పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.ఆర్. కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలురంగాలకు చెందిన వక్తలు మాట్లాడుతూ, కృష్ణాగోదావరి డెల్టా హక్కుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ మాజీ ఉన్నతాధికారి టి. శోభనాద్రి మాట్లాడుతూ కృష్ణా గోదావరి డెల్టా ఇప్పుడున్నంత ప్రమాదకర స్థితిలో గతంలో ఎన్నడూ లేదని , ఎగువ రాష్ట్రాల జలదోపిడీతో పాటు మన నదీజలాల హక్కులు కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫమైందని అన్నారు. కృష్ణా గోదావరి డెల్టా సస్యశ్యామలంగా ఉంటేనే నవ్యాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఎగువ రాష్ట్రాల జలదోపిడీని అడ్డుకనే శక్తిని మన రాష్ట్రం కోల్పోయిందన్నారు. సిపిఎం. సీనియర్ నాయకులు వై. కేశవరావు మాట్లాడుతూ, కృష్ణా గోదావరి డెల్టా పరిరక్షణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడంలేదని ఈ ప్రాంతంలో ఇప్పటికే 50 శాతం నారుమళ్ళు ఎండిపోయాయని అన్నారు. దేశంలో సాధారణ వర్షపాతాలు తగ్గిపోయాయని, వరదలు వచ్చినప్పుడు మాత్రమే కృష్ణా గోదావరి డెల్టాకు సాగు నీరు లభించే దుస్థితి ఏర్పడిందని అందువల్ల పోలవరం ప్రాజెక్టును వెంటనేపూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వై.ఎస్.ఆర్.ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతం రెడ్డి మాట్లాడుతూ కృష్ణా గోదావరి డెల్టాలో వ్యవసాయం దెబ్బటింటే రాష్ట్రం అర్థికంగా దివాళా తీసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. డెల్టా ప్రాంతంలోని 40 లక్షల ఎకరాల సాగుభూమిపై సుమారు కోటి అరవై లక్షల మంది రైతులు, వ్యవసాయ కూలీలు నేరుగా ఆధారపడి ఉన్నారని అంతేకాక ఈ ప్రాంతం నుంచి వేలాది కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు లభిస్తోందని గౌతం రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతం సాగునీరు లేక ఎడారిగా మారితే ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికంగా దివాళా తీస్తుందని హెచ్చరించారు. డెల్టా పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి లేదని ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న ఆయన తెలంగాణా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయలేకపోతున్నారని ఆరోపించారు. శాసన సభ మాజీ సభ్యుడు

➤ మిగతా 2లో..

కుడి నుంచి గాంధీ కోఆపరేటివ్ బ్యాంకుచైర్మన్ వేమూరి బసవ కుటుంబరావు ది జర్నలిస్ సంపాదకులు కృష్ణం రాజు, గౌతంరెడ్డి, కొలను కొండ శివాజీ, కృష్ణాంజనేయులు, జంపాకృష్ణ కిష్టకిషోర్ తదితరులు

అమరావతిలో రిజర్వ్‌బ్యాంకును ఏర్పాటు చేయాలి

రాజధాని ప్రతినిధి , (విజయవాడ) : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో రిజర్వ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ చైర్మన్, అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేస్తూ ఒక లేఖను ప్రధానమంత్రి నరేంద్ర మోడికి రాశారు. వెలగపూడి కేంద్రంగా జూన్ నుండి పాలన ప్రారంభం కానున్న నేపథ్యంలో బ్యాంకు కార్యకలాపాలు మరింత ముమ్మరం అవుతాయన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న రిజర్వ్ బ్యాంకు శాక రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి హైదరాబాద్ వెళ్లాలంటే అనేక వ్యయప్రయాసలతో కూడుకున్నది కావడం వల్ల ఈశాఖను విభజించి అమరావతిలో నూతన శాఖను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

- అతి పెద్ద విమానం వచ్చిందోచ్

ప్రపంచంలోనే అతిపెద్దదైన 'ఆంటోనోవ్ ఏఎన్-225 మైరియా' కార్గో విమానం భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో అడుగిడింది. ఈ విమానం పేరు మీద 240 ప్రపంచ రికార్డులు ఉన్నాయి. ఈ విమానం రాకతో అధికారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

రాజధాని వార్తలు కలం

రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యానికి

బైపిసి విద్యార్థులు బలి

సుప్రీంకోర్టు ఇంటర్మీడియట్‌లో బైపీసీ విద్యార్థులు రాసిన ఎంసెట్‌ను తోసిపుచ్చి దేశవ్యాప్తంగా వైద్యవిద్యార్థుల అడ్మిషన్లకు(ఎంబీబీఎస్, బీడీఎస్) ఒకే పరీక్షా విధానం (జాతీయ నీట్) ఉండాలని తీర్పునివ్వడంతో విద్యార్థులపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంత ఉదాసీనంగా వ్యవహరిస్తోందో తెలిసింది. నిజానికి ఈ రాద్ధాంతం ఇప్పటిదికాదు... 2010 నుంచి కేంద్రప్రభుత్వం నీట్ గురించి రాష్ట్రాలను వత్తిడి చేస్తోంది. అయినా తెలుగు రాష్ట్రప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. ఆరేళ్ల క్రితం మొదలు పెట్టాల్సిన సీబీఎస్ఈ సిలబస్ ఇప్పటికి కూడా ప్రభుత్వం మొదలు పెట్టలేదు. ఈ విద్యాసంవత్సరం ఆ కోర్సు మొదలు పెట్టినా దాదాపు మూడేళ్లు పడుతుంది. ఇంతకీ ఆ సిలబస్‌లో పుస్తకాలు తయారు కాలేదు. దీంతో ఈ సంవత్సరం ఆ సిలబస్‌తో ప్రాథమికోన్నత చదువు సాధ్యం కాదు. అప్పటివరకు స్టేట్ సిలబస్‌తో ఎంతో మంది విద్యార్థులు వైద్య విద్యకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. నిజానికి దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, కేరళ, కర్నాటక, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో సీబీఎస్ఈ సిలబస్‌నే బోధిస్తున్నారు. అయితే ఈశాన్యరాష్ట్రాల్లోనూ, తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే స్టేట్ సిలబస్‌లో బోధన జరుగుతోంది. దీంతో ఆయా రాష్ట్రాల్లోని రాష్ట్రప్రభుత్వ పాఠశాల్లో చదివే పల్లెప్రజలు దీంతో ఎక్కువగా నష్టపోతున్నారు. ఈ విషయాన్ని ముందుగా పసికట్టిన ప్రైవేటు స్కూళ్లన్నీ సీబీఎస్ఈ సిలబస్‌లో తరగతులు నిర్వహించి భారీమొత్తంలో ఫీజులు వసూలు చేశాయి. అవే స్కూళ్లు రాజకీయపార్టీలకు పార్టీనిధుల, అధికారపార్టీల్లో మంత్రులుగానూ ఉండటంతో ఇంతవరకు ఈ సమస్యను పట్టించుకున్న నాధుడే లేకుండా పోయాడు. నిజానికి డీమ్డ్ వర్సిటీలు, మైనార్టీ విద్యాసంస్థలు దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్నప్పటికీ వీటితో రాష్ట్రప్రభుత్వాలు కూడా చేరవలసి రావడం దురదృష్టకరం. నాణ్యమైన విద్యను పొందే హక్కు ప్రతి విద్యార్థికీ ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ విద్యాలయాలను ఖర్చును పెంచే సంస్థలుగా చూడటంతో ఈ సమస్య తలెత్తింది. ప్రమాణాలు కలిగిన విద్యతో, దేశాభివృద్ధి కలుగుతుందని దేశనాయకులు గుర్తించకపోవడం బాధించే అంశం.. ప్రతిరాష్ట్రంలోనూ వేర్వేరు పరీక్షలు,దీంతో విద్యార్థులకు బోలెడంత డబ్బు ఖర్చు ఉండరాదనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా వైద్యవిద్యా ప్రవేశాన్ని దేశవ్యాప్తంగా ఒక్కటిగా చేసిందని చెప్పుకోవచ్చు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు తన తీర్పు ద్వారా స్పష్టం చేసింది. నిజానికి 1.61 లక్షలమంది విద్యార్థులు మెడికల్, బీడీఎస్, ఎంబీఎస్, వెటర్నరీసైన్సెస్, ఫార్మసీ విభాగాల్లో ప్రవేశం కోసం పరీక్షలు రాశారు. ఫలితాలకోసం ఎదురుచూస్తున్న సమయంలో సుప్రీంకోర్టు తీర్పు రావడం విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఆశనిపాతంలా తగిలింది. దీంతో వీరికోసం కేంద్రం జూన్24 నిర్వహించే నీట్ 2 పరీక్షకు హాజరవ్వాల్సి ఉంది. మెడికల్ పరీక్షకు హాజరైన లక్షన్నరపైగా విద్యార్థుల్లో సుమారు 45 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న తెలుగుమీడియం విద్యార్థులే...నీట్ 1కు మాదిరిగానే నీట్2ను కూడా ఆంగ్ల, హిందీ భాషల్లో నిర్వహించాలని ఎన్‌సీఐ తెలుపగా, గ్రామీణ విద్యార్థులను దృష్టించిన సుప్రీంకోర్టు తెలుగు, తమిళ, ఉర్దూ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, అస్సామీ భాషల్లో నీట్ నిర్వహించాలని కోర్టు ఆదేశాలను జారీ చేసింది. నీట్‌తో వైద్య విద్యార్థుల ప్రవేశాలు ఏర్పాటు చేసినా 85 శాతం స్థానికులకే సీట్లు కేటాయిస్తామని ఎన్‌టీఆర్ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ తెలిపినా ఆ ఎనభై ఐదు శాతంలో కేవలం సీబీఎస్ఈ, లేదా ఇంగ్లీషుమీడియంలో చదివిన విద్యార్థులు మాత్రమే వైద్యవిద్యకు అర్హత సాధిస్తారు. ప్రాథమిక స్థాయినుంచి తెలుగుమీడియంలో చదివిని విద్యార్థులు రాష్ట్రప్రభుత్వం రూపొందించిన సిలబస్‌లో చదవడంతో డాక్టర్లుగా రూపొందంటం అసాధ్యం.

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో...

ఫ్లెజ్

➢ మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ప్రస్తుతం పశ్చిమగోదావరికి చెందిన అరుణ్‌కుమార్ వడయార్‌తో లోకేష్ కాంస్య విగ్రహం చేయిస్తున్నానని, ఆపై ముఖ్యమంత్రి మిగతా కుటుంబ సభ్యుల కాంస్య విగ్రహాలను కూడా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఒక్కసారంటే ఒక్కసారి ముఖ్యమంత్రి తన ఇంటికి వస్తే అదే చాలని, జూన్ 9న తన పెళ్లిరోజు సందర్భంగా వారిని ఆహ్వానిస్తామని, తన కుటుంబానికి పునరుజ్జీవం పోసిన చంద్రబాబునాయుడు తన ఇంటికి వస్తే తాను జీవితంలో ఇంకేమీ కోరనని ఆయన ఉద్విగ్నంగా తెలిపారు. తన భార్య మొబీనా, కూతురు నయీము ఆరోజు కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాను ఎల్లప్పుడు కార్యకర్తగానే ఉంటానని, రాజకీయాల్లోకి ప్రవేశించే ఆలోచనలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ముఖ్యమంత్రి తమ ఇంటికి రావడమే తమకు అతిపెద్ద పండగని, చంద్రబాబునాయుడు ఈ దీనుడను కరుణించాలని రబ్బానీ విజ్ఞప్తి చేస్తున్నారు.



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు

మంత్రి నారాయణతో...

రెండు రోజుల్లో రుతుపవనాలు

- 24 గంటల్లో అల్పపీడనం
- 48 గంటల్లో వాయుగుండం

విశాఖ పట్నం : నైఋతి రుతుపవనాలు ముందస్తుగా భారత్‌లోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. నైఋతి ఋతుపవనాలు మరో మూడు నాలుగు రోజుల్లో నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంతో పాటు దక్షిణ, బంగాళాఖాతంలో ప్రవేశించేందుకు సానుకూలంగా ఉన్నాయని భారత్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించినట్లు విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్ర అధికారులు తెలిపారు. ఋతుపవనాల ప్రవేశించేందుకు వీలుగా దేశంలో వాతావరణ పరిస్థితులు చాలా సానుకూలంగా ఉన్నాయని కూడా తెలిపారు. మధ్య భారత్, ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలలో వేడి వాతావరణం ఋతుపవనాల ముందస్తు రాకకు అనుకూలంగా ఉన్నాయిని వెల్లడించారు. ఉపరితల ఆవర్తనం క్రమంగా బలపడి సాయంత్రానికి సముద్ర నీటి మట్టానికి 3.1 కి.మీ॥ ఎత్తులో కొనసాగుతుంది. ఉపరితల ఆవర్తనం బంగాళాఖాంతలో దక్షిణ- పడమటి దిశ నుండి భారత సముద్ర జలాల మీదగా దక్షిణ శ్రీలంక వరకు వ్యాపించి ఉంది అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న 24 గం॥లో ఇది బలపడి శనివారం సాయంత్రానికి అల్పపీడనంగా మారే అవకాశాలున్నాయని వెల్లడించారు. మరో 24 గం॥(మే 16 వ తేది) అల్ప పీడనం క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. రానున్న 24 గం॥ రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు కొన్ని చోట్ల సాధారణంగా కంటే 2 నుండి 4 డిగ్రీలు తగ్గ ధరతో నమోదు కావచ్చునని అంచనా వేశారు. గడిచిన 24 గం॥ వర్షాల వివరాలు ఇలా ఉన్నాయి.

ఒంగోలు గిత్త పుట్టింటికి చేరేనా..

రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) : ఒకప్పుడు మన దేశం నుండి విదేశాలకు వెళ్లి అక్కడ అభివృద్ధి చెందిన ఈ జాతిని తిరిగి పుట్టింటికి రప్పించేందుకు యత్నాలు ప్రాంభించారు. 'పోగొట్టుకున్న చోటే వెతుక్కోమన్నారు' పెద్దలు. ఈ విషయాన్ని మన పశుపోషకులు మరోసారి రుజువు చేస్తున్నారు. తెలుగువారికందరికీ గర్వకారణంగా ఉన్న ఒంగోలుజాతి పశువులు ప్రస్తుతం విదేశాల్లో కీర్తిబావుటాను ఎగుర వేసున్నాయి. అధిక పాల ఉత్పత్తి కోసం ఆశకు పోయి ఎడాపెడా సంకరం చేసేయడంతో నిర్వీర్యమైన ఈజాతి పునర్వైభవం కోసం రైతులు ఉవ్విళ్లూరుతున్నారు. ముఖ్యంగా దక్షిణ అమెరికాకు చెందిన బ్రెజిల్ దేశంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన ఒంగోలు జాతి వీర్యం, పిండాలను దిగుమతి చేసుకోవ డంతోపాటు నేరుగా కొన్ని పశువులనే కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా అక్కడి డెయిరీలు, కంపెనీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. 'శ్వేతవిప్లవం' పేరుతో విదేశీ జాతులతో సంకరీకరించడంతో ఒంగోలుజాతి పశువులు అసలు స్వరూపాన్ని కోల్పోయి వెలవెల బోతున్నాయి. సంకరజాతిగా మారినప్పటికీ పాల ఉత్పత్తిలో ఏవిధమైనా ప్రగతిని సాధించలేక పోయాయి. గ్రామాల్లో ఎంతో ఠీవిగా రాజసాన్ని వొలకబోస్తూ హుందాగా నడిచే ఆంబోతులూ కరవయ్యాయి. అయితే ఇదే సమయంలో విదేశాల్లో తమ సామర్థ్యాన్నా మరింత పెంచుకుని ఒంగోలు ఖ్యాతిని దశదిశాలా చాటుతున్నాయి.

పాడి అవసరాలతోపాటు మాంసం కోసం తమ దేశానికి తొలుత దిగుమతి చేసుకున్న బ్రెజిల్ ప్రస్తుతం మన దేశానికి చెందిన జాతులను అభివృద్ధి చేసి ఆర్థికంగా ఎంతో బలోపేత మైందంటేఆశ్చర్యం కలుగకమానదు. ముఖ్యంగా ఒంగోలు, దియోని, థార్పార్కర్, గిర్, సాహివాల్ వంటి దేశీయ జాతులను సాకుతున్నారు. ఆంగ్లేయుల పాలనలో 1858లో అప్పటి నెల్లూరుజిల్లా కలెక్టర్ ఒంగోలుజాతి గొప్పతనాన్ని గుర్తించి పశువుల ప్రదర్శనతోపాటు పోటీలను నిర్వహించారు. దీంతో బ్రెజిల్ దేశస్తులు 1868లో ఈ జాతిని తమ దేశానికి దిగుమతి చేసుకున్నారు. తర్వాత వాటిని అభివృద్ధి చేసి అర్జెంటీనా, మెక్సికో, మధ్య అమెరికా దేశాలు,అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆస్ట్రేలియా తదితర దేశాలకు ఎగుమతి చేశారు. ఈజాతి బ్రెజిల్‌లో 'నెల్లూరు', 'జెబూ'గా అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో 'బ్రాహ్మణ్'గా పేరొందాయి. బ్రెజిల్‌లో 1965లో కేవలం 56 మిలియన్లుగా ఉన్న పశుసంపద 2015 నాటికి 220 మిలియన్లకు చేరుకుని అక్కడి ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్రను పోషిస్తోంది. ఇక్కడ పాలు, మాంసం ఉత్పత్తిలో 80 శాతం వరకూ ఒంగోలు పశువులే కావడం విశేషం. ఈ విధంగా 1868 నుడి 1970 వరకూ నెల్లూరుతోపాటు వివిధ ప్రాంతాల్లోన్ని మేలైన రకాలను బ్రెజిల్ రైతులు కొనుగోలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే కృష్ణాజిల్లా నిడమానూరు గ్రామానికి చెందిన డాక్టర్ బీవీఎల్ నారాయణకు చెందిన ఒంగోలుజాతి గిత్తను 1976వ సంవత్సరంలో బ్రెజిల్‌కు చెందిన ఓ రైతు రూ. 2.5 లక్షలకు కొనుగోలు చేశారు. అలాగే పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు చెందిన తాతగారు అనే రైతు ప్రకాశంజిల్లా ఇంకోల్లు బొర్రా సాంబయ్యకు చెందిన ఒంగోలు గిత్తల జతను 2012లో రూ.25 లక్షలను సొంతం చేసుకున్నారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒంగోలు జాతి పశువులు కేవలం 2 లక్షల వరకూ మాత్రమే ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. బ్రెజిల్‌లో ఒంగోలు జాతి ఆవులు రోజుకు 25 నుండి 30 లీటర్ల వరకూ పాలను ఇస్తుండగా, ఇక్కడ సరాసరిగా 4నుండి 6 లీటర్ల మాత్రమే ఇవ్వగలుగున్నాయి. మొదట్లో అధికంగా పాల దిగుబడి పైనే దృష్టి సారించిన ప్రభుత్వం జాతి పూర్తిగా నిర్వీర్యమైపోతున్న విషయాన్ని ఎట్టకేలకు గ్రహించింది. ఒక పక్క ఆయా ప్రాంతాల వారీగా బ్రీడింగ్ పాలసీలను అమలు చేస్తూనే మరోపక్క మేలు జాతి రకాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర పశుసంవర్ధకశాఖ , ఏపీ పశు గణాభివృద్ధి సంస్థ (ఏపీఎల్‌డీఏ)లు సంయుక్తంగా నెల్లూరుజిల్లాలోని చింతల దేవి, చదలవాడలతోపాటు విశాఖపట్నం, కర్నూలుజిల్లా బనవాసి, గుంటూరు జిల్లా లాంలో ఒంగోలుజాతిని సంరక్షించే కేంద్రాలు, వీర్యం, పిండాల అభివృద్ధి కేంద్రాలను నిర్వాహిస్తూన్నాయి.

బ్రెజిల్ డెయిరీలు, సంస్థలతో రాయబారాలు

బ్రెజిల్‌కు తరలిపోయిన మేలురకం ఒంగోలు జాతిని తిరిగి తెలుగు రాష్ట్రాలకు రప్పించేందుకు అంకుష్ వంటి స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. ఈ సంస్థ ప్రతినిధులతోపాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల రైతులు ఏప్రిల్ 30న బ్రెజిల్ తరలివెళ్లారు. అక్కడ జరిగిన 82వ జెబూ పశుప్రదర్శన సందర్భంగా హాజరైన వివిధ సంస్థలు,డెయిరీల నిర్వాహకులతో సంప్రదింపులు జరిపారు. ఈ చర్చలు సఫలీకృతమైతే ఒంగోలుజాతి తిరిగి పుట్టింటికి చేరుకోనున్నాయి. ఒంగోలు జాతిని అభివృద్ధి చేసేందుకు అంకుష్‌కు 2012లోనే జీవ వైవిధ్య మండలి అన్ని రకాల అనుమతులు మంజూరుచేసింది. అప్పట్లో ఈ సంస్థ బ్రెజిల్ నుండి 20 మేలు రకం ఆంబోతులు, ఆవులను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది. బ్రెజిల్ మాదిరిగానే ఇక్కడ కూడా అత్యాధునికి యాజమాన్య పద్ధతుల్లో వీటిని సాకాలని భావించింది. అయితే కొన్ని కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదని పాడిరంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో పశువులు నిర్వీర్యమైపోవడానికి అత్యాశే కారణంగా పేర్కొంటున్నారు. అధిక పాల దిగుబడి కోసం జెర్సీ,హోలిస్టీన్ ఫ్రీజియన్ వంటి విదేశీ జాతులతో సంకరపరచడం వల్ల అసలు జతి కనుమరుగైపోయాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పచ్చిక బయళ్లు అంతరించిపోవడం, పశుగ్రాసాన్ని ఇచ్చే పంటల స్థానంలో ఇతర పంటలు వేయడం,ఎరువులతోపాటు పురుగుమందుల వాడకం పెరగిపోవడం కూడా ఈ జాతి అభివృద్ధికి నిరోధకాలుగా పరిణమించాయంటున్నారు. కొందరు రైతులు మేలు రకం పశువులను సంరక్షిస్తున్నారని, మేలైన యాజమాన్య పద్ధతులను అవలంభిస్తూ రోజుకు 15 లీటర్ల వరకూ పాలను ఉత్పత్తి చేసే విధంగా అభివృద్ధి చేస్తున్నారంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఘన చరిత్రతోపాటు విశిష్టతను కలిగిన ఒంగోలుజాతిని సంరక్షించి అమూల్యమైన జాతిని భావితరాలకు అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాడి రంగానికి చెందిన నిపుణులు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎడారిగా మారుతున్న కృష్ణా-గోదావరి డెల్టా

➢ మొదటి పేజీ తరువాయి

మల్లాది విష్ణు మాట్లాడుతూ కృష్ణా గోదావరి నదులపై ఎగువ రాష్ట్రాలు అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నా చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదని ఆయన అంటూ ' నారా వారు మీ హయాంలో మొదటి సారిగా కృష్ణా గోదావరి డెల్టాలో దాదాపు 50శాతం నారు ఎండిపోయింది. తాగడానికి కూడా నీరు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో ఉన్నమీరు సాగు నీరు ఎలా అందిస్తారో చెప్పండి' అని నిలదీశారు. గోదావరి నదిపై ఎగువ రాష్ట్రాలు 921 డ్యామ్‌లు, రిజర్వాయర్లు కృష్ణా నదిపై 460 డ్యామ్‌లు రిజర్వాయర్లు ఇప్పటికే నిర్మించాయి. మరిన్ని డ్యామ్‌లు, రిజర్వాయర్లు కూడా నిర్మించబోతున్నాయి. పరిస్థితుల్లో కృష్ణా గోదావరి డెల్టాకు సాగునీరు ఎలా వస్తుందో చెప్పాలని ఆయన అడుగుతూ, రాష్ట్రంలో సాగునీటి లభ్యత, ఎగువ రాష్ట్రాల నీటి చౌర్యంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి కన్వీనర్ కొలనుకొండ శివాజి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆయన అంటూ పట్టిసీమ ప్రాజెక్టు పచ్చి మోసమన్నారు. పట్టి సీమ ప్రాజెక్టుద్వారా గోదావరి జలాలను కృష్ణానదిలోకి మళ్ళించామని చంద్రబాబు నాయుడు చెబుతున్నారని ఇదే నిజమైతే కృష్ణా డెల్టాలో సాగు నీరు అందక నారుమళ్ళు ఎందుకు ఎండిపోతున్నాయని, తాగునీరు లేక ప్రజల గొంతులు ఎందుకు ఎండిపోతున్నాయని ఆయన ప్రశ్నించారు. పట్టి సీమకు బిగించిన 24 మోటార్లు పని చేయాలంటే రోజుకు రెండు కోట్ల రూపాయల విలువైన విద్యుత్ అవసరమవుతుందని ఆయన అంటూ ప్రజాధనాన్ని దోచుకోవడానికే ఈ ప్రాజెక్టును చేపట్టారన్నారు.గాంధీ కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ వేమూరి బసవ కుటుంబరావు(చిట్టెయ్య) మాట్లాడుతూ,ముందు చూపు లేని ప్రభుత్వ పెద్దల వల్ల కృష్ణా గోదావరి డెల్టాకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువ రాష్ట్రాలు అక్రమంగా నీరు వాడుకుంటున్నా, ప్రాజెక్టులు కడుతున్నా ప్రశ్నించే ధైర్యం ప్రభుత్వ పెద్దలకు లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎ.పి.ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.ఆర్. కృష్ణంరాజు మాట్లాడుతూ, ఆంధ్రుల ఉదాసీన వైఖరి కారణంగా ఇప్పటికే రాష్ట్రం రెండుగా విడిపోయిందని ఇదే వైఖరి కొనసాగితే కృష్ణా గోదావరి డెల్టాపై హక్కులను కూడా కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర విభజన కారణంగా మన రాష్ట్రానికి ఒక్క రిజర్వాయర్ కూడా లేకుండా పోయిందని పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయకపోతే డెల్టా ప్రాంతం ఎడారిగా మారిపోతుందన్నారు. నీళ్ళ విషయంలో మన పాలకులు ఉదాసీన వైఖరి విడనాడి హక్కుల కోసం రాజీ పడకుండా పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో మజ్దూర్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి.వి. ప్రసాద్, ఎ.పి.జె.ఎఫ్. నాయకులు సిహెచ్. కృష్ణాంజనేయులు, ఎడిటర్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మధు, బి.జె.పి. నాయకుడు గంగాధరరావు, జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి జంపా క్రిష్ణ కిషోర్,నాగార్జున విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ మెంబర్ రెహిమాన్ సాహెబ్, బి.ఎం.ఎస్. నాయకుడు ఎస్. దశరథరామరాజు, ఆంధ్రా హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ రాంప్రసాద్, లాయర్ రామకృష్ణ, బసవరాజు , వెంకట్ లు పాల్గొన్నారు.

రాజధాని రైతులకు శుభవార్త

- ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ నిబంధనల్లో సడలింపు
- ఆదాయ పన్ను మినహాయింపునకూ ప్రయత్నం
- మంత్రి నారాయణ వెల్లడి

రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) : రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చి... ప్లాట్లను పొందనున్న రైతులు సమర్పించాల్సిన 9.18 (ఏ లేదా బీ) ఫారాలను సమర్పించేందుకు గడువును పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవగాహన సదస్సుల్లోనూ, ఇతర మార్గాల్లోనూ ఇందుకోసం రైతులు పెద్దసంఖ్యలో విజ్ఞప్తి చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి సీఆర్‌డీఏ ఉపాధ్యక్షుడు పి.నారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నిర్దిష్టంగా ఎన్ని రోజులపాటు పొడిగించాలన్న నిర్ణయమేదీ తీసుకోలేదని, సీఆర్‌డీఏ ఉన్నతాధికారులతో చర్చించి తేదీని ఖరారు చేస్తామని చెప్పారు. అధికారికంగా తేదీని ప్రకటించనప్పటికీ ఈ నెలాఖరు వరకూ గడువు పొడిగించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఐకానిక్ భవనాల డిజైన్లపై ఆర్కిటెక్చరల్ సంస్థలతో సమావేశం ముగిసిన అనంతరం నేరుగా సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న నారాయణ కార్యదర్శి అజయ్‌జైన్ కమిషనర్ శ్రీకాంత తదితర ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. 9.18 (ఏ లేదా బీ) పత్రాల సమర్పణకు వరకూ గడువివ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఎఫ్ఎస్ఐలోనూ సడలింపు

రాజధాని ప్రాంత రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించిన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) నిబంధనలను కూడా ప్రభుత్వం సడలించింది. ఎఫ్ఎస్ఐ విషయమై ఇటీవల రైతుప్రతినిధులు సీఎంను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన చంద్రబాబు నిబంధనల సడలింపునకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. దీంతో రాజధాని ప్రాంతంలో ప్లాట్లను పొందనున్న రైతులు క్యాపిటల్ సిటీకి ఆవల (217 చదరపు కిలోమీటర్ల పరిధికి బయట) ఏవైతే ఎఫ్ఎస్ఐ నిబంధనలు అమలవుతున్నాయో, వాటినే పాటిస్తే సరిపోతుందని మంత్రి తెలిపారు. ఇందుకోసం రాజధాని మాస్టర్‌ప్లాన్లలో అవసరమైన మార్పులను చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

కేంద్రంతో మరోసారి చర్చిద్దాం...

భూసమీకరణ కింద భూములిచ్చినందున ఆదాయపు పన్ను, క్యాపిటల్ గెయిన్స్ నుంచి తమకు మినహాయింపు ఇప్పించాలంటున్న అమరావతి రైతుల వినతులను మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి అది లభించేలా ప్రయత్నిస్తామని నారాయణ చెప్పారు. ఈ విషయమై తాము ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తూ సానుకూల ఫలితం లభిస్తుందని ఆశిస్తున్న తరుణంలో ఈ మినహాయింపులు ఇవ్వడం కుదరదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేయడం తమనూ తీవ్ర నిరాశకు గురి చేసిందని తెలిపారు.

ముంబై పేలుళ్లకు పాల్పడ్డ దావూద్ ఇబ్రహీం పాక్ పారిపోయాడు.

.....

జాతీయ బ్యాంకుల నుంచి రూ.9000 కోట్లు రుణాలను ఎగవేసిన విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు.

.....

మరి పోలీసులు ఎవరిని పట్టుకుంటున్నారు? హెల్మెట్లు లేని వారిని....

కాంక్రీట్ మిషన్‌లో పడి కార్మికుడి మృతి...

కార్మికుల ఆందోళన

రాజధాని ప్రతినిధి, (వెలగపూడి) : గుంటూరు జిల్లాలో వెలగపూడి తాత్కాలిక ఏపీ సచివాలయ పనుల్లో ఓ కార్మికుడు మృతి చెందాడు. పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాంక్రీట్ కలిపే మిషన్‌లో పడి అక్కడికక్కడే మృతిచెందిన కార్మికుడు జార్ఖండ్‌కు చెందిన వాడుగా గుర్తించారు. కాగా, సచివాలయ ప్రాంగణంలో కార్మికుల ఆందోళనతో ఉద్రిక్తత నెలకొంది. కార్మికుడి మృతదేహాన్ని తరలించేందుకు పోలీసులు యత్నిస్తుండగా , వారి వాహనంపై కార్మికులు రాళ్లు రువ్వారు. అంతేకాకుండా సెక్యూరిటీ పోస్ట్‌ను ధ్వంసం చేశారు.

దేవస్థానంలో వ్యాపారాలకు వేలం

అన్నవరం : అన్నవరం రత్నగిరి కొండ పై పెళ్ళి మండపాలు (గుమ్మటాలు) వేసుకునేందుకు నిర్వహించిన వేలం పాట నెలకు రూ.10.03 లక్షలకు ఖరీదు అయింది. ఈ వేలం పాటకు బుధవారం సాయంత్రం జరుగగ, గురువారం వాటిని ఈఓ.కే. నాగేశ్వరరావు ఖరారు చేశారు. 2017లో భారీ సంఖ్యలో వివాహాలు జరుగుతాయని అంచనాతో పాటదారులు గతేడాది రూ.1.56 లక్షలు పలికిన పెళ్లి మండపం ఈ సంవత్సరం రూ.10.03 లక్షలు పలికింది. గత ఏడాది ఇదే వేలం పాట ద్వారా వేదస్థానంలోని 18.72 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది పాట ద్వారా 120.36 లక్షలు ఆదాయం సమకూరుతుంది.

సత్యదేవుని కల్యాణానికి ముస్తాబైన అన్నవరం

విద్యుత్ వెలుగులతో స్వాగతం, సుస్వాగతం బోర్డులతో అన్నవరం గ్రామం ముస్తాబైంది. స్వయంగా ఈ ఏర్పాట్లు అన్ని ఈ ఓ.కె. నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి అన్నవరం మెయిన్ రోడ్డులో ఐదు స్వాగతం ద్వారాలను ఒకోక్కటి రూ. 40 వేలతో ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద విద్యుత్ కటౌట్‌లు,రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. 17 వ తేది స్వామి కార్యాయానికి హాజరయ్యే మంతులందరు రాత్రంతా ఇక్కడ బసచేసి అవకాశం ఉందని విఐపిల భద్రతపై ఈఓ దృష్టి సారించారు.

పిల్ల కాదు పిడుగు

బిడ్డపుట్టినప్పుడు అందరూ అబ్బాయా...అమ్మాయా...అయ్యో అమ్మాయా.. అంటారందరూ అయితే అమ్మాయే... అని ఎంతో గర్వంగా చెప్పే రోజులు ఎంతో దగ్గరగా ఉన్నాయనిపిస్తుంది. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తుందంటే కాశ్మీర్‌లోని ముస్లిం సాంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఏడేళ్ల తాజ్‌ముల్ ఇస్లాం అబ్బాయిలు కూడా చేయలేని కిక్‌బాక్సింగ్‌తో ప్రేక్షకులను అబ్బురపరుస్తోంది. అంతేకాదు చిన్నిచిన్ని చేతులతో పెద్దపెద్దవాళ్లను కూడా పడగొటి ప్రపంచ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు భారతదేశప్రతినిధిగా పాల్గొననుంది.

ఆమె

కాశ్మీర్‌లోని బండీపోర జిల్లాకు చెందిన తాజ్‌ముల్ తండ్రి గులాం మహ్మద్ ఒక నిర్మాణ సంస్థ వాహనానికి డ్రైవర్‌గా ఉన్నారు. అయినా ఆయన తన పిల్లలను వారి ఇష్టమున్న ఆటపాటలకు పంపడానికి వెనుకాడలేదు. తాజ్‌ముల్ తన ఇద్దరు అక్కలు, ఇద్దరు అన్నలతో కలసి దగ్గరలో ఉన్న మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి వెళ్లింది. దీన్ని ఫైజల్ ఆలీదార్ నడుపుతున్నారు. మొదటిరోజే ఆమెలో ఉన్న స్పార్క్‌ను చూశానని ఆలీదార్ చెప్పారు. నిజానికి ఆమెకు నిబంధనలు అన్నీ తెలియదు, అయితే ఆమె ఎదుటవారిని అంచనావేసి బలంగా పిడికిలి బిగించి వేగంగా దెబ్బకొట్టే ప్రతిభ మాత్రం అమోఘం అంటారు ఆయన. జమ్ము కాశ్మీర్ వుషు ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించి ఔరా అనిపించింది. గత నెలలో హరిద్వార్‌లో జరిగిన జాతీయ వుషు చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఢిల్లీలో జరిగిన జాతీయ కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ప్రత్యర్థిని మట్టికరిపించింది. కాశ్మీర్ లోయ నుంచి అంత చిన్న వయస్సులో టోర్నమెంటుల్లో పాల్గొనే బాలిక తాజ్‌ముల్...ఆమె విజయాలకు కారణం తల్లిదండ్రుల ప్రోత్సాహమేనని, ఆమె చదువుతున్న గుడ్‌విల్ స్కూల్ ఉపాధ్యాయులు చెబుతారు. ఆమెలో దాగివున్న నైపుణ్యాలను బయటకు తెచ్చిన అకాడమీ కూడా గొప్పదని కిక్‌బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. పిల్లల్లో ఉండే సహజమైన చిలిపిదనం తాజ్‌ముల్‌లో కూడా ఉన్నా బాక్సింగ్‌లో మాత్రం జెమ్ అంటారు దార్....

సాధన చేస్తున్న తాజ్‌ముల్

లాభాలే లక్ష్యం.. భూమే పెట్టుబడి

- రాజధానిలో కంపెనీ చట్టాలు
- ఎస్‌పివి ఏర్పాటు వెనుక మర్మమిదే
- వ్యాపారవేత్తలకు అనుకూల విధానాలు
- కార్పొరేట్ సంస్థల నుంచి నలుగురికి భాగస్వామ్యం

రాజధాని,ప్రతినిధి : విజయవాడ రాజధానిలో కంపెనీ చట్టాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పెట్టుబడులను ఆకర్షించడం, అందుకు అనుకూల వాతావరణం సృష్టించడం, పాల నకు నిధులను పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ విధానం సాగుతోంది. అందుకు వీలుగా స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి)ని ఏర్పాటు చేసింది. స్వఛరేద పద్ధతిలో రైతుల నుండి తీసుకున్న భూములతో ప్రభుత్వం వ్యాపారం చేయనుంది. తదనుగుణంగా అమరావతి డెవలప్‌మెంట్ కంపెనీ (ఎడిసి)ని ఏర్పాటు చేసింది. గతంలో దీన్ని సిసిడి ఎంసిగా పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీల నుంచి నలుగురు ప్రతినిధులకు ఎడిసిలో భాగస్వామ్యం కల్పించడమే ఆందోళనకరమైన అంశం. ఎడిసిలో అన్ని విభాగాల అధికారులు, వ్యాపారవేత్తలతోపాటు అంతర్జాతీయంగా పేరెన్నికగన్న కంపెనీలూ భాగస్వాములుగా ఉంటాయి. ఎస్‌పివిలో ప్రధాన భాగస్వామ్యాన్ని సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ కంపెనీల కూటమికి కట్టబెట్టాలనుకుంటున్నారు. ఈ కూటమిలో అసెండాస్, సెంబ్‌కార్ప్ వంటి సంస్థలు న్నాయి. సింగపూర్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఎంటర్ ప్రైజెస్‌లో ఈ కంపెనీలు భాగస్వాములుగా ఉన్నాయి. సింగపూర్ ఆర్థిక వ్యవస్థ, అక్కడ అమలవుతున్న చట్టాలు, పన్నులు వంటివాటిలో ఇక్కడ వేటిని అమలు చేయాలి? ఎలా అమలు చేయాలి? అనే అంశాలపై చర్చ సాగుతున్నట్లు తెలిసింది. మరోవైపు ఎస్‌పివి విషయంలో ఏకపక్షంగా వ్యవహరించేందుకు స్విస్‌ఛాలెంజ్ పద్ధతిని

ప్రవేశపెట్టి, దీనిపై అధ్యయనానికి కమిటీని వేశారు. ఈ నెలలో స్విస్ ఛాలెంజ్ పద్ధతికి అవసరమైన విధి విధానాలను ఆ కమిటీ ప్రభుత్వానికి అందజేయనుంది. అనంతరం ఇక్కడ కంపెనీ పాలన ఆరం భమవుతుంది. ఆర్థిక పరిస్థితి బాగోలేనందున రాజధానికి ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ నేపథ్యంలో రాజధాని వ్యవహారాన్ని అమరావతి డెవలప్‌మెంట్ కంపెనీకే అప్పగించి దాని ద్వారానే పనులు చేయనుంది. దీంట్లో కార్పొరేట్ రంగానిదే ప్రధాన భాగస్వామ్యం కానుంది. తొలిదశలో ఉపాధి, టూరిజం, విద్య, వైద్య సదుపాయాల కల్పనపై దృష్టి సారించనున్నారు. మాస్టర్‌ప్లానిచ్చిన సింగపూర్ సంస్థలు తామే మాస్టర్ డెవలపర్‌గా ఉంటామని చెప్పడంతో వాటికే వీటిని అప్పగించేందుకు ప్రభుత్వం దాదాపు సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబూ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అభివృద్ధి ఛార్జీలు, సిటీ నిర్వహణ ఛార్జీలను వసూలు చేయడం ద్వారా ఎడిసి నిధులు సమకూర్చుకోనుంది. ఇక్కడ పెట్టుబడులు పెట్టే కంపెనీలను ఎంపిక చేయడం, రాజధాని పరిధిలోకొచ్చే ప్రాజెక్టులను ఏ పద్ధతిలో చేపట్టాలనే అంశాలపై నిర?య బాధ్యతనూ ఎడిసికి అప్పగించారు. పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్), బిఓటి (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్), బిఓఓటి (బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో ఏదనేది నిర్ణయించే అధికారాన్నీ ఎడిసికే ఇచ్చారు. పట్టణాభివృద్ధిశాఖలో పరిధిలో కొచ్చే రాజధాని నగరంలో.. ప్రజలకు అవసరమైన పనులు, వాటిపై పన్నుల వసూలు, అభివృద్ధితో పెరిగే భూముల విలువ(ఇంపాక్ట్), ఆదాయాలకు తగిన రీతిలో పన్నులు పెంచడం ఇవన్నీ అమలు చేసే బాధ్యతను ఎడిసికే అప్పగించారు.

ఆంధ్రా బ్యాంకు లాభాల్లో 72% పతనం

రాజధాని, ప్రతినిధి : హైదరాబాద్ ఆంధ్రా బ్యాంకు ఫలితాలకు మరోమారు మొండి బాకీలు గండి కొట్టాయి. క్రితం ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో బ్యాంకు నికర లాభాలు 72 శాతం పతనమై రూ.52 కోట్లతో సరిపెట్టుకుంది. నిరర్థక ఆస్తులకు అధిక కేటాయింపులు చేయడంతో లాభాల్లో క్షీణత చోటు చేసుకుంది. 2014-15 ఇదే క్యూ4లో రూ.185 కోట్ల లాభాలు సాధిం చింది. క్రితం మార్చితో ముగిసిన త్రైమా సికంలో మొండి బాకీల ప్రొవిజన్స్ కింద రూ.1,023 కోట్లు కేటాయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.633 కోట్ల కేటా యిపులు చేసింది. క్యూ4, 2015-16 ఆర్థిక ఫలితాలను శనివారం ఆంధ్రా బ్యాంకు ఒక ప్రకటనలో విడుదల చేసింది. 2016 మార్చితో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు నికర నిరర్థక ఆస్తులు 6,035.7 కోట్లకు చేరి 4.61 శాతంగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికం నాటికి రూ.3,688.6 కోట్లతో 2.93 శాతంగా చోటు చేసు కున్నాయి. క్రితం క్యూ4లో బ్యాంకు మొత్తం ఆదాయం 9.04 శాతం పెరిగి రూ.5124.37 కోట్లకు చేరింది. 2015-16లో మొత్తంగా బ్యాంకు నికర లాభాలు 15.44 శాతం పతనమై రూ.540 కోట్లుగా నమోదయ్యాయి. అదే 2014-15లో రూ.638 కోట్ల లాభాలు సాధించింది. 2015-16లో బ్యాంకు నికర వడ్డీపై ఆదాయం 3.18 శాతం పెరిగింది. ఇంతక్రితం ఏడాదిలో ఇది 3 శాతంగా నమోదయ్యింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మొత్తం ఆదాయం 7.44 శాతం పెరిగి రూ.19,199.16 కోట్లకు చేరింది. మొత్తం అడ్వాన్సులు 5.2 శాతం, డిపాజిట్లు 12.4 శాతం, రిటైల్ రుణాలు 23.1 శాతం చొప్పున పెరితాయి. గత ఫిబ్రవరిలో టైర్-1 బాండ్ల ద్వారా రూ.800 కోట్లు సమీకరించింది. ఆంధ్రా బ్యాంకు ప్రస్తుతం గ్రామాల్లో 827 శాఖలు, సెమీ అర్బన్‌లో 757 శాఖలు, అర్బన్‌లో 757 శాఖలు, మెట్రో నగరాల్లో 463 శాఖల చొప్పున మొత్తంగా 2803 శాఖలతో విస్తరించి ఉంది. పిఎంజెడివై కింద 21.78 లక్షల ఖాతాదార్లను చేర్చుకుంది. దీంతో రూ.212.91 కోట్ల డిపాజిట్లు నమోదయ్యాయి.

విజయవాడలో మామిడి మేళా

23 నుంచి 25 వరకు ప్రదర్శన

రాజధాని, ప్రతినిధి : విజయవాడ రాష్ట్ర స్థాయి మామిడి మేళా, ఉద్యాన ప్రదర్శనను ఈనెల 23 నుంచి 25 వరకు విజయవాడలో నిర్వహించనున్నట్లు ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి తెలిపారు. 23న సిఎం చంద్రబాబునాయుడు ఈ మేళాను ప్రారంభిస్తారన్నారు. ఇందులో వివిధ పంటల సాగు వివరాలు, మేలైన సాగు పద్ధతులు, ఆధునికసాంకేతిక పద్ధతుల్లో చేపట్టే వ్యవసాయంపై చర్చిస్తారన్నారు. ప్రదర్శనేకాకుండా రైతులు పండించే మేలైన మామిడి రకాల మధ్య పోటీ ప్రదర్శననిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల నుంచి నేరుగా మామిడి పండ్లఅమ్మకాలు, కొనుగోలుదారుల సమావేశాల నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు సంఘటిత పోరాటం

ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణ పిలుపు

రాజధాని,ప్రతినిధి : విజయవాడ సంక్షోభాలతో ప్రజల సమస్యలకు కారణమవుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు కార్మికవర్గం సంఘటితంగా పోరాడాలని ఐఎఫ్‌టియు (భారత కార్మిక సంఘాల సమాఖ్య) జాతీయ ఉపాధ్యక్షులు డివి కృష్ణ పిలుపునిచ్చారు. మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నా ఐఎఫ్‌టియు రాష్ట్ర రాజకీయ తరగతుల్లో భాగంగా ఆదివారం జరిగిన సభలో ఆయర 'సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానం నాడు నేడు' అనే అంశంపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంక్షోభాన్ని ప్రజలపైకి నెట్టేసి తాము మాత్రమే లాభపడాలనే ఉద్దేశంతో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. కార్మికులకు నిజ వేతనాలు అమలు చేయడం లేదని, నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరిగి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలి, దారిద్ర్యం, నిరక్షరాస్యత పెరుగుతున్నాయన్నారు. సమతుల్యతలేని ఉత్పత్తి విధానం వల్లే సమస్యలూ ఉత్పన్నం అవుతున్నాయని విశ్లేషించారు. 'ప్రపంచ కార్మిక వర్గ పరిస్థితులు-పోరాటాలు' అనే అంశంపై ఐఎఫ్‌టియు జాతీయ కార్యదర్శి పి ప్రసాద్ ప్రసంగించారు. నాయకులు యు వెంకటేశ్వరరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమాల్లో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలారి, ఎం వెంకటేశ్వర్లు, మోజెస్, జెవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేంద్రాన్ని నిలదీద్దాం...

హోదా ఆశలపై నీళ్లుచల్లిన కేంద్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి



రాజధాని ప్రతినిధి : విజయవాడ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టం హామీల అమలుపై కేంద్రంపై వినతులు, నిరంతర సంప్రదింపుల ద్వారా ఒత్తిడి తెద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి బయటకు వస్తే నష్టం తప్పితే లాభం ఉండదని, సమస్య పరిష్కారం కాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పరిస్థితులపై ప్రధాన మంత్రికి మరొక లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ఆదివారం మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో చంద్రబాబు తన క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఇంతవరకు 29 సార్లు ఢిల్లీ వెళ్లానని, వెళ్లిన ప్రతిసారీ ప్రధాన మంత్రిని, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి కలిశానన్నారు. అయినా ప్రత్యేక హోదా ఇస్తారో, ఇవ్వారో ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా రాష్ట్రాలకు నిధులిచ్చినట్లే రాష్ట్రానికీ ఇచ్చారు తప్ప, కొత్తగా ఏమీ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక లోటు రూ.16 వేల కోట్లుంటే ఇంతవరకు రూ.9వేల కోట్లే ఇచ్చారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రతిపక్షంలో బిజెపి కోరిందని, పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని రాజ్యసభ సాక్షిగా వెంకయ్య నాయుడు చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో, పర్యటనలోనూ కూడా ఇదే అంశాన్ని పలుసార్లు ప్రస్తావించారని చెప్పారు. రాష్ట్రం లోటులో ఉందని, రాజధాని కూడా లేదని ఇలాంటి పరిస్థితుల్లో ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. విభజన చట్టం ప్రకారం గడిచిన రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమిచ్చిందో సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రూ.70 వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చామని కేంద్రం చెబుతోందని, దీనిపై కూడా నివేదిక తయారు చేయాలని చెప్పారు. బిజెపిపై టిడిపి ఎలా వ్యవహరించాలి అనే అంశంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. బిజెపిపై విమర్శలు చేయవద్దని పార్టీ నాయకులకు సూచించారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ చేస్తున్న విమర్శలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. జగన్ ఢిల్లీలో దీక్షలు చేయాలని, ఇక్కడ చేస్తే ప్రయోజనం ఉండదన్నట్లు సమాచారం. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామహేశ్వరరావు, అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు కళా వెంకట్రావు, పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో ఉండగలమా..!

- స్వచ్ఛంద పదవీ విరమణకు సిద్ధం
- చూసి వద్దామనుకుంటున్న సీనియర్లు
- సచివాలయంలో ఇదే చర్చనీయాంశం

రాజధాని,ప్రతినిధి : హైదరాబాద్ కొత్త రాజధానికి సచివాలయాన్ని తరలిరచేరదుకు ఒకవైపు ప్రభుత్వం కసరత్తు చేస్తురడగా, మరో వైపు ఉద్యోగులు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రధానంగా అలవాటు పడిన హైదరాబాద్‌ను వీడి కొత్త రాష్ట్రానికి వెళ్లడం కన్నా ఉద్యోగాన్ని వీడడం మేలని కొరదరు ఉద్యోగులు భావిస్తున్నారు. కొరతమంది ఇప్పటికే స్వచ్ఛంధ పదవీ విరమణకు సిద్ధమవుతురడగా, మరికొందరు విజయవాడకు వెళ్లి కొన్ని రోజులు చూసి, ఆ తరువాత వెనుకకు వచ్చేయడం మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పదవీ విరమణకు అతి దగ్గరలో ఉన్న వారిలో ఇలాంటి ఆలోచనలు న్నాయంటున్నారు. జులై-సెప్టెంబర్ మధ్యలో అమరావతికి తరలివెళ్లడం ఖాయమని ప్రభుత్వం చెబుతోంది. ఇందుకు శాఖల వారీగా లెక్కలు కూడా సేకరిస్తోంది. కనీసం తొమ్మిది వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు అమరావతికి వెళ్లాల్సి ఉంటుందని

ఇటీవల ఆర్థిక శాఖ రూపొందించిన లెక్కలు పేర్కొంటున్నాయి. ఎలాగూ వెళ్లక తప్పదని భావిస్తున్న ఉద్యోగులు కొందరు ఇప్పటికే విజయవాడలో వసతి చూసుకున్నారు. ఇంకొందరు వసతి కోసం తెలిసిన వాళ్లతో సంప్రదిస్తున్నారు. స్వచ్ఛంధ పదవీ విరమణవైపు దృష్టి సారిస్తున్నవారూ ఉన్నారు. ఇప్పటికే అరడజను మందికి పైగా అందుకు దరఖాస్తు చేసుకున్నట్లు సాధారణ పరిపాలన శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. వచ్చే రెండు నెలల్లో మరో పది, పదిహేను మంది ఇలా దరఖాస్తు చేసుకునే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అమరావతి వెళ్లి ఉద్యోగంలో చేరి, అక్కడి పరిస్థితులకు ఇమడలేమని భావిస్తే వెంటనే స్వచ్ఛంధ పదవీ విరమణకు దరఖాస్తు చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చేయాలని భావిస్తున్నారు. పదవీ విరమణకు ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం ఉన్న వారే ఇలా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సచివాలయంలో పనిచేస్తున్న వారిలో పదవీ విరమణకు దగ్గరలో ఉన్న వారు గణనీయంగా ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. వారిలో ఐదు నుంచి పది శాతం మంది స్వచ్ఛంధ పదవీ విరమణ చేసినా, పాలన వ్యవహారాలకు ఇబ్బందులు తప్పవంటున్నారు. గత కొద్ది రోజులుగా సచివాలయంలో దీనిపైనే ఎక్కువగా చర్చ సాగుతోంది. సీనియర్ ఉద్యోగుల్లో ఏ ఇద్దరు కలిసినా తమ పరిస్థితి ఏమిటనేదే వారి మధ్య చర్చనీయాంశమవుతోంది.

మూడేళ్లలో అమృత్ లక్ష్యాలు సాధించాలి

- అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించుకోండి
- అధికారులతో సమీక్షలో సిఎం

రాజధాని,ప్రతినిది : విజయవాడ పట్టణాల్లో మౌలిక వసతులను శరవేగంగా అభివృద్ధి చేయాలని, మూడేళ్లలో లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ ఫార్మేషన్) కింద రాష్ట్రంలో ఎంపికైన 31 పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. అమృత్ అమలును సిఎం ఆదివారం అధికారులతో సమీక్షించారు. అమృత్ పట్ట ణాల్లో రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా, పేదలకు గృహ నిర్మాణం తదితరాలను వచ్చే మూడేళ్లలో నూరు శాతం పూర్తి చేయాలని సిఎం సూచించారు. పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపొందించాలన్నారు. నిపుణులు, సిబ్బంది కొర త ఉంటే ముందుగా 11 మున్సిపాలిటీల్లో ఈ పథకాన్ని అమ లు చేసి క్రమంగా మిగిలిన పట్టణాలకు విస్తరించాలని సూచించారు. పట్టాణాల అభివృద్ధికి ప్రాజెక్టులను రూపొం దించాలని,

అధికారులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

అవసరమైతే అందుకు కన్సల్టెన్సీని ఏర్పాటు చేసుకుని సలహా సంప్రదింపులు చేయాలని తెలిపారు. పట్ట ణాల అభివృద్ధికి ప్రభుత్వ శాఖలన్నింటినీ సమీక్ర తం చేసి ఏకీ క్ర త వ్యవస్థ విధానాన్ని తీసుకురావాలని సిఎం అభిప్రాయ పడ్డారు. లక్ష జనాభా ఉన్న పట్టణాల్లో ప్రజల్లో సంతప్తి శాతం పెరిగేలా జూన్ నాటికి పనితీరు ఉండాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.

మరో ఐదు పట్టణాల్లోనూ..

రాష్ట్రంలో అమృత్ కింద కేంద్రం ఎంపిక చేసిన 31 పట్ట ణాలతోపాటు అదనంగా మరో ఐదు పట్టణాల్లోనూ అదే తరహా అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సిఎం నిర్ణయించారు. మొత్తం 36 పట్టణాల్లోనూ అవసరమైన సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించుకునేందుకు అనుమ తించారు. పట్టణాల్లో 150 రోజుల్లోగా వీధి కుక్కల నియం త్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి టక్కర్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమరావతిపై ఎన్‌జీటీ విచారణ వాయిదా

రాజధాని ప్రతినిధి ,(న్యూఢిల్లీ) : ఏపీతాత్కాలిక రాజధాని అమరావతికి ఏపీ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు సంస్థ ఇచ్చిన పర్యావరణ అనుమతిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ విచారణను జాతీయ హరిత ధర్మాసనం (ఎన్‌జీటీ) జూలై 7కు వాయిదా వేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ దాఖలు చేసిన ఈ పిటిషన్ ఎన్‌జీటీ చైర్మన్ జస్టిస్ స్వతంత్రకుమార్, సభ్యులు జస్టిస్ ఎంఎస్ నంబియార్,ప్రొఫెసర్ ఏఆర్ యూసుఫ్, బిక్రంసింగ్ సజ్వాన్‌లతో కూడిన ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. పర్యావరణ అనుమతి లభించి 65 రోజులు ముగిసిన నేపథ్యంలో ఇప్పుడు విచారణ సబబేనా అని ధర్మాసనం ప్రశ్నించింది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించటంపై వైఖరి తెలపాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీఎస్ఈఐఏఏ, కేంద్ర పర్యావరణ శాఖలకు ఎన్‌జీటీ నోటీసులు జారీ చేసింది.

అమరావతి చూసొద్దాం....

సచివాలయ మహిళా ఉద్యోగులు

రాజధాని ప్రతినిధి, (హైదరాబాద్) : రాష్ట్ర రాజధాని అమరావతికి తరలివెళ్లడానికి మహిళా ఉద్యోగులు సిద్ధంగానే ఉన్నారని ఏపీ సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సత్య సులోచన చెప్పారు. త్వరలోనే వెలగపూడి వెళ్లి అక్కడున్న సౌకర్యాలను పరిశీలిస్తామని చెప్పారు. నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను ఉద్దేశించి సులోచన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాము కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. అయితే, మహిళా ఉద్యోగులుగా తమకుంటూ కొన్ని సమస్యలు ఉంటాయని వాటిని ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందనే నమ్మకంతో ఉన్నట్లు చెప్పారు.

క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్‌ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

దేవాలయాల చరిత్ర మాస పత్రికకు ముఖ్య కేంద్రాలలో ఏజెంట్లు, విలేకరులు కావలెను. ఆసక్తిగలవారు తమ బయోడేటా, వివరాలను మెయిల్‌కు పంపించండి
మెయిల్ అడ్రస్ : gopuram2015@gmail.com
సెల్ నంబర్ : 9553412727, 8688664064

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

నాడీ జ్యోతిష్యం

12 రాశుల ఫలితాలు
మే - 15 - 21

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 9032450197

మేషరాశి: 07 నుండి 13 సం॥ వయస్సువారికి జీవన విధానం ధైర్యంగా సాగుట అద్యాత్మకశక్తి హస్తకళా నిపుణత అదృష్టం లాటరీ యోగం అన్ని విదానాలుగా శుభము ప్రతిపని నిదానంగా సానుకూలం అవుతుంది. అంతర్గిత: భయం ఆందోళన ఉన్నప్పటికి మాట చలామణితో ప్రతి కార్యాములు నెరువేర్చుకొందుదురు.అవసరంవస్తే లోపలికి తీసుకెళ్ళి డెరెక్టర్‌గా వ్యవహరించి జయప్రదంగా ముందుకు అడుగు వేస్తారు.

వృషభరాశి: 14 నుండి 20 సం॥ వయస్సువారికి శారీరక మానసిక వాక్ పటిమ బలహీనం అయినప్పటికి బందుమిత్ర సపరివార సహయంతో అందరి సహకారంతో ధైర్య సాహసంగా ముందుకు అడుగు వేస్తారు.సంతాన విషయాలలో లోపల ఆందోళన ఉంటుంది సమయానికి అన్ని అందుబాటులో ఉంఆయి. సాఫ్ట్‌వేర్, కంప్యూటర్ రంగాలలో ఉన్నవారికి మంచి యోగం స్త్రీలకు డైరెక్టర్ సాధిస్తారు.

మిథునరాశి: 21 నుండి 26 సం॥ వయస్సువారికి ధైర్యం సాహసం బలహీనం అయినప్పటికి మైదాశక్తి యుక్తాలతో ముందు జ్ఞానంతో ఊహించి ప్రతి కార్యములను జయప్రదం చేసుకొనుదురు. అదృష్టం లాటరీ యోగం.సదా ఎల్లవేళల లాభములు పొందుదురు.గృహ అలంకరణ యందు ఖర్చులు చేయుదురు.స్త్రీ సంతానం వల్ల కొంత చికాకులు ఆందోళన ప్రేమ వివాహ శుభకార్యములు జరుగును.

కర్యాటక రాశి: 27 నుండి 32 సం॥ వయస్సువారికి అనేక టెంక్షన్స్,అనాలోచితం సంతాన విషయంలో అప్తఅవమాన భంగములు గృహ, వివాహ,శుభకార్యముల వల్ల భూ లాభములు అన్ని రకాలు అందరితో ప్రతి విషయము,నిశ్చితార్థం చేయలేకపోవుట అనేక రకాలుగా సతమతం అగుట బావ బావమరిది సోదర,రీమణలు వల్ల బహీర్గత: అంతర్గిత: చర్చలు ఆస్తులు వ్యవహారాల చికాకులు ఉంటాయి.

సింహరాశి: 33 నుండి 39 సం॥ వయస్సువారికి స్త్రీలు వ్యవహారాలు జేష్ఠ సోదర,సోదరీమణులు వల్ల చికాకులు అధికారుల వల్ల చికాకులు సంసార సౌఖ్యం లోపం అందరు నిదానం, స్వార్థం, పెద్దరికం,సున్నితమైన మనస్సు ఒక విచిత్ర ధోరణిలో జీవనగమనం నడుస్తుంది. అన్ని ఉన్నవి కాని సన్యాసయోగంలో రాజయోగం అనుభవించుట పెద్దల సహకారంతో భవిష్యత్‌లో ముందుకు సాగును.

కన్యరాశి: 40 నుండి 45 సం॥ వయస్సువారికి అనాలోచింతంగా శత్రు ఋణ రోగంలు ఆస్తులు అన్నదమ్ములు తల్లితండ్రులు ప్రతి ఒక్కరితో సమస్యలు అందరుని శత్రువులుగా భావించుట అనేక అనుభవాలు ఆలోచనలు పాదరసం వలి పనిచేయుట కొంతమందికి పొత్తికడుపు సంబంధ రోగములు బలహీనం అగుట ప్రతిరోజు ఒక చర్చలు జీవితానుభవాలు.

తులారాశి: 46 నుండి 52 సం॥ వయస్సువారికి అన్ని విదాలుగా సంతోషమైన జీవితము వివాహదిశుభకార్యాములు వల్ల లాభములు అనుకోకుండా ప్రేమ వివాహం సంతానం వల్ల డబుల్ పవర్ చికాకులు ఆందోళన వృత్తి వ్యవహార్దాలు వల్ల లాభాలు కొన్ని సందర్భములలో భూ గృహ తాకట్టు పెట్టుల స్త్రీలు పోయింది. అనుకున్నది దక్కించుకొనుట సదా ఎల్లవేళల లాభములు మొత్తం మీద జీవన పోరాటం.

వృశ్చికరాశి: 53 నుండి 58 సం॥ వయస్సువారికి ప్రతి విషయంలో అప్త అవమాన భంగములు మొండితనం పట్టుదల ధైర్య సాహసం. తల్లి,గృహం,సర్వ సుఖసౌఖ్యాలు యందు అనేక మానసిక టెంక్షన్స్ అంతర్గత: శరీర బలహీనం కావలసినంత వరకు ఆర్థికం వసతులు స్త్రీల వల్ల ఆస్తులు వ్యవహారాలు చర్చా నియాంశం ఎవరును చూచిన శత్రుత్యం అనుబంధం మొత్తం మీద కొంత ఆత్మ సంతృప్తి చెందుతారు.

ధనస్సు రాశి: 59 నుండి 65 సం॥ వయస్సువారికి అందరి వల్ల అన్నివిదాలుగా లాభాలు పొందుతారు. కొంతవరకు స్త్రీల వల్ల చికాకులు ఉన్నప్పటికి వారి వల్లె పోయింది. అనుకున్నది లాభాలు పొందుతారు.వృత్తిపరంగా వ్యవహారపరంగా లాభాలు అంతర్గిత: పెద్దలకు తండ్రి పెద్ద నాన్నలకు,బాబాయిలకు కొంత అనారోగ్యం రావచ్చు సంతాన విషయాలలో మాట్లాడే తీరిలో చికాకులు అనుభవిస్తారు.

మకరరాశి: 66 నుండి 72 సం॥ వయస్సువారికి మాటతీరుతోనే సర్వ కార్యాలు జయించుట గృహ అలంకరణ వస్తువులకు ధనం ఖర్చు చేస్తారు. తక్కువ స్థాయి వారి దగ్గర బానిస అనట్ల ఉండుట అంతర్గిత: సంతాన విషయాలు విద్యా ఆర్థిక వ్యవస్థల గురించి వారి భవిష్యత్ గురించి అధికమైన మానసిక ఒత్తిడులు పరిస్థితులు ఎదుర్కొనుట దైవభక్తి తండ్రి బందుమిత్రుల వల్ల శుభములు.

కుంభరాశి: 73 నుండి 80 వయస్సు వారికి అనేక టెంక్షన్స్ చికాకులు ఓర్పు సహనంతో కార్య సానుకూలతలు చేసుకొనుట మంచిది ఎంత కష్టపడి గుర్తింపు లేని విధం తల్లి.తండ్రి సహకారం పురపూజఫలంతో అంతర్గిత: సదా ఎల్లవేళల లాభం సంతృప్తి.తల్లి అత్తమామలకు తండ్రికి ఆందోళనలు ఆరోగ్య విషయాలలో జాగ్రత్తలు వృద్దాప్యం వయసు ఉన్న వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి.

మీన రాశి: 0 నుండి 6సం॥ వయస్సు వారికి అన్ని విధాలుగా సంతృప్తి అనుకోకుండా సర్వసుఖప్రాప్తి వ్యవహార పుత్రజయం, గొప్ప ఉచ్చస్థితిగా మాటలు చెప్పుట అంతర్గిత: సంతృప్తి బహీర్గత: అంతా కష్ట జీవితం శ్రమకు దగ్గ గుర్తింపు లేకపోవుట భార్య, స్త్రీల వల్ల లాభాలు పొందుట సంతాన విషయాలలో అప్తఅవమానభంగములు స్త్రీలకు అధికం సంతాన విషయంలో చాలా జాగ్రత్తలు వహించుట మంచిది.

నేను చేస్తున్నదేమిటి?

డా॥ మంతెన సత్యనారాయణ రాజు

రాజధాని ప్రతినిధి : నా ఆరోగ్యాన్ని బాగుచేసుకోవడం కోసం నా మీద నేను పరిశోధన చేసుకొని కొన్ని నియమాలను తయారుచేయడం జరిగింది. వాటివలన శారీరకంగా, మానసికంగా నేను ఎన్నో సత్ఫలితాలను పొందాను. ఆ నియమాలను జీవితంలో ఒక భాగంగా చేసుకుని పూర్తి ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నాను. ఈ మంచిని ప్రజలందరకూ అందిస్తే బాగుంటుందని ప్రకృతి వైద్య విధానాన్ని అధ్యయనం చేసి ఒక జీవన విధానంగా రూపకల్పన చేసి అక్కడ్నుండి దానిని ప్రచారం చెయ్యాలని సంకల్పించాను. నేను సుమారుగా 10 సంవత్సరాల నుండి ప్రకృతి జీవన విధానాన్ని ప్రచారం చేస్తూ, నెలంతా తిరుగుతూ, నెలకు 30,40 ఆరోగ్య ప్రసంగాలను అందిస్తూ ఇప్పటికి సూమారు 2.50 పైగా ఆరోగ్య ప్రసంగాలను ఆంధ్రప్రదేశమంతటా అందించడం జరిగింది. నేను పొందిన ఆరోగ్యాన్ని, నేను ఆచరించే నియమాలను ప్రజలు తెలుసుకుంటే త్వరగా ఆరోగ్యవంతులవుతారనేదేనా తపన. ప్రజలు ఆరోగ్యం నిమిత్తం ఇప్పటికి ఎందరి దగ్గరకో, ఎన్ని హస్పిటల్స్‌కో తిరిగి తిరిగి ఎంతో డబ్బును పోగొట్టుకుని జబ్బులు పోక నిరాశ చెంది మాజసిక క్షోభను అనుభవిస్తున్నారు.

అలాంటి వారికి ఇక డబ్బు ఖర్చులేకుండా, ఇంట్లో ఉంటూ ఇంట్లో ఉన్న వాటితో ఆరోగ్యాన్ని బాగుచేసుకునే మార్గం ప్రకృతి మనకిచించనందుకు దానిని ఉచితంగా ప్రజలకు బాగుచేసుకునే మార్గం ప్రకృతి మనకిచ్చినందుకు దానిని నేను ఒక చోట కూర్చుని ప్రాక్టీసు నా ధర్మంగా భావించడం జరిగింది. అందుకే నేను ఒక చోట కూర్చుని ప్రాక్టీసు పెట్టకుండా ప్రజలకు నేను అందుబటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో నా ఖర్చులతో నేను తిరుగుతూ ఈ ప్రచారోద్యమాన్ని ప్రజల ఆదరణతో కొనసాగిస్తున్నాను. నేను కోరుకునేదల్లా, అందరూ ఈ ప్రకృతి నియమాలను ఆచరించి అందులో ఉన్న లాభాన్ని ఎప్పటికీ వదలకుండా సుఖంగా జీవించాలనే. ఉపన్యాసాలు వింటే కొంతవరకు విషయాలు గుర్తు ఉంటాయి కానీ అన్నీ ఆచరణ చేయడానికి వీలుగా వుండవాని నేను ప్రతి విషయాన్ని వివరంగా పుస్తకరూపంలోకి తీసుకుని రావడం జరిగింది. పుస్తకం మీ చేతిలో ఉంటే నేను ఎదురుగా ఉన్నట్లే భావించి మీరు ఎలాంటి సందేహాలు లేకుండా ఆచరించగలుగుతారు. ఈ విధంగానే ఎంతో మంది బంధువుల ద్వారా, స్నేహితుల ద్వారా నా పుస్తకాలను చదివి ఈ జీవన విధానాన్ని ఆచరిస్తూ వారి సమస్యలను పోగొట్టుకుంటున్నారు. పుస్తకాలు చదువుకుని ఆరోగ్యం బాగుచేసుకున్న వారు ఎన్నో వందల మంది మాకు ఉత్తరాల ద్వారా వాళ్ళ అనుభవాలను తెలియజేస్తూ ఉంటరు. ఆ స్ఫూర్తితోనే నా పుస్తకరచన కూడా కొనసాగుతొంది. కొంతమంది దీర్ఘరోగాలు ఉన్నవారు, ఎన్నో సంవత్సరాలుగా మందులు వాడుతున్నవారు పూర్తిగా వారి సమస్యలు తొలగించుకోవాలంటే కొన్ని రజులు డాక్టరు పర్యవేక్షణలో ఉంటూ అవసరమైతే ఉపవాసాలు కూడా చేయవలసి ఉంటుంది. ఇలాంటి వారి సౌకర్యార్థం ఒక ఆశ్రమాన్ని నిర్మించేలనే సంకల్పం కలిగి నా పేరున ఒక ట్రస్టును ఎర్పాటు చేయడం జరిగింది. ఆ ట్రస్టు తరపునే ప్రకృతాశ్రమాన్ని నిర్మించబోతున్నాము.

పరుల కొరకు జీవించియున్నట్లు మిగిలిన వారు జీవించియున్నా మరణించినట్లే" అన్న వివేకానందుని మాట, నాకు అన్నింటికంటే నచ్చినవాట. నేను ఈ ప్రకృతి విధానాన్ని ఆచరిస్తూ ప్రజలకు అందిస్తూ సేవచేస్తున్నాని కొందరంటూ ఉంటారు. కానీ నేను సేవచేస్తున్నానని అనుకోవడం లేదు. నేను నా డ్యూటీని చేస్తున్నాను. అది నా బధ్యత. నా బాధ్యతను నేను నిర్వాహిస్తున్నాను. ఎందుకంటే ఎవరి వంతు వారు సమాజానికి ఏదో ఒకటి అందించవలసిన కర్తవ్యం ఉన్నది. ఇవి నా వంతుగా నా భూజాలపై ఈ బాధ్యత పడినట్లుగా భావిస్తున్నాను. అందుచేతనే దీనిని నిస్వార్థంగా అందరికీ అందించాలని నా లక్ష్యం. ప్రజలు కోరుకునే ఆరోగ్య రహస్యాలను తెలియజేసే అవకాశము నాకు వచ్చినందుకు, నేను చెప్పినవాటికి మీరు మంచి మనస్సుతో ఆదరించి, ఆచరిస్తున్నందుకు అది నా అదృష్టంగా భావిస్తున్నాను మీ ఆచరణే నా ఫీజు మీ ఆరోగ్యమే నా ఆనందం.

జాస్తి వీరాంజనేయులుకు శ్రమశక్తి అవార్డు 2016

రాజధానిప్రతినిధి, విజయవాడ : ప్రపంచ కార్మికదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ1 పంక్షన్‌హాలులో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి సుజనాచౌదరి, రాష్ట్ర కార్మికశాఖమంత్రి కింజరపు అచ్చయ్యనాయుడు హాజరయ్యారు. వివిధరంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులను అందచేశారు. అందులో భాగంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ కార్యదర్శి, అమరావతి పరిషత్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ జాస్తి వీరాంజనేయులకు శ్రమశక్తి అవార్డు 2016ను ప్రదానం చేశారని ఆయన ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం గుంటూరులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుచేయాలని, రాష్ట్ర, కేంద్ర నాయకులను అర్జించానన్నారు. విజయవాడలోని ఈఎస్ఐ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపొందించాలని కోరామన్నారు. తుళ్లూరులో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇప్పుడు కూడా మంచి ముహూర్తాలున్నాయ్ ....

➢ **మొదటి తేజీ తరువాయి**

వస్తుందన్న ప్రముఖ సిద్ధాంది గార్గేయ చెప్పిన విషయాన్ని, ఆయన గుర్తుచేశారు. రానున్న రోజుల్లో మౌఢ్యమి, శూన్యమాసం తేదా లేకుండా పెళ్లి ముహూర్తాలు ఇవ్వవలసిన అగత్యం పురోహితులకు వస్తుందన్నారు. సంకీర్ణలో కూడా శని తులారాశిలో ఉండి, కర్కాటకంలో కుజుడు ఉండి పుట్టినప్పుడు అదే గ్రహదృష్టిలో ఉన్నప్పుడు వివాహం జరుగుతుంది. ఆ దృష్టి శూన్య మాసం లేదా మౌఢ్యమిలో ఉన్నప్పుడు చేయకూడదన్నప్పుడు 1983లో పుట్టారనుకొండి ఇప్పుడు అక్కడచూపు ఇక్కడ కలయిక ఇప్పుడు లేనప్పుడు తర్వాత విడిపోయినపుడు మరల 4 సంవత్సరాలు తీసుకుపోతుంది. అలా కొందరికి ఆలస్య వివాహాలు జరుగుతాయి.. వివాహం మాత్రం శుభముహూర్తాలు, నక్షత్రబలాలరీత్యా ఇవ్వవలసి ఉంటుంది. కిందివి ఒకసారి పరిశీలించగలరు.

వైశాఖం జూన్ 1 వరకు

- మే 8 వతేది అది కృష్ణపక్షం దశమి శతబిషం వివాహ-తుల-6 : 49ని॥ ధనస్సు రా.10:51 ని॥ మీనం 3:23ని॥
- 2. సోమ దశమి శతబిషం- వివాహం- మిధునం-10:04 వైశాఖమాసం-ఉత్తరాయణం-వసంతఋతువు శ్రీ దుర్మిఖినామ సం॥రే.
- 8.అది తదియ శుద్ధ తదియరోహిణి వివాహం.మకరం.11:54 ని॥
- 9.సోమ చవితి.మృగశిర వివాహం ధనస్సు.10:19 మీనం 02:51ని॥
- 11.బుధ షష్ఠి పునరుసం వివాహం ధనస్సు 10:13 మకరం 11:44 పుష్యమి, మీనం 02.:45
- 12.గురుపష్ఠి పుష్యమి వివాహం.కర్కాటకం 10:25 మకరం 11.:41 మీనం, 2:42రాత్రి
- 14 శని నవమి మఘ వివాహం ధనస్సు 11:04 మకరం 11 :35రాత్రి
- 16. సోమ ఏకాదశి ఉత్తర వివాహం ధనస్సు 09:55 మకరం 11:26 రాత్రి
- 18 బుధ త్రయోదశి చిత్త వివాహం మకరం 11:17 మీనం 02:18రాత్రి
- 19. గురు త్రయోదశి చిత్త వివాహం మిధునం 08:59 చతుర్ధశి స్వాతి రాత్రి ధనస్సు 9:42 మకరం రాత్రి 11:13 మీనం రాత్రి 2గం॥14ని॥
- 20 శుక్ర చతుర్ధశి స్వాతి వివాహం కర్కాటకం ఉ.9:53 ని॥
- 21 పూర్ణిమ శని అనురాధ వివాహం ధనస్సు రాత్రి 9:34ని॥
- 25 కృష్ణపక్షచవితి బుధ ఉత్తరాషాడ వివాహం ఉత్తరాషాడ రాత్రి మీనం 1 :50 ని॥
- 26 పంచమి గురు ఉత్తరాషాడ వివాహం మిధునం 8:31 రాత్రి మకరం 10:45 శ్రవణం మీనం 01:46ని॥
- 27 షష్ఠి శుక్ర శ్రవణం వివాహం రాత్రి ధనస్సు 09:10ని॥ మకరం 10:41 ని॥
- 28 సప్తమి శని ధనిష్ఠ వివాహం. ఉదయం కర్కాటకం 09:21 శతబిషం మీన రాత్రి 01:38
- 29 అష్టమి అది శతాబిషం వివాహం రాత్రి మకరం 10:33ని॥
- జూన్ 1 వ ఏకాదశి బుధ రేవతి వివాహం టి.వృషభం 05:16 ఉదయం మిధునం 8:07 అశ్వని నక్షత్రం రాత్రి ధనస్సు 8:50. మకరం 10:21 శ్రీ దుర్మిఖినామ సం॥రే-జ్యేష్ఠ మాసీ గ్రీష్మఋతువు వివాహాది శుభముహూర్తములు
- జూన్ 6 వ తేది .మృగశిర నక్షత్రం ఉదయం మిదునలగ్నం.7గం॥47ని॥లకు
- 8వ తేది .పునర్వసు నక్షత్రం ఉదయం మిధున లగ్నం.07:39ని॥లకు పుష్యమి నక్షత్రం రాత్రి మకరం .09:53
- 9వ తేది -పుష్యమి నక్షత్రం. ఉదయం మిధునం 09:35ని॥
- 10వ తేది -మఖ నక్షత్రం రాత్రి మకరం 09:46 ని॥
- 12వ తేది- ఉత్తర నక్షత్రం రాత్రి ధనస్సు 08:09ని॥
- 13వ తేది -ఉత్తర నక్షత్రం ఉదయం మిధునం 07:22 ని॥ హస్త నక్షత్రం రాత్రి మకరం 09:36 ని॥
- 16వ తేది - స్వాతి నక్షత్రం ఉదయం కర్కాటకం 08:08ని॥ ధనస్సు రాత్రి 7:53
- 17వ తేది - అనురాధ నక్షత్రం మీనం రాత్రి 12:21 ని॥
- 18వ తేది - అనురాధ నక్షత్రం కర్కాటకం 08:01 ని॥ మకరం రాత్రి 09:16 ని॥ మీనం 12.:17 ని॥
- 20వ తేది - మూల నక్షత్రం కర్కాటకం 07:52 ని॥ ధనస్సు రాత్రి 07:37 ని॥ మీనం 12.:09 ని॥
- 22వ తేది - ఉత్తరాషాడ నక్షత్రం మీనం రాత్రి 12:03 నిముషాలు
- 23వ తేది - ఉత్తరాషాడ నక్షత్రం ఉదయం కర్కాటకం 07:43 ని॥ ధనస్సు రాత్రి 07:28శ్రవణం నక్షత్రం రాత్రి ధనస్సు 7:28 మీనం 12గం॥లకు
- 24 వ తేది - శ్రవణం నక్షత్రం ఉదయం కర్కాటకం 07:39 ని॥

ధనిష్ఠ నక్షత్రం.ధనస్సురాత్రి 07:24 ని॥ మీనం 11:56 ని॥లకు.

రాయపూడిలో ఇంకుడు గుంతల కార్యక్రమం ప్రారంభం

రాజధాని ప్రతినిధి, రాయపూడి : తుళ్ళూరు మండలం రాయాపూడి గ్రామంలో 8 వార్డు టిడిపి సభ్యులు మస్తాన్ బీ ఇంకుడు గుంతలను శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం చేశారు. పంచాయితీ అధ్యక్షురాలు రెంటపల్లి నాగమణమ్మ పంచాయతి కార్యదర్శి జి.వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు. రాయపూడి గ్రామంలో 100కు పైగా ఇంకుడు గుంతలు తీయించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు భూగర్భంలో నీటి సాంద్రతను పెంచాలని మస్తాన్ బీ పేర్కొన్నారు. పొలాల్లో పంటకుంతలు, ఇంట్లో ఇంకుడు గుంతలను గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.

రాయపూడిలో ఇంకుడు గుంతకు పూజ చేస్తున్న మౌలాలి, మస్తాన్ బీ రెంటపల్లి నాగమణమ్మ పంచాయతీ కార్యదర్శి జి. వెంకటప్పయ్య

గుంటూరు భగభగ

జిల్లా వ్యాప్తంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

రాజధాని ప్రతినిధి, (గుంటూరు): భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు.గత వారంలో కురిసిన చిన్నపాటి వర్షాల కారణంలో రెండురోజులుగా జిల్లాలో ఉష్ణోగ్రతల ఒక్కసారిగా అధికమయ్యాయి. దీంతో ఉదయం , మధ్యాహ్నం, సాయంత్రం ఉష్ణోగ్రతలు సుమారు మూడు నుంచి నాలుగు డిగ్రీలకు పెరగటం, దీనికి తోడువేడి గాలులు వీస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం రెండు డిగ్రీల చొప్పున పెరినట్లు అధికారులు చెబుతున్నారు. గుంటూరులో అత్యధికంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. రెంటచింతల,పిడుగురాళ్ళ,వినుకొండ తదితర ప్రాంతాల్లో మరో మూడు డిగ్రీల మేర అధిక ఉష్ణోగ్రత నమోదుయింది. ఉదయం 10 గంటలకే రోడ్డు, ప్రధానకూడళ్లు బోసిపోయాయి. వడగాలులు వీయడంతో పిల్లలు,వృద్ధులు అల్లాడి పోయారు. చిరు వ్యాపారులు ఎండ తీవ్రతకు బయటకు రాలేక పోయారు. రోడ్లపై జన సంచారం పూర్తిగా తగ్గిపోయింది. రాత్రివేళ ఉక్కపోతతో చిన్నారులు, వృద్ధులు అల్లాడారు. కూలి పనులు చేసుకునే వారు వడదెబ్బకు గురవుతున్నారు. మరో మూడు రోజుల పాటు ఇదే విధంగా ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని లాంఫాం వాతావరణ శాఖ అధికారి బి.రత్నం తెలిపారు. ప్రతి ఒక్కరు వేసవి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

రాజధాని ప్రాంతంలో 'వెస్ట్రన్‌లుక్'

రాజధానిప్రతినిధి, పెనుమాక : రాజధాని ప్రాంతం కొత్త సొగసులు సంతరించుకుంటోంది. విజయవాడ నుంచి అమరావతి రోడ్డుమార్గంలో కొత్తగా ప్రారంభించిన 'వెస్ట్రన్‌లుక్' అందులో భాగమే.. తాను పుట్టిపెరిగిన ప్రజలకు వినూత్న సేవలు అందించే యత్నంతో సొంత ప్రాంతంలోనే ఏసీ సెలూన్ నెలకొల్పానని ఆయన తెలిపారు. హెయిర్‌వాష్, బాడీమసాజ్, మోడరన్ హెయిర్ కట్స్, బ్రైడల్ మేకప్ మా ప్రత్యేకతలన్నారు. కేవలం పురుషులకే కాకుండా మహిళలకు కూడా అనేక సౌందర్యసాధనాలు, ఫేషియల్, ఐబ్రోస్, హెయిర్ డైయింగ్ (లోరియల్), మెహందీ, స్పా మొదలైన సేవలు మా దగ్గర లభిస్తాయన్నారు. హెయిర్‌కట్‌కు విజయవాడలో రూ.200, హెయిర్‌కలర్ రూ.350, స్పా రూ.800లు చార్జి చేస్తుండగా సగం ధరలకే తాను అందిస్తానని ఆయన అన్నారు.

పూర్తిస్థాయిలో 'నిడదవోలు' అభివృద్ధి

శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు

రాజధాని ప్రతినిధి – నిడదవోలు : నిడదవోలు మండలంలో స్థానిక శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు సుమారు 12 కోట్ల రూపాయలు విలువచేసే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనిలో భాగంగా యర్నగూడెం రోడ్డు నుండి రావిమెట్ల, కంసాలిపాలెం, సింగవరం, తాళ్ళపాలెం మీదుగా తాడేపల్లిగూడెం నియోజవర్గం ప్రత్తిపాడు రోడ్డును కలుపు రహదారి వరకు గల పంచాయితీరాజ్ రహదారి నిర్మించుటకు రూ. 7.6 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించుటకు మంగళవారం ఉదయం ఎంఎల్ఎ శేషారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంఎల్ఎ శేషారావు మాట్లాడుతూ నేను ఆర్భాటాలకు, ప్రచారాలకు దూరంగా ఉంటానని కేవలం పనులమీద దృష్టి నంతా కేంద్రీకరిస్తానని అన్నారు.

మునుపెన్నడూ ఏనాయకుడూ చేయలేనంతగా కేవలం ఈ 2 సంవత్సరాలలోనే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలనుచేసి చూపించానని ఇంకా ఎంతో చేయాల్సిఉందని మిగిలిన పనులను కూడా రాబోయే 3 సంవత్సరాలలో చేసిచూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రావిమెట్ల సర్పంచ్ రాంగోను కోట సత్యవతి, కొమ్మిన వెంకటేశ్వర్లు, జుజ్జవరపు వెంకటేశ్వరరావు, తాతపూడి బాల స్వామి, కారింకి శివశంకరం, కైకరపు విజయలక్ష్మి, ఆరుగొల్లు సత్యవతి, వీరమళ్ళ ప్రశాంతి, సమిశ్రగూడెం సర్పంచ్ గజ్జరపు నాగరాధి కాదేవి, దాపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

- మూడు వైపులా 136 దుకాణాల నిర్మాణం
- రూ.4.90 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- వాణిజ్యవర్గాల వారితో డి.ఎస్.పి.సమావేశం ..చర్చలు..

రాజధానిప్రతినిధి – కొయ్యలగూడెం: కొయ్యలగూడెంలో చిరు వ్యాపారులు సుమారు 4 దశాబ్దాలుగా కోరుకుంటున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం స్వప్నం సాకారం అయ్యే సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక్కడ య.3.90 సెంట్లు సువిశాల స్థలంలో పోలీసు స్టేషన్ 1913 లో ఏర్పాటైంది. ఆ పోలీసు స్థలంలో కొవ్వురు రోడ్డు, నల్లజర్ల రోడ్డు ప్రక్కగా కొంత పోలీస్‌స్టేషన్ స్థలం ఆక్రమించి చిరువ్యాపారులు తాత్కాలిక దుకాణాలు నిర్చించుకొని వ్యాపారాలు చేసు కుంటున్నారు. ఆర్.అండ్‌బి.రోడ్డు మార్జిన్‌లు, పోలీసు స్టేషన్ స్థలంలోను ఉన్న ఈ దుకాణాలకు బదులుగా స్టేషన్ స్థలంలో శాశ్వత దుకాణ సముదాయం నిర్మించి తమకు అద్దెకు ఇప్పించాలని దుకాణ దారులు గడచిన 4 దశాబ్దాలుగా ప్రజాప్రతినిధులను కోరుతున్నాయి.

1997లో దీనికి ఒక కార్యరూపం,కార్యాచరణ ఏర్పడినప్పటికే, కొన్ని ఆటంకాలు ఎదురై ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అయినా.. ఇక్కడ నాయకులు, ప్రజా ప్రతినిధులు పట్టు విడతకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గత యేడాది ఆగష్టు 8న జిల్లా ఎస్.పి.భరత్‌భూషణ ఇక్కడకి వచ్చి స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. కొవ్వురు రోడ్డు, నల్లజర్లరోడ్డు, పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి రోడ్డుకు ఆనుకుని మూడువైపులా పోలీస్ స్టేషన్ స్థలంలో దుకాణ సమయ నిర్మాణ విషయమై స్థానిక నాయకులు, ఆ రోజు ఎస్.పి.ప్రజా ప్రతినిధులతో చర్చించారు.2014 జులై 17న ముఖ్యమంత్రిని మండలంలోని .. దిబ్బులు వకం 30 వేల మంది డ్వాక్రా మహిళలలో ముఖాముఖి సమావేశానికి వచ్చారు. ఆనాడు ఆయన ప్రచార రథంలో పట్టణంలో పర్యటించి ప్రసంగిస్తున్నప్పుడు స్థానిక ఎం.ఎల్.ఏ. యమ్.శ్రీనివాసరావు, జడ్.పి.వైస్‌చైర్‌పర్సన్ చింతల వెంకట రమణ, ఎం.పి.పి. అయిన పర్తించంన శ్రీదేవి, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘాలాదేవి, మండల టి.డి.పి.అధ్యక్షుడు పాలేపల్లి రామారావు. ఆక్కడ ప్రధాన సమస్యలు సి,యం.దృష్టికి తీసుకువెళ్లారు.పోలీసు స్టేషన్ స్థలంలో చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలని వారు.సి.యం.ను కోరారు. ఆ తర్వాత.. ఇటీవల కొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి పట్టుదలగా కృషి చేసి పోలీసు అత్యున్నత స్థాయి అధికారులను కలవడంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అంశంలో కదలిక వచ్చింది. గత 3 వతేది సీయంకీలం జంగా రెడ్డి గూడెం డి.ఎస్.టి.వెంకట్రావు కొయ్యలగూడెం పోలీసుస్టేషన్‌కు వచ్చి పట్టణంలో ఉన్న వివిధ బ్యాంకుల అధికారులు, వ్యాపారవర్గాలతో దాదాపు రెండు గంటల పాటు ఇక్కడ నిర్మించే షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం ప్రతిపాదనల పై చర్యలు జరిపారు. పోలీసు స్టేషన్ స్థలంలో మూడువైపులా గ్రౌండ్‌ఫ్లోర్‌లో 68 దుకాణాలు, మొదటి అంతస్తులో మరో 68 (మొత్తం 136) దుకాణాలుని నిర్మించటానికి రూ.7.90కోట్లు రూపొందించిన అంచనా వ్యయం ప్రతిపాదనలను, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ డిజైన్‌ను, డి.ఎస్.పి. వారికి చూపి వివరించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ముందు వైపున దుకాణాలు వాటికి వెనుక వైపున వాహనాలు పార్కింగ్‌కు సదుపాయానికి చోటు కల్పించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని దుకాణాలు,పార్కింగ్ స్థలం కలిపి మొదటి అంతస్తులో దుకాణాలు నిర్మించటానికి డిజైన్ రూపొందించారు.మొదటి అంతస్తులో బ్యాంకులు, ఫైనాన్స్ వ్యాపార సంస్థలు, సెమినార్ హాళ్లు, విద్యాసంస్థలు కార్యాలయాలు ఏర్పాటుకు అనువుగా దుకాణాలను ఫ్లింట్ ఏరియాను పెంచటం జరిగిందని ఆయా సంస్థలు అవసరాలకు అనుగుణంగా కొన్ని కొన్ని దుకాణాలను కలిపి సంయుక్తంగా పెద్ద ఆవరణ ఉండేలా చేయటం జరుగుతుందని ఆయన వివరించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే వాటికి ఉండే డిమాండ్, అద్దెల పరిస్థితి ఫ్లింట్ ఏరియా అవసరాల గురించి బ్యాంకు అధికారులు వ్యాపార వర్గాల వారితో డి.ఎస్.పి. చర్చించి ఆరాతీసారు. అనంతరం ఆయన తనను కలిసిన విలేఖరులో మాట్లాగుతూ రెండతస్తులుగా నిర్మాణం తలపెట్టే షాపింగ్ కాంప్లెక్స్‌కు పోలీసులు అత్యున్నతస్థాయి అధికారులు ప్రణాళికలు సిద్దంచేసారని, వారి సూచనల మేరకులోను ఇక్కడకు చర్చలకు వచ్చానని చెప్పారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 68, మొదటి అంతస్తులో 68 దుకాణాలు వస్తాయన్నారు. జిలుగుమిల్లి– కొవ్వురు రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించి, వారికి అప్పగించినందున జాతీయ రహదారి నిర్మాణం, విస్తరణ ప్రణాళిక అందిన తర్వాత షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రతిపాదనలు కార్య రూపం దాల్చే అవకాశం ఉండవచ్చునని డి.ఎస్.పి.అన్నారు. ఇక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగితే చిరు వ్యాపారుల కలలు సాకారమైనట్లే...

– అన్నంరెడ్డి సుబ్బారావు.

అపర భగీరథుడు 'ఉండి' ఎమ్మెల్యే శివ

- 76 ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల నిర్మాణంతో రికార్డు
- కేవలం రూ.2లకే 20లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్
- అన్ని గ్రామాలకు పరిశుద్ధ జాలాలందిస్తూ రాష్ట్రానికే ఆదర్శం
- ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే కృషికి దాతల సహకారం

రాజధాని ప్రతినిధి – ఉండి : నీటి కాలుష్యం వల్ల ప్రజల అనార్యోల పాలుకావడమే కాకుండా చివరకు వారి ప్రాణాలకే ప్రమాదంగా దాపురించిన నేపద్యంలో రూ2లకే 20లీటర్ల పరిశుభ్రమైన జలాలను ప్రజలకు అందించి వారి దాహార్తిని తీర్చటమే కాకుండా వారి ఆరోగ్యాలను పరిరక్షిం చాలన్న లక్ష్యంతో రూపొందించిన ఎన్టీఆరం సుజల స్రవంతి పథకం అమలుకు ఉండి నియోకవర్గం ఆదర్శంగా నిలిచింది. నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాల్లో మొత్తం 70గ్రామాలుంటే 76 వాటర్ పాంట్లను దాతల సహకారంతో ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు నెలకొల్పి అరుదైన రికార్డును సొంతం చేసుకుని రాష్ట్రానికే మార్గదర్శిగా నిలిచారు. ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలన్న ఎమ్మెల్యే శివ తపన, పట్టదల ప్రజాప్రతి నిధు లందరికీ అందరికీ శిరోధార్యం! ఒక్కొక్క ప్లాంటు నిర్మాణానికి సగటున రూ3లక్షల నుంచి 4లక్షల వరకు ఖర్చవుతుంది. అన్ని గ్రామాల్లో దాతలను సమీకరించి రికార్డు సమయంలోనే ఈ పథకాన్ని అమలు చేసి ఎమ్మెల్యే శివ తన కార్యదక్షతను నిరూపించుకున్నారు. కొన్ని గ్రామాల్లో దాతలు ముందుకు రాని సందర్భాల్లో బైట దాతలను, స్వచ్ఛంధ సేవా సంస్థలను తన భగీరథ ప్రయ త్నాలతో ఒప్పించి మెప్పించి ప్రజల పాలిట అపల భగీరథుడుగా కీర్తించబడుతున్నారు.

ఉండి మండలంలో 19గ్రామపంచాయితీలుండగా 20 వాటర్ ప్లాంట్లను, ఆకివీడు మండలంలో 13గ్రామాలుండగా 17 ప్లాంట్లు, కాళ్ళ మండలంలో 21గ్రామ పంచాయితీలుండగా 23ప్లాంట్లు, పాల కోడేరు మండలంలో 14గ్రామ పంచాయి తీలుంటే 16ప్లాంట్ల నిర్మాణాలతో రాష్ట్రంలోనే ఉండి ముం దంజలో ఉంది.

యూత్ ఫర్ జాబ్స్ ఆధ్వర్యంలో వికలాంగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

రాజధాని ప్రతినిధి(కోనసీమ) : యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రికి చెందిన కాయర్ బోర్డు నందు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ప్రారంభించినట్లు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కెవివి.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రతినిధి నిమ్మకాయల సురేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

శారీరక విభిన్న ప్రతిభావంతులైన నడవగలిగి, తక్కువ అంధత్వం కలిగిన అంధులు, బధిరుల్లో ప్రతిభా వంతులైన పురుషులు, మహిళలకు కంప్యూ టర్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్, టైపింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటి డెవలప్‌మెంట్, రెటైల్, బిపిఓ, హస్పటాలిటి, వర్క్ ఎక్స్‌పోజర్ తదితర కోర్సుల్లో 2 నెలలు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు 8 నుండి 30 సంవత్స రముల వయస్సు కలిగి, 10వ తరగతి ఉత్తీర్ణులై, సదరమ్ మెడికల్ బోర్డు సర్టిఫికెట్ నందు 40 శాతం పైన వికలత్వం కలిగి ఉండాలన్నారు.

అలాగే శిక్షణా కాలంలో ఉచిత వసతి, సౌకర్యాలు అందించడం జరుగుతుందని సెంటర్ ఇన్‌చార్జ్ పి.సాల్మన్ తెలిపారు నూతన బ్యాచ్ ఏప్రిల్ 25న ప్రారంభ మైందని, గత బ్యాచ్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు అడ్మిషన్ కోసం పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్, రేషన్‌కార్డు జిరాక్స్, సదరమ్ మెడికల్ బోర్డు సర్టిఫికెట్, 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, 2 ఫ్యామిలీ ఫోటోలతో ధవళేశ్వరం కాయర్ బోర్డు నిర్వాహ కులను సంప్రదించా లన్నారు. ఇతర వివరముల కోసం సెల్: 7032 777496ను సంప్రదించా లన్నారు. నిరుద్యో వికలాంగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయో గించుకోవాలని కోరారు.

నెల రోజుల్లో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

రాజధాని ప్రతినిధి – విశాఖపట్నం : అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను నెల రోజుల్లోగా భార్తీ చేసే ప్రక్రియను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు తీరుపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజనుల అభివృద్ధికి, వారికి ఆర్థిక పరిపుష్టి కలిగించడానికి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. కార్యాలయాల్లో రోస్టర్ ప్రకారం వారికి కేటాయించిన రిజర్వేషన్ల ప్రాతిపదికన పదోన్నతులు వారికే కేటాయించా లన్నారు. కుల వ్యవస్థను పాటించడం, అంట రానితనాన్ని ప్రోత్సహించడం, అనవసర నేరాలను మోపడం తదితరాలను నిర్మూలించా లన్నారు. దేశం అన్ని విధాలుగా ముందుకు పోతు న్నప్పటికీ నేటికీ చాలా గ్రామాల్లో అంటరానితనం, అట్రాసిటీ కేసులు అధికంగా నమోదు కావడం విచార కరమన్నారు. ఏపీ ట్రాన్స్‌కోకు సంబంధించి ఏజెన్సీ ప్రాంత మారు మూల గ్రామాల్లోను, కొన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో విద్యుత్ సౌకర్యం లేదన్న విషయం తన దృషికి వచ్చిందన్నారు. అంతేకాకుండా విద్యుత్ ఉన్న గ్రామాల్లో లో ఓల్టేజీ అధికంగా ఉందన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఈ మాట్లాడుతూ పాడేరులో 817 హేబిటేషన్లు ఉన్నాయని, అక్కడికి వెళ్లేందుకు కనీస రోడ్డు సౌకర్యం లేదని, అక్కడ సోలార్ పద్ధతిలో విద్యుత్ సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంత మండలాల్లో గ్రామీణ నీటి సరఫరాపై, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అభ్దిదారులకు భూ కేటాయింపులపై, ఎస్సీ,ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ నియామకాలపై చర్చించారు.

విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను ఆందించాలని, దానికి సంబంధించి ప్రధనో పాధ్యయులతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తి నివేదికను అంద జేయాల్సిందిగా డీఈఓను ఆదే శించారు. జిల్లా కలెక్టర్ యువరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రిజర్వేషన్ల అమలు తీరుపై మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకునే విధంగా నోటిఫికేషన్లను ఇస్తామన్నారు. ఈ సమావేశంలో డీసీపీ క్రైమ్ రవికుమార్, జాయింట్ కలెక్టర్ జె.నివాస్, జాయింట్ కలెక్టర్ –2 డి.వెంకటరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమణమూర్తి, రెవెన్యూ,పోలీసు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో ప్రభుత్వ భవనాల

నిర్మాణంలో జాప్యం

- పూర్తి కాని ఆర్కిటెక్చర్ డిజైన్‌లు
- జూన్ 2 నాటికి నిర్మాణం పనులు లేనట్టే
- పుష్కరాలతో మరికొంత ఆలస్యమయ్యే అవకాశం

రాజధాని ప్రతినిధి – గుంటూరు : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం పనులు ప్రారంభించే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇందుకు సంబంధించి భవనాలకు సంబంధించిన డిజైన్‌ల రూపకల్పలో జరుగుతున్న జాప్యం, భూసమీకరణ, సేకరణ ప్రక్రియలు పూర్తి చేసి భూములను నిర్మాణాలకు అనుగుణంగా లేవుట్‌ల రూపకల్పన చేయకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వ భవనాలకు ప్రస్తుతం పనులు ప్రారంభించే అవకాశాలు లేవు. తొలుత నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన జూన్ 2వ తేదీన ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావించింది.

పుష్కరాలకు వచ్చే యాత్రీకులకు కోట్ల మంది యాత్రీకులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి రాజధాని నిర్మాణం ప్రారంభమైందనే భావన కలుగు తుందనుకున్నారు. ప్రభుత్వ భవనాలకు సంబంధించి తెలుగు తనం, మన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఐకానిక్ వారు రూపొందించిన డిజైన్‌లను ప్రభుత్వ భవనాలకు సంబంధించి పూర్తి స్థాయిలో అన్ని విభాగాలకు, గృహనిర్మాణాలకు సంబంధించి డిజైన్‌లను రూపొందించే బాధ్యతను దేశంలోనే 7 ప్రముఖ ఆర్టిటెక్చర్ సంస్థలకు అప్పగించారు. వీరిని 21 రోజుల్లో డిజైన్‌లను అందజేయాలన్నారు. వాటిని పరిశీలించిన అనంతరం ఆర్కిటెక్ట్సులను ఎంపిక చేసి తుది డిజైన్ రూపకల్పన భాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. మరోవైపు రాజ ధానిలో భూసమీకరణ ప్రక్రియ నూరు శాతం పూర్తి కాకపోవడం, భూసేకరణ ప్రక్రియ ప్రారంభం దశలోనే ఉండటం, లేవుట్‌ల రూపకల్పన మౌలిక సదుపాయాల కల్పన జరగకపోవడంతో ప్రభుత్వ భవనాల నిర్మాణం పనులు ప్రారంభించ గానికి అవకాశం లేకుండా పోయింది.

దీనికి తోడు వచ్చే ఆగస్టు మాసంలో కృష్ణానదికి పుష్కరాలు ప్రారంభం కానుండటంతో అధికారులు అంతా కృష్ణా పుష్కరాల బాధ్యతలలో నిమగ్నం కావాల్సి ఉంటుంది. దాదాపు రెండు నెలల సమయం ఇతర పనులపై అధికారులు దృష్టి సారించే అవకాశం ఉండదు.

900 హెక్టార్లలో పరిపాలనా నగరం : రాజధానిలో ఏర్పాటు చేయనున్న నవ నగరాలలో భాగంగా పరిపాలనా నగరం(గవర్నమెంట్ సిటీ) సుమారు 900 హెక్టార్లలో నిర్మించాల్సి ఉంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ నగరం కొండమ రాజుపాలెం, రాయపూడి, ఉద్దండరా యనిపాలెం గ్రామని మధ్య ఏర్పాటు చేయనున్నారు. రాజధానిలో పరిపాలనా నగరంలో సచివాలయానికి 9 లక్షల చదరపు గజాలు, విభాగాధిపతుల కార్యా లయాలు, అటానమస్ డిపార్ట్‌మెంట్‌లకు 48 లక్షల చదరపు గజాలు, రాజ్‌భవన్‌కు 0.40 లక్షల చదరపు గజాలు, ముఖ్యమంత్రి కార్యాలయానికి 0.30 లక్షల చదరపు గజాలు, స్టేట్ గెస్ట్ హౌస్‌కు 0.60 లక్షల చదరపు గజాలు, ఉద్యోగుల గృహనిర్మాణాలకు 32 లక్షల చదరపు గజాలను వనియోగించాలని సీఆర్డీఏ అధికారులు వారి ప్రణాళికల్లో పేర్కొన్నారు.

నిర్మాణాల్లో జాప్యంతో రాజధాని రైతుల్లో నిర్లిప్తత:

రాజధానిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం 2018 నాటికి పూర్తి చేస్తామని భూసమీకరణ సమయంలో మంత్రులు రాజధాని ప్రాంతవాసులకు హామీ ఇచ్చారు. తమ కళ్ళముందే రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన రాజధాని వాసులు భూసమీకరణ పూర్తి చేయక పోవడం, రాజధాని భూముల్లో లేవుట్‌లు అభివృద్ధి చేయకపోవడం, ప్రభుత్వ భవనాల నిర్మాణం పనులు ప్రారంభమవుతుందో అర్థంకాక సతమతం అవు తున్నారు. రాజధాని ప్రాంతంలో భూముల ధరలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో భవిష్యత్తు ఏంటనేది ఆందోళన కరంగా మారింది. ప్రభుత్వ నిర్మాణం పనులైనా ప్రారంభమైతే రాజధానిలో భూముల ధరలకు రెక్కలోస్తాయని రైతులు ఎదురు చూస్తున్న నేపథ్యంలో నిర్మాణాలలో జాప్యం రైతులను మరింత కృంగదీస్తుంది.

వానలొచ్చేశాయ్..

తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు
పలుచోట్ల భారీ వర్షాలు
కర్నూల్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు
సాలూరులో అత్యధిక వర్షపాతం

రాజధాని ప్రతినిధి – విశాఖపట్నం : వాతావరణంలో రోజు రోజుకు పెనుమార్పులు సంభవిస్తున్నాయి. రెండ్రోజుల క్రితం వరకూ రాష్ట్రవ్యాప్తంగా సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వేసవిలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వేసవిలో ఉండాల్సిన ఉష్ణోగ్రతల కంటే 2 నుండి 4 డిగ్రీలు తగ్గుదల నమోదైంది. దక్షిణ పడమటి బంగాళాఖాతం నుండి శ్రీలంక కోస్తా ప్రాంతం వరకూ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.

ఇది సముద్ర నీటి మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభా వంతో రానున్న 24 గంటల్లో (మే 14 సాయంత్రానికి) అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడే అల్పపీడనం క్రమంగా బలపడి ఈ నెల 16కి వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నాయని భారత వాతా వరణ శాఖ తన నివేదికలో పేర్కొన్నట్లు విశాఖపట్నం తుపాను హెచ్చరికల కేంద్రం పేర్కొంది.

పశ్చిమ దిశ నుండి వచ్చే ఈదురుగాలులతో ద్రోణి కొనసాగుతోంది. తూర్పు విదర్భ నుండి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతోంది. ఇది సముద్ర నీటి మట్టానికి 0.9 కిల్లోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాం ధ్రాతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్‌లో అనేక చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడే, అవకాశా లున్నాయని వాతావరణ శాఖ అధిఇకారులు తెలిపారు.

భారీ వర్షాలుపశ్చిమ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 15,16 తేదీల్లో దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు,దక్షిణ కోస్తా, కేరళతో పాటు అండమాన్ నికోబార్ దీవులు, దక్షిణ కర్నాటకలో కూడా భారీ వర్షాలు పడవచ్చుని తెలిపారు.

వెంటాడుతున్న వర్షాభావం : రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు పడుతున్నా వర్షాభావ పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయి. 2016, మార్చి 1నుండి మే 11 వరకూ కోస్తాంధ్ర జిల్లాలో 56.9 వర్షాపాతం నమోదు. కావాల్సి ఉండగా కేవలం 29.7 మిల్లీమీటర్లు నమోదైంది. అత్యధిక వర్షపు కొరద 88 శాతం కాగా తూర్పుగోదావరిలో 65 శాతంగా ఉంది. రాయలసీమ నాలుగు జిల్లాల్లో సాధారణ వర్షపాతం 40.4 మిల్లీమీలర్లు కాగా 50 శాతానికిపైగా కొరతతో 21.1 శాతం మాత్రమే నమోదైంది. కొరత కడప జిల్లాలో 68 శాతంగా ఉంది.

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు : కోస్తాంధ్రాలోని 9 జిల్లాల్లో గడచిన 24 గంటల్లో అత్యధిక పగటిపూట ఉష్ణోగ్రత జంగ మేశ్వరపురంలో 40.5 డిగ్రీలుగా నమోదైంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు అత్యధికంగా 29.2గా విశాల్లో నమోదైంది. నందిగామలో 40 డిగ్రీలు, విజయవాడలో 39.2, కాకినాడలో 38 డిగ్రీలు, మిగిలిన ప్రాంతాల్లో 34 నుండి 37 డిగ్రీలు, నెల్లూరులో 38.6 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాయలసీమ అనంతపురంలో 40.9గా నమోదైంది. కర్నూలులో అత్యధికంగా 41.7, తిరుపతిలో 40.7, కడపలో 39.4, ఆరోగ్యవరంలో 36 డిగ్రీలుగా నమోదయ్యాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు అత్యధికంగా కడపలో 29.1గా నమోదైంది.

గడిచిన 24 గంటల్లో వర్షపాతం : కోస్తాంధ్రా సాలూరులో అత్యధికంగా 34.6 మిల్లీమీటర్లు, పాతపట్నంలో 28.4 బొబ్బిలిలో 28.2, సీతానగరంలో 22.8, మార్కాపురంలో 21.0 ,ఇచ్చాపురంలో 18.6, ప్రకాశం జిల్లా అర్ధవీడులో 13.4, వీరఘట్టంలో 12.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోస్తాంధ్రాలోని కొన్ని ప్రాంతాల్లో 0.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా తాడిపత్రిలో 16.6, జోపాడులో 14.6 మిల్లీమీటర్ల నమోదైంది.

టీడీపీ చలివేంద్రం వద్ద కూల్‌డ్రింక్స్ పంపిణీ

రాజధాని ప్రతినిధి(కోనసీమ) : ముమ్మిడివరం నగర పంచాయితీ టిడిపి కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రంలో సోమవారం నగర పంచాయితీ వైస్ చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి ఆర్థిక సాయంతో కూల్‌డ్రింక్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర పంచాయితీ అధ్యక్షుడు దొమ్మేటి రమణకుమార్, టిడిపి నాయకుడు దివి వెంకటేశ్వరరావు, నీటిసంఘం అధ్యక్షుడు సరిపెల్ల సత్తిబాబురాజు, టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపి, టిడిపి ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు భీమవరపు సూర్యారావు, టిడిపి కౌన్సిలర్ ములపర్తి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కామాక్షీ ప్రేమ మందిరం చిన్నారులకు భోజనవసతి

రాజధాని ప్రతినిధి(కోనసీమ) : జిఎంఆర్ అండ్ జిఎల్‌వి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గణేశుల లక్ష్మి–వెంకటేశ్వరరావుల పేరున అక్షయ తృతీయ పురస్కరించుకుని అమలాపురం శ్రీకామాక్షీ పీఠంలో ఉన్న శ్రీకామాక్షీ ప్రేమ మందిరం చిన్నారులకు, వృద్ధులకు భోజన వసతి కల్పించారు. అలాగే కామాక్షీ పీఠంలోని వారికి బిస్కెట్లు పంపిణీ చేశారు. గణేశుల వెంకటేశ్వరరావు 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు.

మతం అంటే ఏమిటి?

ప్రపంచంలో అతిపెద్దమతం క్రైస్తవం రెండవ పెద్దమతం మహమ్మదీయం. ఆతరువాతి హిందూ బౌద్ధ మతాలు వస్తాయి. మానవాళిని తాను అనుకున్న ఒకమంచి దారిలో నడిపించాలన్న సదాశయంతోనే ఆయా మత కర్తలు ప్రవర్తించినప్పటికీ ఏ ఇద్దరి అభిప్రాయలు ఒకటికాకపోవడంతో అభిప్రాయ భేదాలు పొడి చుపుతూ వచ్చాయి. మతాలమధ్య భీకరపోరు జరిగిన అపారజన నష్టం జరిగినట్లు చరిత్రసాక్ష్యం. ఇంత విజ్ఞానం పెరిగిన ఈనాటి మనిషి కూడా ఆపెడత్రోవలోనే ప్రయనిస్తూ రక్త పాతానికి దారి తీస్తుండడం మానవ ఇంగితా నికే పెనుమచ్చ గాపరిణమించింది. అంతేకాకుండా ఎంతో విజ్ఞానం సంపద ప్రొగుచేసుకున్న దేశాలు సైతం ఇందుకు ఊతమివ్వడం ఎంత దుర్మార్గమో వారికి తెలుసుకోవటం లేదు. ఇక మన భారతదేశంలో మేధావులమని భావించేవారు లేరు అగ్నికిఆజ్యం పోస్తు మత చిచ్చుల్ కాకుండా కుల చిచ్చులు రగిలిస్తూ సమాజాన్ని చిన్నా భిన్నం చేస్తుండటం దారుణం ప్రపంచంలో అతిపెద్ద మతం క్రైసవం అనుకున్నాము. క్రీస్తు ఆలోచనలు క్రైస్తవ మతంగా రూపుదిద్దుకుంది. మహమ్మదీయ మతానికి మహమ్మదు ఆలోచనలే మూలము.వేదాల్లో ఉన్న మంత్రాలే ఇపుడు హిందూ మతంగా పిలవబడుతున్న వైదికమతము. హిందూమతానికి ఒక కర్తలేదు.హిందూమతానికి ఒక రాముడో కృష్ణుడో కర్తలు అయివుండే రామమతమో కృష్ణమతమో అయివుండేది. హిందూఅనె పదము వేద వాంజ్ఞయంలో ఎక్కడా లేదు– అది ఎలా వచ్చిందో అన్నది పండితుల మధ్యన వివాదం ఉన్నప్పటికీ హిందూమతం పేరుతోనో

ప్రాచుర్యం సంతరించుకున్నది. అలాగే బుద్ధుని ఆలోచనలు బౌద్ధమతం, జైనుని ఆలోచనలు జైనమతం మార్క్స్ ఆలోచనలో మార్క్సిజం,లెనిన్ ఆలోచనలో లెనినిజం, మతం ఆలోచనల్ మావో ఇజంగా అవతరించాయి. ప్రతిమతంలో సమాజానికి చెందిన కొన్ని నైతిక సూత్రాలు పొందుపరుచ బడివుంటాయి. అవిఅన్ని మతాలకు కామన్ ఇతరుల సొత్తు అపహరించకూడదు అబద్ధమాడరాదు.

సత్యంను పలుకవలెను. తనున్నతికోసం ఇతరులకు హనితలపెట్టరాదు. తనవలే తన పొరుగువారిని ప్రేమించాలి పరస్త్రీలను తమ సోదరిగా పరిగణించాలని చెబుతాయి. ఇవిఅన్నిమతాలకు సమానమే వచ్చిన చిక్కంతా దేవుని విషయంలోనే ఆయా మతాల దేవుళ్లను ఎవరూ దర్శించిన పెద్దలు లేరు.కాని మాదేవుడే సత్యము మిగతా దేవుళ్ళు అబద్ధము అని అన్నిమతాల వాదన. ఇందుమూలంగానే రక్తపాతాలు సంభవించాయి. ఇప్పటికీ సంభవిస్తూనే ఉన్నాయి. ఉ॥ క్రైస్తవ మతంలో ఏసుక్రీస్తుతప్ప మరోక దేవున్ని ప్రార్థిస్తే అతడు లేక ఆమె అవిశ్వసిఅవుతారు.

అవిశ్వాసులకు నరకమేగతి, అదికూడా శాశ్వత నరకము. ఏసుప్రభువును నమ్మి ప్రగాఢంగా రక్షణపొందినవారు యహోవా, క్రీస్తులతో కూడిన శాశ్వత స్వర్గాన్ని పొందుతారని బైబిల్ చెబుతుంది. ఏసుప్రభువును బైబిల్‌ను నమ్మనివారందరూ అవిశ్వాసులే కనుక శాశ్వతనరకంలో పడవేయడం కరుణామయుడైన దేవునికి తగునా? అదేవిధంగా మహమ్మదీయమతానికి 'అల్లా' దేవుడు అల్లాను, ఆయన పంపిన ఆఖరు ప్రవక్త మహమ్మద్‌ను ఆయన ప్రవచించిన ఖురానును విశ్వసించినవారందరూ విశ్వాసులవుతారు.అలా నమ్మనివారందరిని అవిశ్వాసుల క్రిందే లెక్క ఖురాను ప్రకారం అవిశ్వాసులందరు అల్లా కోర్టులో తీవ్ర శిక్షార్హులు విశ్వాసులందరూ అల్లా ఉన్నచోట స్వర్గంలో ఆశ్రయము పొంది శాశ్వత సుఖాలను అనుభవిస్తారు. ఇందులోక్రైస్తవ పెద్దలను (పండితులను) గాని మహమ్మదీయులను పెద్దలను (పండితులు)గాను క్రైస్తవ స్వర్గంగాని, అల్లా స్వర్గం కాని చూచివచ్చినవారు. తమలో ఎవరైనా ఉన్నారా? అని అడిగితే లేదండి మాబైబుల్, మాఖురాన్ చెబుతుంది కనుక మేమునమ్ముతున్నాము అది మావిశ్వాసముఅని చెబుతారు. అలానే హిందు మంతలో వైష్ణవ, క్రైస్తవ,శైవశక్తేయ, గాణాపత్య మతాలనేక ములున్నవి ఉ॥ వైష్ణవులకు వైకుఠంలో ఉన్నది.

అందులో శ్రీమహావిష్ణువు కొలువై ఉన్నారని వారంటారు. మీపెద్దలవరైనా శ్రీమహవిష్ణువును చూచినవారున్నారా? అని అడిగితే లేదని మాపెద్దలు చెప్పగా విన్నామని అదిమావిశ్వాసమని అంటారు. అదేవిధంగా శైవులకు శివుడు

నానాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రబలుతున్న మతతత్వహింసలు, అగ్రరాజ్యాల ఆధిపత్యదోరణలు మానవాళినే సమూలంగా నాశనము చేసేదిశగా కనపడుతున్న దృశ్యాలు కించిత్ మానవత్వం వలన ఏమనిషినైనా దహించి వేసేవిషయం. కంటికి కన్ను పంటికిపన్నే సమాధానంగా పయనిస్తున్న అగ్రదేశాల దోరణులు ఈ భూగోళాన్ని అగ్ని గుండంగా మార్చడం ఇంకెంత కాలమో లేదనిపిస్తుంది.. ఈ పరిస్థితుల్లో మతం అంటే ఏమిటో సగటు మనిషికి తెలియజేసే వ్యాసమిది.

మత్ యుద్ధవం "మతం" మతినుండి పుటంది.

ఈప్రపంచంలో ఏడు వందల కోట్ల జనాభా వుందనుకుంటే ఏడు వందల మతాలు ఉన్నట్టే లెక్క .మతమంటే అభిప్రాయం ఈ లెక్కన ఏడు వందల కోట్ల అభిప్రాయాలుంటాయి. అయితే ఇందులో తమ సొంతవిషయాలు గురించి ఆలోచించేవారే ఎక్కువగా వుంటారు. వారందరి అభిప్రాయలు మతాలుగా మారవు. సమాచారాన్ని గురించి ఆలోచించేవారి అభిప్రాయాలే మతాలుగా మారాయి. అట్టివారు తమతమ ఆలోచనలకు ఒకరూపం కల్గించి కొంతమంది నైనా అదే దిశగా కదిలించ కల్గినవారే మత స్థాపకులు కాగలుగుతారు.

ఆరాధ్యదైవం ఆయనకైలాసంలో ఉంటారు. ఆయననుకొలచిన వారికి దర్శనమిస్తాడని పురాణాలను ఏకరువు పెడతారు. ఇప్పటికి చూచిన వారెవరూలేరు. ఇంతేకాకుండా హిందుమతంలో అనేకమతాలు దేవుళ్లు దేవతలు యక్షులు, గంధర్వులు ఉన్నారు. పుస్తకాలలో తప్ప మరెచట వీరిని చూచిన వాళ్ళులేరు. ఇవన్నీ నిజమేనని నమ్మేవారి సఖ్య దండిగానే ఉంది.ఇక బుద్ధుడి వద్దకు వస్తాము బుద్దుని ఆలోచనలే బౌద్ధమతం అనుకున్నాము. బుద్దుడి ఆలోచనలలో దేవుడు లేడు. ఉన్నది మనిషే ఆమనిషికి పుట్టుక, మరణాలన్నవి.పుట్టింది మొదలు చచ్చేవరకు దు:ఖమే వుందని బుద్దుడు చెప్పారు, ఆ దు:ఖ నివారణ కోసం ఆయనవెతికారు. అందుకు ఒకమార్గాన్ని కనుగొన్నాని అదిఅష్టాంగ మార్గంగా ఆయన పేర్కొన్నారు. అయితే ఇదంతా నేను రుజువు చేసుకున్నాను. అంతమాత్రాన అది అందరూ నిజమని నమ్మమని నేను చెప్పనని అన్నారు.

మీరు ఇది ఆచరించి మీజీవితంలో అనుభవం పొందినపుడు మాత్రమే నిజమని నిర్ధారణకు రండి. అని చెప్పడం ఆనాటికి ఎంతో విప్లవాత్మకమైన చర్య. స్వర్ణ కారుడు ఏవిధంగా బంగారాన్ని పరీక్షిస్తారో ఆవిధంగా నా సిద్ధాంతాన్ని పరీక్షించి నిజమైతేనే స్వీకరించండి లేనియెడల నిర్దాక్షణ్యంగా గిరాటువేయండి అని చెప్పిన మొదటి మానవతావాది బుద్ధుడు ఇపుడు బౌద్ధమతం కూడా అనేక శాఖోపశాఖలుగా చీలిఉంది. ఏది బౌద్ధమో ఏదికాదో తేల్చుకోవాల్సింది విజ్ఞతగల మానవుడే. ఏదైనా ఒకసిద్ధాంతాన్ని సత్యమని నిర్ణయించాలంటే దీనికి కొన్ని కొలమానాలున్నవి. ఏవ్యక్తిచెప్పినా,ఏగ్రంథం చెప్పినా అవిపాక్షిక సత్యాలే అవుతాయి. ప్రయోజనాన్ని ఆశించకుండా మూర్ఖుడు కూడా ముందడుగు వేయడు. కనుక దేవుడు ఏప్రయోజనాన్ని ఆశించి ఈసృష్టి రచన చేశాడో సర్వజ్ఞుడు, సర్వశక్తి వంతుడైన ఆదేవుడి కోరిక ఏమిటో మెడ మీద తల ఉన్న ప్రతిమనిషి తెలుసుకోవాల్సిన అవసరం ఉందోలేదో ఆలోచించండి? చివరగా ఏదైనా ఒక సిద్ధాంతాన్ని గాని ప్రతి పాదననిగా అది సత్యమనాలంటే కొన్ని కొలమానాలు న్నాయని అను కున్నాము. 1.ఎక్స్ప్రు మెంటాలిటి, 2.రిపిటబులిటి, 3.యూని వర్శిలిటి కట్టించేదే అయినా విశ్వజన నీయమైనది. అంటే ప్రయోగం ద్వారా ఆసిద్ధాంతాన్ని పరిశీలించి ఫలితాన్ని రాబట్టినదై ఉండడం.2. మరల పన: ప్రయోగం ద్వారా ఆఫలితాన్ని సరిచూడబడి వుండటం (3) ఎన్నిసార్లు ఎందరు ఎక్కడచేసినా అట్టిఫలితాలే వస్తాయనడానికి వీలుండటం అండ్ ఎపుడు కావాలంటే అపుడు రుజువుకు నిలవడం. అట్టివి కానివన్ని పాక్షికసిద్ధాంతాలే అవిఎపుడో మానవళి మను గడకు సమస్యలుగానే ఉంటాయి. విశ్వజనిన సిద్ధాంతంఅంటే ఉ॥2ను 3చే గుణించగా6 అన్నది గణితశాస్త్రి సిద్ధాంతం అదిఎవరు, ఎక్కడ ఎపుడు పరీక్షించిన అది ఒకే ఫలితాన్ని ఇస్తున్నది కనుక దాన్ని విశ్వజనులందరూ ఉపయోగించుకుంటూ ఫలితాన్ని పొందుతున్నారు.

– ఎన్. వెంకటేశ్వరరెడ్డి
9247470469

కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెబుతారు: జానారెడ్డి

హైదరాబాద్ : కుంభకర్ణుడు నిద్ర లేచినట్టుగా సీఎం కేసీఆర్ ఇప్పుడు కరువుపై ఢిల్లీ వెళ్లడం విడ్డూరంగా ఉందని సీఎల్పీ నేత జానారెడ్డి ఎద్దేవాచేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలను లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించరారు. కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని, లేకపోతే రైతులతో కలిసి ఉద్య మిస్తామని జానారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విజయ్‌మాల్యా చెక్‌బౌన్స్ కేసు 25కు వాయిదా

హైదరాబాద్ : లిక్కర్ కింగ్ విజయ్‌మాల్యా చెక్‌బౌన్స్ కేసులో హాజరుకాకపోవడంతో ఈనెల 25కు తీర్పువాయిదా వేస్తున్నట్టు ఎర్రమంజిల్ కోర్టు తెలిపింది. దీంతో ప్రముఖ వ్యాపారవేత్త జీఎంఆర్ హైకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రసుతం అండన్‌లో ఉన్న విజయ్‌మాల్యా భారత్‌తో తెగదెంపుదు చేసుకునే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు సూచనగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

మాల్యా ఆస్తులపై దర్యాప్తు

న్యూఢిల్లీ : యుబి గ్రూపులోని లిస్టెడ్ కుంపెనీల ద్వారా కూడా లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా బాగానే వెనకేశాడని సెబి భావిస్తోంది. ఈ విషయం తేల్చేందుకు ఈ కంపెనీల నిధుల లావాదేవీలపై దర్యాప్తును మరింత విస్తృతం చేసింది. కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఎ), తీవ్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఎస్ఎఫ్ఐఒ) యుబి గ్రూపు కంపెనీలపై ఇప్పటికే దర్యాప్తు జరుపుతున్నాయి. యుబి గ్రూపు కంపెనీల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల్లో లిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా పూర్తిగా విషయాలు వెల్లడించారా ? లేదా? ఇన్ సైడర్ ట్రేడింగ్ వంటి అక్రమాలు ఏమైనా జరిగాయా? అన్న విషయాలపై సెబి ఇపుడు దృష్టి పెట్టినట్టు సమాచారం. ఈ విషయంలో మైనారిటీ వాటాదార్ల ప్రయోజనాలకు భిన్నంగా ఏమైనా లోపాలు జరిగాయా? అనే అంశంపైనా సెబి దర్యాప్తు చేస్తోంది.

ఎంపీఎఫ్ఎల్ పెట్టుబడులపై ఆరా

న్యూఢిల్లీ : యుబి గ్రూపుకు చెందిన లిస్టెడ్ కంపెనీల నిధులను మాల్యా దారి మళ్లించడంపైనా సెబి ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా మంగళూరు కెమికల్స్ అండ్ ఫెర్టి లైజర్స్ కంపెనీ (ఎంసిఎఫ్ఎల్) నుంచి ఇదే గ్రూపుకు చెందిన బెంగళూరు బేవరేజెస్ లిమిటెడ్ (బిబిఎల్) రూ. 200 కోట్ల నిధుల బదిలీపై దర్యాప్తు చేస్తోంది.

సీడ్‌క్యాపిటల్‌లో ఆహార పరిశ్రమలు

నవ్యాంధ్ర రాజధానిలో ప్రధాన ప్రాంతంగా రూపుదిద్దుకోనున్న సీడ్ క్యాపిటల్ పరిధిలో పెద్దఎత్తున ఆహార పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ మేరకు సీడ్ క్యాపిటల్ ప్రాంతాన్ని వ్యాపారాభివృద్ధికి అనుగుణంగా 8 జోన్లుగా విభజించి తదనుగుణం కార్యచరణను చేపట్టనున్నట్టు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించినట్టు తెలుస్తోంది.

రాజధాని ప్రతినిధి,(అమరావతి) : రాజధానిలో మూడు గ్రామాల మధ్యలో రానున్న సీడ్ క్యాపిటల్ ప్రాంగణంలో దాదాపు 1000 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం భవనాల సముదాయాన్ని నిర్మించడానికి సీఆర్డీఏ ఇప్పటికే నిర్మాణ కంపెనీలు ప్రతిపాదించిన డిజైన్లపై తీవ్ర కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాజధాని అత్యంత కీలకంగా ఉండే రాజ్‌భవన్, శాసనసభ,సచివాలయం (శాశ్వత), హైకోర్టు, సీఎం కార్యాలయం, మంత్రుల కార్యాలయాలు, క్వార్టర్లు, శాఖాధిపతుల కార్యా లయాలు, ఉద్యోగుల కార్యశాలలు, నివాసప్రాంగణాలు సీడ్ పరిధిలోకి రానున్నాయి. దీంతో సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో అధికారికంగా దాదాపు 15వేల మందికి పైగా ఉద్యోగులు, ఇతరులు విధులు నిర్వర్తించే అవ కాశం ఉంటుంది. వీరిలో దాదాపు 10 వేలమందికి అవసరమైన నివాస వసతిని కూడా ప్రభుత్వం ఇక్కడే కల్పించనుంది. ఆహార సరఫరాకు సంబంధించిన అవసరాలు తీర్చడం కోసం సీడ్ క్యాపిటల్ ప్రాంగణంలో 8 జోన్లలో ప్రత్యేకంగా వ్యాపార సంస్థలు, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి సీడ్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేసే విధంగా అధికారులు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. తద్వారా సీడ్ క్యాపిటల్ ప్రాంతానికి అవసరమైన పాలు, పాల సంబంధిత పదార్థాలు, మాంసం తదితర ఉత్పత్తులను సులభంగా చేరవేయవచ్చనే దిశగా యంత్రాంగం చేస్తున్న ప్రయత్నానికి ఇప్పటికే కసరత్తును పూర్తయినట్లు తెలిసింది.

స్థానికంగానే సేకరణ.. రాష్ట్ర రాజధాని నిర్మాణం జరగనున్న 29 గ్రామాల్లో ఉన్న పశుసంపద, కోళ్ల ఫారాల నుంచి ఆహార సంబంధిత పదార్థాలను సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో వసతి పొందే వారికి సరఫరా చేసేందుకు సేకరించనున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుంచి వచ్చే ఉత్పత్తులను సేకరించి సీడ్ క్యాపిటల్‌లో 8 జోన్లలో ఏర్పాటు చేయనున్న శీతల గిడ్డంగుల్లో నిల్వ చేయనున్నారు. సీడ్ క్యాపిటల్‌లో వచ్చే ప్రభుత్వ భవనాల సముదాయ నిర్మాణం 2018 డిసెంబర్ నాటికి పూర్తిచేసే విధంగా సీఆర్డీఏ ముందుకెళ్లాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో సీడ్ నిర్మాణం పూర్తైన అనతి కాలంలోనే చుట్టుపక్కల రాజధాని గ్రామాల్లోని స్థానికులకు తగిన ఉపాధి అవకాశాలను పెంపొందింప జేయాలని అధికారులు భావిస్తున్నారు. స్థానికంగా సేకరించిన ఈ ఆహార ఉత్పత్తులను శుద్ధిచేసి విదేశాల్లో ఉన్న సూపర్ మార్కెట్లు, డోర్ డెలివరీల పేరిట అత్యంత తక్కువ సమయంలోనే నిర్వాహకులు సరఫరా చేయనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం సీడ్ క్యాపిటల్‌లో ఆహార అవసరాలను తీర్చడం ఒకటైతే.. స్థానికులకు ఉపాధి కల్పన మరొక ఎత్తుగా ఉండనుంది.

రెండో ప్రయత్నంలో కల నిజమయింది: అథర్

న్యూఢిల్లీ : 23 ఏళ్ల అథర్... 2014లో సివిల్స్ రాసినప్పుడు 'ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్' (ఐ.ఆర్.టి.ఎస్) సాధించి ప్రస్తుతం లఖ్‌నవూలో శిక్షణ పొందుతున్నారు. 'ఐ.ఎ.ఎస్.కల రెండో ప్రయంత్నంలో నిజమయింది. మాది అనంతనాగ్ జిల్లా నాన్న ఉపాధ్యాయుడు. జమ్ముకశ్మీర్‌లో పనిచేసి, ప్రజల ఆకాంక్షలు తీర్చాలనేది నా ఆకాంక్ష. ఐ.ఎ..ఎస్. అది,కారిగా నా ప్రజలకు సేవ చేయడానికి చాలా అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. 2014 ఐ.ఆర్.ఎస్. సాధించిన సంధు ప్రస్తుతం ఫరీదాబాద్‌లోని జాతీయ కస్టమ్స్– కుటుంబ సభ్యులు, స్నేహితుల కారణంగా నాలుగో ప్రయత్నంలో మూడో ర్యాంకు సొంత మైనట్లు సంధు తెలిపారు.

అభినందించిన ప్రధాని మోదీ : విజేతల్ని ప్రధాని నరేంద్రమోదీ ట్విటర్ ద్వారా అభినందించారు. ఉత్తేజభరిత జీవితాన్ని ప్రారంభించ బోతున్నారంటూ శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించలేక పోయినవారి నిరుత్సాహాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. తదుపరి ప్రయత్నాల్లో వారు మరింత కష్టపడాలని సూచించారు. తొలి ర్యాంకు సాధించిన టీనాదాబీని దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అభినందించారు.

పత్రిపాదనలు సిద్ధం చేసిన సీఆర్‌డీఏ

వారం వ్యవధిలోనే బడ్జెట్ విడుదలయ్యే అవకాశం

రాజధాని ప్రతినిధి,(గుంటూరు) : అమరావతి రాజధాని నగరానికి భూములు ఇచ్చిన రైతులకు రెండో సంవత్సర కౌలు చెల్లింపుల ప్రక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. సీఆర్‌డీఏ చట్టం ప్రకారం గత ఏడాది కంటే ఈ ఏడాది 10 శాతం కౌలు పెంచి చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో రైతులు ఎంత మొత్తం చెల్లించాలనే దానిపై అధికారవర్గాలు లెక్కలు తేల్చాయి. సీఆర్‌డీఏ అదనపు డైరెక్టర్ (ఐటీ) నక్కల ప్రభాకర్‌రెడ్డి రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వాటిని సీఎం చంద్రబాబు ఆమోదం కోసం పంపించారు. ఈ వారంలోనే ఆర్థిక శాఖ నుంచి బడ్జెట్ విడుదలవుతుందని, ఆ వెంటనే రైతులకు బ్యాంకు చెక్కులు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు గత ఏడాది ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే చెక్కులు పంపిణీ చేశారు. ప్రస్తుతం రెండోసంవత్సరం ప్రారంభమై నెలా 8 రోజులు గడిచిపోయాయి. ఈ నేపథ్యంలో వార్షిక కౌలు చెల్లింపులు సీఆర్‌డీఏ ఎప్పుడు చేస్తుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. చట్ట ప్రకారం ఈ ఏడాది ఎకరానికి జరీబు రైతులకు అయితే రూ.55 వేలు, మెట్ట రైతులకు రూ.33 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా రైతులకు చెల్లించాల్సిన మొత్తం లెక్కంచగా రూ.142 కోట్ల నిధులు అవసరమని తేలింది. గుంటూరు కలెక్టరెట్‌లోని సీఆర్‌డీఏ పరిపాలన అధికారులు జేసీ శ్రీధర్‌కు నివేదించారు. దీంతో పాటుగా సంక్షేమం, పెన్షన్లకు మరో రూ.70 కోట్ల నిధులు అవసరమవుతాయని లేఖను రూపొందించి సీఎం చంద్రబాబుకు పంపించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు బయలుదేరి వెళుతుండటంతో నోట్ ఫైలుపై ఆమోద ముద్ర వేయించారు.

ఫైలు ఆర్థిక శాఖకు వెళ్లి ఈ వారంలోనే బడ్జెట్ విడుదల ఉత్తర్వులు ఆర్థికశాఖ నుంచి వెలువడే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి. బడ్జెట్ విడుదల కాగానే బ్యాంకు చెక్కులు/డీడీల రూపంలో రైతులకు రెండో ఏడాది కౌలు చెల్లించాలని భావిస్తున్నట్లు వెల్లడించాయి.

దీంతో పాటుగానే వ్యవసాయ కూలీలకు పెన్షనను చెల్లిస్తారు. అలానే రాజధాని వృద్ధాశ్రమాలు, ఎనటీఆర్ క్యాంటిన్ల ఏర్పాటు గురించి సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీకాంత గుంటూరు జిల్లా అధికారులతో చర్చించారు. వాటి ఏర్పాటుకు ఎంత బడ్జెట్ అవసరమవుతుందో అంచనా వేసి తనకు నివేదించాలని ఆదేశించారు.

'ప్రథమ చికిత్స' పేరుతో దోపిడీ

- ఉపాధి కూలీలకు నాసిరకం వైద్య కిట్ల పంపిణీ
- నామినేషన్ పేరుతో అధిక ధరలకు సరఫరా
- ప్రభుత్వంపై రూ.11 కోట్ల భారం

రాజధాని ప్రతినిధి (నెల్లూరు) : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ప్రథమ చికిత్స పెట్టెల సరఫరాలో భారీ దోపిడీ జరిగింది. రూ.20 కోట్లకు పైగా విలువైన మందుల కిట్ల సరఫరా బాధ్యతను టెండర్లు పిలవకుండా రాష్ట్ర స్థాయిలో నామినేషన్ పై హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ (హాకా)కు అప్పగించారు. ఆ సంస్థ ఈ బాధ్యతను మరో బినామీకి అప్పగించింది. సదరు గుత్తేదారు ఏమాత్రం ఉపయోగపడని మందులను అధిక ధరలకు అంటగట్టా రని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో ప్రాథమిక చికిత్స పెట్టెకు ప్రభుత్వం రూ. 378 వెచ్చించింది. కిట్‌లోని మందుల ధర రూ.353.07, రవాణా ఛార్జీ కింద రూ.25గా లెక్కచూపారు. ఈ కిట్‌లో ఇచ్చిన మందులు,ఇతర వస్తువుల మార్కెట్ ధర రూ.142 మించి లేదని 'ఈనాడు' పరిశీలనలో తేలింది. పెట్టె ధర రూ.15తో కలిపి రూ.157 అవుతుంది. అంటే ఒక్కో పెట్టెపై రూ.200కు పైనే దోపిడీ జరిగినట్లు తెలుస్తోంది. ఉపాధిహామీ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా 5,10,489 శ్రమశక్తి సంఘాలున్నాయి. వీటికి మొత్తం 5.5 లక్షల కిట్లు అందించారు. ఒక్కో కిట్‌కు రూ.378 చొప్పున ప్రభుత్వం రూ.20.79 కోట్లు వెచ్చించింది. ఒక్కో కిట్‌పై అధికంగా వెచ్చించిన రూ.200తో ప్రభుత్వంపై రూ.11 కోట్ల వరకు భారం పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా కాకుండా టెండర్లు పిలిస్తే చాలా తక్కువ ధరకే ఈ కిట్లు అభించేవని అంటున్నారు. మరోవైపు ఈ ప్రథమ చికిత్స పెట్టెలు మండల కార్యాలయాల్లో వృథాగా పడి ఉన్నాయి. అవి ఉపయోగపడే విధంగా లేవని సిబ్బంది చెబుతున్నారు. నాసికరంగా చిన్నవిగా ఉన్నాయని, వాటిని ఎంత మందికి వినియోగిస్తామని ప్రశ్నిస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు గాయాలు కావడం సహజం. ఎండా కాలంలో కూలీలు వడ దెబ్బకూ గురవుతుంటారు. ఈ నేపథ్యంలో కూలీలకు ప్రథమ చికిత్స అందించేందుకు ఏటా అవరసమైన వైద్యం పరికరాలతో కూడిన కిట్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గ్రహించిన గుత్తేదారు రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పి టెండర్లు లేకుండా నామినేషన్ పై సరఫరా కాంట్రాక్టు పొందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

వాస్తవానికి ఉండాల్సినవి.. గాయాలైనప్పుడు ముందుగా హైడ్రోజన్ పెరాక్సైడ్ నీటితో ఆ భాగాన్ని శుభ్రపర్చాలి. తర్వాత నార్మల్ సెలైన్ నీటితో కడగాలి. మూడు నాలుగు సార్లు కాటన్‌తో శుభ్రపరచి కట్టుకట్టాల్సి ఉంటుంది. పెద్ద గాయమైతే రక్తస్రావం నివారణకు ఒక మాత్ర ఇవ్వాల్సి ఉంటుంది. వడ దెబ్బ తగిలితే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలి. గుత్తే దారు వాటిని సరఫరా చేయలేదు.ప్రస్తుతం సరఫరా చేసిన పెట్టెల్లో స్పిరిట్, హైడ్రోజన్ పెరాక్సైడ్,టించర్ అయోడిన్ లేదు. అయోడిన్‌కు బదులు అయోడిన్ ఆయింట్‌మెంట్ ఇచ్చారు. స్పిరిట్‌కు బదులు డెటాల్ ఇచ్చారు. శ్రమశక్తి సంఘంలో ఇద్దరికీ కూడా ఇవి సరిపోవని నిపుణులు తెలిపారు. ఉపాధిహామీని పర్యవేక్షిస్తున్న జిల్లా డ్వామా కార్యాలయాలతో సంబంధం లేకుండా బస్తాలలో ఈ కిట్లు తీసుకొచ్చి మండల కార్యాలయాల్లో దించారు. వాటిని క్షేత్ర సహాయకులు మేట్ల ద్వారా శ్రమశక్తి సంఘాలకు పంపిణీ చేయాలి. ప్రథమ చికిత్స చేసే విధానంపై సంఘంలో ఒకరికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఇవేవి జరగక కిట్లు నిరుపయోగంగా ఉన్నాయి.

పెట్టెలోని వస్తువులు ఇవీ...

అయోడిన్ ఆయింట్ మెంటు,డెటాల్ సీసాచిన్నది, నాలుగు ప్లాస్టర్లు,రెండు చిన్న బ్యాండేజీ గుడ్డలు, 100 గ్రాముల కాటన్, ఒక కత్తెర ఉన్నాయి. వీటిని ఒక ప్లాస్టిక్ పెట్టెలో పెట్టి అందించారు. మార్కెట్‌లో అయోడిన్ ఆయింట్ మెంటు ధర రూ.22, డెటాల్ 60 ఎంఎల్ రూ. 20,4 ప్లాస్టర్లు రూ. 40,2 బ్యాండేజీ క్లాత్‌లు రూ. 20, కాటన్ 100 గ్రాములు రూ.10, కత్తెర రూ.30 వరకు ఉంటుంది. అంటే మొత్తం రూ. 147 అవుతుంది. ఏక మొత్తంలో కొంటే వీటి ధర ఇంకా తగ్గుతుంది. ప్రథమ చికిత్స అంటే... గాయాలు అయినప్పుడే కాదు.. ఇతర అస్వస్థత చేకూరినప్పుడు వైద్యం చేయాల్సిఉంటుంది. అందుకు అవసరమైన సామగ్రి లేదు.

ప్రాథమికంగా మాతృభాషలోనే బోధన

- జీరో ఎనల్‌మెంట్ స్కూళ్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు సూచన
- పూర్తి స్థాయి నివేదికను జూలైలో అందజేయాలని అమికస్ క్యూరీకి సూచన
- జూలై 13కు వాయిదా

న్యూఢిల్లీ : ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మాతృ భాషలోనే బోధన ఉండాలని, అయితే, క్షేత్ర స్థాయి పరిస్థితులు, తల్లిదండ్రులు, పిల్లల ఆశలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు అభి ప్రాయ పడింది. తెలంగాణలో చేరికలు లేక మూతపడుతున్న పాఠశాలల పరిస్థితిపై సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. తెలుగు రాష్ట్రాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేటిపై గతంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ శివకీర్తిసింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు వీలుగా కోర్టు గత విచారణ సందర్భంగా అమికస్ క్యూరీ నేతృత్వంలోని కమిటీ తెలంగాణలో పర్యటించి నివ

అభినవ భగీరథుడు కేఎల్ రావు

(మే18న వర్ధంతి సందర్భంగా)

డా. కానూరి లక్ష్మణరావు (1902, జూన్ 6 – 1986, మే 18) ప్రముఖ ఇంజనీరు, రాజకీయ నాయకుడు.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాకారం కావడానికి ఈయన కృషి చేశాడు. పదవీ విరమణ చేసాక కేంద్రములో నెహ్రూ మంత్రివర్గములో నీటిపారుదల శాఖా మంత్రిగా కూడా పనిచేసాడు. 1972 లో గంగా కావేరి అను సంధానాన్ని ప్రతి పాదించినది ఈయనే.లక్ష్మణరావు 1902,జూన్ 6 న కఅష్ణా జిల్లా విజయవాడ సమీపమున ఉన్న కంకిపాడు గ్రామములో జన్మించాడు. ఈయన తండ్రి గ్రామ కరణము. చిన్ననాటి నుంచే ఈయన ప్రతి భావంతమైన విద్యార్థిగా పేరు తెచ్చుకొన్నాడు. మద్రాసు విశ్వవిద్యాలయము లో ఇంజనీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుంచి ఇంజనీరింగులో పోస్టుగ్రాడ్యుయేట్ చేశాడు. ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తి ఈయనే. కొన్ని రోజులు రంగూన్ లో ప్రొఫెసర్ గా పనిచేసి ఆ తరువాత ఇంగ్లండు లోని బర్మింగ్‌హాం యూనివర్శిటీ నుండి డాక్టరేట్ ను పొందాడు. ఈయన ఇంగ్లండులో అసిస్టెంటు ప్రొఫెసరుగా పనిచేశాడు. ఆ కాలములో స్ట్రక్చరల్ ఇంజనీరింగు మరియు రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటు అను పుస్తకము రచించాడు. 1946 లో భారత దేశము తిరిగివచ్చి మద్రాసు ప్రభుత్వములో డిజైన్ ఇంజనీరుగా పనిచేశాడు. 1950 లో ఢిల్లీలో విద్యుత్ కమీషనులో డైరక్టరు (డిజైన్స్) పదవిని నిర్వహించాడు. 1954 లో చీఫ్ ఇంజనీరుగా ఉన్నతి పొందారు.

ఈయన కేంద్ర వేర్‌హౌసింగ్ కార్పోరేషన్‌లో సభ్యుడు. 1962 నుండి 1977 వరకు మూడు సార్లు విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రేసు పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనాడు. ఈయన నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీల మంత్రివర్గములలో పది సంవత్సరాల పాటు కేంద్ర నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తే శాఖా మంత్రిగా పనిచేశాడు. కేంద్ర మంత్రిగా ఉన్న కాలములో అనేక జలవిద్యుచ్ఛక్తే, నీటిపారుదల ప్రాజెక్టుల రూపకల్పన చేశాడు. ప్రపంచములోనే అతిపెద్ద మట్టితో కట్టిన ఆనకట్ట నాగార్జునసాగర్ ఈయన రూపకల్పన చేసినదే.

మొదటి నాలుగు పంచవర్ష ప్రణాళికా కాలములలో ఈయన నాగార్జున సాగర్, దిగువ భవానీ, మాలంపూయ, కోసి, హీరాకుడ్, చంబల్, ఫరక్కా, శ్రీశైలం, తుంగభద్ర ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడు. ఈయన స్మతార్థము పులిచింతల ప్రాజెక్టు కు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామకరణము చేయబడినది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమము.

కె.ఎల్.రావు ప్రతిపాదనలు

నదులపై భారీ డ్యాములకు బదులు బ్యారేజీలు మినీ రిజర్వాయర్‌లు విస్తతంగా కట్టాలనీ, కరకట్టలనే నాలుగు లైన్ల రహదారులుగా మార్చాలనీ ఆయనే ప్రతి పాధించారు.

పురస్కారాలు : 1960లో ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ఆఫ్ ఇంజనీరింగ్ గౌరవ పట్టాను ప్రదానం చేసింది. 1963లో కేంద్రప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారాన్ని ఇచ్చింది. ఇంజనీరుగా చేసిన విశిష్టసేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కారం లభించింది.

మహిళా స్వేచ్ఛను చెప్పే 'గుడిపాటి' రచనలు

(మే 18న ఆయన జయంతి సందర్భంగా)

చలంగా ప్రసిద్ధి చెందిన గుడిపాటి వెంకట చలం 1894,మే నెలలో 18న మద్రాసు నగరంలో జన్మించాడు. చలంగా ప్రసిద్ధుడైన గుడిపాటి వెంకట చలం సుప్రసిద్ధ తెలుగు రచయిత, వేదాంతి మరియు సంఘసంస్కర్త. ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్య వ్యక్తుల్లో చలం ఒకడు. చలం రచనలు చాలా వరకు స్త్రీల జీవితాలను ఇతివ అత్తంగా చేసుకుని ఉంటాయి. ముఖ్యంగా సమాజంలో వారికి ఎదురయ్యే శారీరక మరియు మానసిక హింసలు, వాటిని వారు ఎదుర్కొనే విధానాలను చర్చించాడు. చలం రచనలలో ఇతివ అత్తమూ, తాత్వికతా, రచనాశైలీ ఆయనకు ఆధునిక తెలుగు రచనా రంగంలో అనన్యమైన స్థానాన్ని సంపాదించిపెట్టాయి.

చలం – ఆత్మ కథ :

తనమీద తానే ఒక పుస్తకాన్ని వ్రాసి (1972), దానికి "చలం" అని పేరు పెట్టాడు. అదే అతని ఆత్మకథ. తన ఆత్మకథలో చలం తనతండ్రి తనను కొట్టడం గురించి వ్రాసాడు, కానీ ఆయన పేరు మాత్రం వ్రాయలేదు. తన తల్లి భర్తతోను పిల్లలతోను పుట్టింటనే అవస్థ పడటం గురించి వ్రాసాడు,కానీ ఆవిడ పేరు కూడా రాయలేదు. (చలం ఆత్మకథలో ఇద్దరి పేర్లు లేవు). ఈ ఆత్మకథకు ముందుమాట తనే వ్రాసుకున్నాడు. ఆ ముందుమాట చలం అంతర్గతాన్ని తెలియజేస్తుంది –

"ఆత్మకథలంటే నాకసహ్యం. ఆత్మకథ వ్రాయడ మంటే తను లోకానికి ముఖ్యమైన మనిషైనట్టు, తానేదో ప్రజలకి తీరని ఉపకారం చేసినట్టు, తన సంగతి చెప్పుకోకపోతే లోకానికి తన గొప్ప తెలియనట్టు, తెలియకపోతే లోకానికి నష్టమైనట్టు అనుకొంటున్నాడన్నమాట, రాసినవాడు. ఎందుకు పుట్టానా? పుట్టినవాణి? చప్పున చావక ఎందుకింత కాలం తన పరిసరాలని ఇంత కల్మషం చేశానా అనుకునే నావంటివాడు తనకథ సిగ్గులేకుండా చెప్పుకొంటున్నాడంటే ఏమాత్రం క్షమించదగిన విషయం కాదు"

జననం – బాల్యం : చలం తల్లి వేంకట సుబ్బమ్మ, తండ్రి కొమ్మూరి సాంబశివరావు. అయితే తన తాతగారు గుడిపాటి వేంకటరామయ్య దత్తత తీసుకోవడంతో, ఇంటిపేరు మారి గుడిపాటి వెంకటచలంగా పేరొందాడు . చిన్నతనంలో సంధ్యా వందనం వంటి ఆచారాలను నిష్టగా పాటించాడు.



ఉన్నత పాఠశాల చదువులు పూర్తి కాకముందే ఇతిహాస పురాణాలను క్షుణ?ంగా చదివాడు. తన తండ్రి, తల్లిని వేధించే తీరు ఆ చిన్నవాని హృదయంపై బలమైన ముద్ర వేసింది. తన చెల్లెలు 'అమ్మణి?' పెళ్ళి ఆగిపోవడం కూడా స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలపైకి అతని ద అష్టిని గాఢంగా మళ్ళించింది.

1911లో పిఠాపురం మహారాజా కళాశాలలో చేరాడు. ఆ సమయంలో బ్రహ్మర్షి రఘుపతి వేంకట రత్నం నాయుడు నాయకత్వంలో అక్కడ నడుస్తున్న బ్రహ్మసమాజం వైపు ఆకర్షితుడయ్యాడు. తరువాత బి.ఎ.చదువు కోసం మద్రాసు వెళ్ళాడు. అంతకు ముందే చిట్టి రంగనాయకమ్మతో చలం వివాహం జరిగింది. మద్రాసులో తాను డిగ్రీ చదువుతూనే తన భార్యను కాన్వెంట్‌లో చేర్చి, తాను కాలేజీకి వెళ్ళేటప్పుడు ఆమెను సైకిల్ పై స్కూల్లో దించేవాడు. దీనిని అంతా వింతగా చూసేవారట. మామగారైతే చలంను తన ఇంటి గడపే తొక్కవద్దన్నాడు. అప్పటికి చలం భార్య వయసు 13 సంవత్సరాలు.

రచనల ద్వారా సమాజం నుండి :

చలం రచనల్లో అతను వ్యక్తపరచిన భావాలు, ప్రతిపాదించిన విషయాలు, అప్పటి సమాజం మీద ఎంతగానో ప్రభావం చూపాయి. కానీ, సమాజం అతన్ని అపార్థం చేసుకున్నది. అతను స్త్రీ స్వేచ్ఛపేరుతో విశఅంఖల జీవన విధానాన్ని ప్రచారం చేస్తున్నాడని, అతని కథల్లో బూతులు ఉన్నాయని ప్రచారం జరిగింది. చలం పుస్తకాలను బహిరంగంగా చదవటానికి భయపడిన రోజులవి. ఆసక్తి గల పాఠకులు, చలం పుస్తకాలని దాచుకుని చదివేవారట. చలం తన కథలు, నవలల్లో వ్రాసిన విషయాలకు అప్పటి సమాజం తట్టుకోలేక పోయింది. అతని వ్యక్తిగత జీవితంలో అతని ప్రవర్తన (స్త్రీ లోలత్వం)కూడా అభ్యంతరకరముగా పరిగణింప బడింది. మొత్తంమీద, అతను సంఘంలో ఒక "విపరీత వ్యక్తి"గా చెడ్డ పేరు తెచ్చు కున్నాడు. చలంను కొంతవరకు అర్థం చేసుకుని, ఆర్య సమాజ భావాలను ప్రచారం చేయడంలో ఉత్సాహంగా అతనికి సహాయం చేసేదట. కాని, కొంతకాలానికి, ఆమె కూడా చలం ప్రవర్తనతో విసిగిపోయింది. ఇద్దరిమధ్య కీచులాటలు ప్రారంభమై ఒకరితో ఒకరు మాట్లాడుకోని పరిస్థితి ఏర్పడింది. ఇద్దరి మధ్య అన్యోన్యత కరవైంది. 1920లో టీచర్ ట్రైనింగ్ కోసం రాజమండ్రి వెళితే 'చెడిపోయినవాడు' అని ఎవరూ ఇల్లే ఇవ్వలేదు. చివరకు ఒక పశువుల పాకలో తలదాచు కొన్నాడు. గోదావరి ఒడ్డున గడిపిన సాయంకాలాల్లో అతను అనుభవించిన సంఘబహిష్కరణను తనతో బాటు పాట్లుపడుతున్న రంగనాయకమ్మపట్ల జాలిని వ్యక్తంచేస్తాడు చలం.

జీవితంలో చివరి అంకం – జిల్లెళ్లమూడి అమ్మతో చలం

వద్ధ్యాప్యంలో చలం (మరణానికి కొద్ది నెలల ముందు) చలం వ్యక్తిగత జీవితంలో పెద్దగా సుఖ పడలేదని చెప్పవచ్చు. భార్య అతని ప్రవర్తనతో విసుగెత్తి, అతనితో ఉండలేక బంధువులదగ్గరకు వెళ్ళలేక మానసిక క్షోభ అనుభవించిందట.

సమాజం తన పట్ల చూపుతున్న ఏహ్యభావం, తన రచనల పట్ల వచ్చిన వివాదాలతో ఆంధ్రదేశం నుండి వెళ్ళిపోయి ఏదైనా ప్రశాంత వాతావరణంలో బతుకుదామన్న నిర్ణయం తీసుకునేలా చేసాయి. 1950 ఫిబ్రవరి 9న చలం బెజవాడలోని తన సొంత ఇంటిని అమ్మివేసి,తన కుటుంబముతో అరుణాచలం వెళ్ళిపోయాడు. అప్పటివరకు ధార్మిక విషయాలమీద విముఖత చూపిన చలం, ఒక్కసారిగా రమణ మహర్షి ఆశ్రమానికి వెళ్ళటం చర్చనీయాంశమయ్యింది. చలాన్ని రమణ మహర్షి దగ్గరకు, అతని మిత్రుడు, సహోద్యోగి దీక్షితులు 1930లలో తీసుకుని వెళ్ళాడు. అప్పటి నుండి చలం అప్పుడప్పుడు రమణాశ్రమానికి వెళ్ళి వస్తూండేవాడట.

దార్శనిక ప్రధాని రాజీవ్‌గాంధీ

(మే 21 సందర్భంగా) రాజీవ్ గాంధీ (ఆగష్టు 1944 – 21 మే 1991) 1984 నుండి 1989 అతను తన తల్లి ప్రధానమంత్రి ఇందిరా మహాత్మా గాంధీ 1984 హత్య తర్వాత ఎన్నికైన పిన్న వయస్సుగల భారత ప్రధానమంత్రి. 1980 లో ఒక విమానం ప్రమాదంలో సంజయ్ మరణానంతరం, రాజీవ్ గాంధీ అయిష్టంగానే ఇందిరా ప్రోద్బలంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తరువాత సంవత్సరం అతను తన సోదరుడి పార్లమెంటరీ సీటు అమేథీ గెలిచింది లోక్ సభ దిగువ భారతదేశం యొక్క పార్లమెంట్ హౌస్ యొక్క సభ్యుడు అయ్యారు. తన రాజకీయ వస్త్రధారణ భాగంగా, రాజీవ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి చేసింది మరియు 1982 ఆసియా క్రీడలలో నిర్వహించడంలో ముఖ్యమైన బాధ్యతను అప్పగించారు. 31 అక్టోబర్ 1984 న ఉదయం అతని తల్లి అంగరక్షకులు ద్వారా హత్య తరువాత రాజీవ్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌పార్టీ గతంలో ఎన్నడూ లేని విధంగా 411 సీట్లు గెలుచుకుంది. 1991 లో భారత ప్రభుత్వం మరణానంతరం రాజీవ్ గాందీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ప్రదానం చేశారు. ఎన్నికల నిమిత్తం తమిళ నాడులోని పెరంబూరులో బహిరంగ సభలో ప్రసం గించేందుకు వెళుతుండగా తమిళ ఎల్‌టీటీఈ జరిపిన ఆత్మాహుతి దాడిలో మే 21, 1991లో మరణించారు.

తెలుగుజాతిని మేలుకొలిపిన కొమర్రాజు

(మే 18న జయంతి సందర్భంగా)

మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ (ఎన్‌సైక్లోపీడియా)నిర్మాత మరియు విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు – కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877తెలుగువారికి చరిత్ర పరిశోధనలు పరిచయం చేసి, ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ విజ్ఞానవేత్త. కేవలం 46 సంవత్సరాల ప్రాయంలో మరణించినా, తన కొద్దిపాటి జీవితకాలంలో ఒక సంస్థకు సరిపడా పనిని సాకారం చేసిన సాహితీ క అక్షీవలుడు. అంతేకాదు, ఎందరో సాహితీమూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. అజ్ఞానాంధకారంలో నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన మహాపురుషులలో లక్ష్మణరావు ఒకడు.

ఇరవయ్యవ శతాబ్దం తెలుగు సాహిత్య, సామాజిక వికాసానికి మహాయుగం. ఇంచుమించు ఒకే కాలంలో నలుగురు మహానుభావులు తెలుగు భాషను, తెలుగు జాతిని ఆధునికయుగం వైపు నడిపించారు. ఒక్క తరంలో పది తరాలకు సరిపడా ప్రగతిని తెలుగువారికి అందించిన నవయుగ వైతాళికులు వారు.

కందుకూరి వీరేశలింగం పంతులు (1848–1919): సంఘ సంస్కర్త, మూఢాచారాలను వ్యతిరేకించిన మేధావి. తొలి తెలుగు నవల, తొలి తెలుగు కవుల చరిత్ర, తొలి తెలుగు నాటకం, తొలి తెలుగు ఆత్మకథ ఆయనే అందించాడు.

గురజాడ అప్పారావు (1861–1915): చిన్నకథకు, వచన వ్యావహారిక నాటకానికి ప్రాణంపోసి, దేశమును ప్రేమించమని, మంచిని పెంచమని బోధించిన వెలుగుజాడ.

గిడుగు రామమూర్తి పంతులు (1877–1923): తెలుగు వ్రాతలోనే విప్లవం తెచ్చి, వ్యావహారిక భాషకి సాహిత్యంలో పట్టం కట్టిన వాడు. ఈనాడు సర్వసాధారణంగా మనం వ్రాసే భాషకు ఆ హోదా కల్పించడానికి ఆయన పడ్డ శ్రమ అపూర్వం.

1877 మే 18 న క అష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో లక్ష్మణరావు జన్మించాడు. ప్రముఖ రచయిత్రి బండారు అచ్చమాంబ ఆయనకు అక్క. లక్ష్మణరావు మూడవయేటనే తండ్రి మరణించాడు. సవతి అన్న శంకరరావు పోషణలో లక్ష్మణరావు తన ప్రాథమిక విద్యను భువనగిరి లో పూర్తిచేశాడు. 1900 సంవత్సరంలో బి.ఎ.పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ. లో ఉత్తీర్ణుడయ్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఇంగ్లీషు మాత్రమే కాక సంస్క అతము, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్యతను సంపాదించాడు.

> సమకాలీన సాహితీ విప్లవం
> "తెలుగు పలుకుల చరితల తెలివి దేర్చి
> చదువు సర్వస్వమున వన్నె సంతరియ
> మెరపువలె దోచి యక్కటా మింట దాగి
> రా కొమర్రాజు లక్ష్మణ రాయ వరులు"
> – ఉమర్ అలీషా

మహారాష్ట్రలో విద్యాభ్యాసమైన తరువాత ఆయనకు మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించింది. రాజా అభ్యుదయ భావాలు కలిగినవాడు. తెలుగు భాషాభిమాని. లక్ష్మణరావు ఉద్యోగం చేస్తూనే తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించేలా తగిన విశ్రాంతిని, ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఆయన సఖ్యతవల్ల, కొమర్రాజుకి తెలుగు భాషాభివ అద్ధికి మంచి ప్రోత్సాహము లభించింది.

1901లో శ్రీకఅష్ణదేవరాయాంధ్రభాషా నిలయం, 1906 లో విజ్ఞాన చంద్రికా మండలి స్థాపించడం లో కొమర్రాజు లక్ష్మణరావు ప్రముఖపాత్ర వహించాడు. తెలుగులో ఒక సంపూర్ణ విజ్ఞాన సర్వస్వమును తయారుచేసే మహత్కార్యాన్ని ప్రారంభించాడు.ఈ శ్రమలో ఆయన ఆరోగ్యము బాగా దెబ్బ తిన్నది. 1923 జూలై 12 న, 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించాడు.

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం

కొమర్రాజు లక్ష్మణరావు, రాజా నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారు కలసి హైదరాబాదులోని అప్పటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగ అహంలో 1901 సెప్టెంబర్ 1న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిల యమును స్థాపించారు.

తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగు పరచడమే ఈ గ్రంథాలయ స్థాపన ముఖ్యోద్దేశ్యం. తెలుగునాట అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. తెలుగు భాషకు ఈ సంస్థ ద్వారా ఎంతో సేవ జరిగినది. ఆదిరాజు వీరభద్రరావు వంటి మహనీయులు దీనికి కార్యదర్శులుగా పనిచేశారు.

తరువాత డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన ఏర్పడిన తెలుగు భాషా సమితి ఆ కార్యక్రమాన్ని కొనసాగించి, అకారాది క్రమంలో కాక, విషయానుక్రమంగా పద్నాలుగు సంపుటాలు ప్రచురించింది. ఈ సంస్థ 1986 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో విలీనమైంది. ఆ తరువాత ఉర్లాం జమీందారు అయిదు సంపుటాలలో "ఆంధ్ర విజ్ఞానం" అని 1938–1941 కాలంలో ప్రచురించారు.

సాంప్రదాయక పద్ధతిలో విజ్ఞానసర్వస్వం కొనసాగిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం తో పోల్చితే, ప్రపంచం నలుమూలలనుండి ఆధునిక అంతర్జాల సౌలభ్యంతో వందల మంది సాధారణ తెలుగు భాషాభిమానులు 2003 లో మొదలుకొని నిర్మిస్తున్న తెలుగు వికిపీడియా విలక్షణమైనదని చెప్పవచ్చు.

సాంప్రదాయక పద్ధతిలో విజ్ఞానసర్వస్వం క అక్షి కొనసాగిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయంతో పోల్చితే, ప్రపంచం నలుమూలలనుండి ఆధునిక అంతర్జాల సౌలభ్యంతో వందల మంది సాధారణ తెలుగు భాషాభిమానులు 2003 లో మొదలుకొని నిర్మిస్తున్న తెలుగు వికిపీడియా విలక్షణమైంది.

స్వాతంత్ర్య సమరయోధుడు తెలుగు రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి

(మే 18న ఆయన జయంతి సందర్భంగా) ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 18 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించాడు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠ శాలలోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నాడు. నీలం సంజీవరెడ్డి (మే 18, 1913 – జూన్ 1, 1996) భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, లోక్‌సభ సభాపతిగా, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్య మంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా పదవులను అధిరోహించి, ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త.సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనేక ఒడిదుడుకులతో కూడుకున్నది. అనేక విజయాలు, కొన్ని అపజయాలతో పాటు, కొన్ని రాజకీయపు ఎత్తుగడలతో కూడిన త్యాగాలు ఆయన చరిత్రలో ఉన్నాయి. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు, ఆ తరువాతి రాజకీయ చరిత్రలతో సంజీవరెడ్డి జీవితం పెన వేసుకుపోయింది. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో 1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు ద అష్టి సారించాడు. 1937 లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికై దాదాపు పదేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గని డిటెన్యూగా జైలుకు వెళ్ళాడు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి నపుడు సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుల నుండి కొత్త రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష

నాయకుణ్ణి ఎన్నుకునే సమయంలో సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి పదవి తథ్యమైనా, అప్పటి రాజకీయాల ఫలితంగా తాను తప్పుకుని టంగుటూరి ప్రకాశం పంతులు కు నాయ కత్వం అప్పగించి, ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో సంజీ వరెడ్డిది ప్రముఖ పాత్ర. ఆంధ్రప్రదేశ్ అవ తరించాక, కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడిగా బెజవాడ గోపాలరెడ్డిని ఓడించి, తాను ముఖ్యమంత్రి అయ్యాడు. కాంగ్రెసు అధ్యక్షుడిగా రెండేళ్ళు పనిచేసి, మళ్ళీ 1962 లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి అయ్యాడు. రవాణా సంస్థల జాతీయీకరణ వివాదంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడంతో 1964 ఫిబ్రవరి 29 న తనపదవికి రాజీనామా చేసాడు.

1964 జూన్ 9 న లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా చేరాడు. ఆపై రాజ్యసభ కు ఎన్ని కయ్యాడు. 1967 లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కూడా కొద్దికాలం మంత్రిగా చేసాడు. 1967 లో నాలుగో లోక్‌సభకు హిందూపురం నియోజకవర్గం నుండి ఎన్నికై, లోక్‌సభకు సభాపతిగా కూడా ఎన్నికయ్యాడు. కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేసాడు. సభాపతిగా ఎన్నిక కాగానే, తన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొదటి లోక్‌సభ సభాపతి, సంజీవరెడ్డి. రాష్ట్రపతిగా పోటీలో ఉన్న 37 మందిలో ఒక్క సంజీవరెడ్డి నామినేషను తప్ప మరెవరిదీ చెల్లకపోవడంతో, ఆయన ఏక గ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇప్పటివరకు ఏకగ్రీవంగా ఎన్నికైన ఒకేఒక్క రాష్ట్రపతి సంజీవరెడ్డి.

రైతురుణమాఫీలో దేశంలోనే ఆదర్శం

రాజధాని ప్రతినిధి – నరసాపురం :

రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలను రద్దుచేయడంలో దేశంలోనే ప్రథమంగా నిలిచిందని ఉద్యాన పంటల రైతులు సైతం న్యాయం చేకూర్చిందని నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు 55 లక్షల మంది రైతులకు రూ.7,565 కోట్లు రుణాలను రద్దుచేయడం జరిగిందన్నారు. శనివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో జరిగిన సభలో ఆయన మాట్లా డారు. నరసాపురంలో నాల్గో విడతగా రూ.3 కోట్లు రైతులకు ఈ సందర్భంగా పంపిణీ చేసారు. 2.23 లక్షల మంది రైతులకు ఉద్యాన పంటలకు గానూ రూ.384 కోట్లు చెల్లించడం జరిగింద న్నారు. చనిపోయిన రైతులకు పూర్తిగా ఒకేసారి రుణాలను రద్దుచేసి వారి కుటుం బాలను ఆదుకోవడం జరిగిం దన్నారు. అటువంటి ఖాతాల్లో రూ.26.65 కోట్లు చనిపోయిన రైతు కుటుంబాలకు లబ్ధి చేకూ రిందన్నారు. ఎడి.ఎ భాస్కరరావు, ఎ.ఓ రహీమ్, పొత్తూరి రామరాజు, బాలం ప్రతాప్, వాతాడి కనకరాజు, రాయుడు శ్రీరాములు, గట్టెం శ్రీనివాస్, కలవకొలను తాతాజి, కొండేటి రామ కృష్ణారావు తదితరులు మాట్లాడారు.

మన నగారాలు...

కాలుష్య భరితాలు

మొదటి ఐదు కాలుష్య నగరాల్లో మనవే నాలుగు !

ఢిల్లీ : భారత్‌లో విపరీతంగా పెరిగి పోతున్న వాయు కాలుష్యం తారాస్థాయికి చేరింది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల జాబితాలోని మొదటి 5 నగరాల్లో 4 భారత్‌లోనే ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో వెల్లడించింది. ప్రపంచంతో పోల్చి చూసినా కాలుష్యం ఈ స్థాయిలు ఉండడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. గత ఏడాది మన రాజధాని నగరం ఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా అపఖ్యాతి మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఏడాది కాస్త కిందకు తగ్గి తొమ్మిదో స్థానానికి చేరుకుంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరంగా ఇరాన్‌లో జాబోల్ మొదటి స్థానంలోకి వచ్చింది. తర్వాత నాలుగు స్థానాల్లో భారత్‌లోని గ్వాలియర్, అలహాబాద్, పాట్నా,రాయ్‌పూర్ నగరాలు ఉన్నాయి. గాలిలోని ధూళి కణాలను కొలమానంగా తీసికొని కాలుష్య నగరాలను ఎంపిక చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 103 దేశాల్లోని 3 వేల నగరాలను పరిశీలించి ఈ జాబితా విడుదల చేసింది. గత ఏడాది 1600 నగరాలను మాత్రమే పరిశీలించారు. కాలుష్యం కారణంగా ఊపిరి తిత్తుల కేన్సర్, గుండె సంబంధ వ్యాధులు, తీవ్ర శ్వాసకోశ వ్యాధులు, ఆస్మా, ఇతర దీర్ఘకాలిక రకరకాల రోగాలు వస్తున్నాయి. అధిక స్థాయిలో కాలుష్యం పెరిగితే



గుండెపోటుతో సంభవించే మరణాలు కూడా చాలా వేగంగా పెరుగుతామని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా ఏడు మిలియన్ల మంది ఆముఖ్ష నిండకుండానే మరణి స్తున్నారని నివేదిక వెల్లడించింది.

తెలుగురాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి

(మే 20, 1957 వర్ధంతి) ఆయన ధైర్య సాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారు. జననం ఆగష్టు 23, 1872జీవిత భాగస్వామి హను మాయమ్మ. సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు, టంగుటూరి ప్రకాశం పంతులు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కఅష్ణయ్య దంపతులకు జన్మించారు. ఆరుగురు పిల్లల్లో ప్రకాశం ఒకరు. అప్పటి గుంటూరు జిల్లాలోని టంగుటూరిలో వారి కుటుంబం వంశపారంపర్యంగా గ్రామ కరణం వఅత్తి లో ఉండేది. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. తెల్లగా అందంగా ఉండడంతో ఆడ, మగ రెండు వేషా

ఆలపర్తి నిత్య శ్రీ గ్రేడ్ : 9.0 | బసాని వివేక్ గ్రేడ్ : 9.3 | గడ్డం హవేలా గ్రేడ్ : 9.5 | గుర్రం అపర్ణ గ్రేడ్ : 9.0 | కొండ మదుకిరణ్ గ్రేడ్ : 9.3

క్లింటన్ మోజేస్ గ్రేడ్ : 9.2 | సురమిశెట్టి తరుణ్ గ్రేడ్ : 9.2 | గోపాల కృష్ణ గ్రేడ్ : 9.2 | తోకల ప్రణతి గ్రేడ్ : 9.2 | సాయిలలిత గ్రేడ్ : 9.0

టెన్త్ ఫలితాల్లో 'గోల్డెన్ రూల్' ప్రభంజనం

రాజధాని ప్రతినిధి, మందడం : టెన్త్ ఫలితాల్లో గోల్డెన్‌రూల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ త్రిపురనాథ్ తెలిపారు. తమ విద్యాలయం నుంచి10వ క్లాసు పరీక్షలకు 28 మంది హాజరు కాగా అందరూ పాసయ్యారని, 9 పాయింట్లు తెచ్చుకున్నవారు 10 మంది విద్యార్థులు ఉన్నా రన్నారు. తెలుగులో 8 మంది, హిందీలో 8 మంది, ఇంగ్లీషులో 2, మాథ్స్‌లో 14 మంది ఏ1 గ్రేడు తెచ్చుకున్నా రన్నారు. ఏ2 గ్రేడుతో తెలుగు భాషలో 15 మంది, హిందీ9, మంది, ఇంగ్లీషులో 20 మంది మాథ్స్‌లో 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారని ఆయన తెలిపారు.
9 పాయింట్లు తెచ్చుకున్న విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను త్రిపురనాథ్ అభినందించారు.

చింతలపూడిలో కరవు రక్కసి
విలయతాండవం

రాజధాని ప్రతినిధి – చింతలపూడి : చింతల పూడిలో కరువు రక్కసి విలయతాండవం చేస్తోంది. వర్షాభావం వల్ల నియోజకవర్గంలోని చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయి. తాగడానికి గుక్కెడు నీరు లేక పశుపక్ష్యాదులు దాహంతో అల్లాడుతున్నాయి. గ్రాసం లేక పశువులు బక్కచిక్కి పోతున్నాయి. మనుష్యులు సైతం తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ప్రధానమైన తమ్మిలేరు జలాశయం పూర్తిగా అడుగంటి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా,పశ్చిమ గోదావరి జిల్లాల్లో దాదాపు 20వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే తమ్మిలేరు జలశయం ఈ రెండు జిల్లాల్లోని మెట్ట ప్రాంతాల్లో ప్రధాన సాగునీటి వనరుగా ప్రసిద్ధి చెందింది. అదేవిధంగా, తెలంగాణలోని ఖమ్మం జిల్లా నుండి దిగువకు ప్రవహిస్తూ, తుమ్మూరు వద్ద తమ్మిలేరులో కలిసే ప్రాంతంలో చింతపూడి మండలంలోని 21 చెరువులకు సాగునీటిని అందించే ఆంధ్రాకాల్వ సైతం ఎడారిలా మారింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఎర్రకాలువ కూడా కరువు ప్రభావానికి గురైంది. ఎర్రకాలువకు జన్మస్థానమైన చింతలపూడి మండలంలోని మేడవరపు చెరువు సైతం చుక్క నీరులేక అడుగంటి పోయింది. చింతలపూడి నియోజకవర్గంలో షుమారు 450 పైబడి చెరువులుండగా,ఏ ఒక్క చెరువులోను చుక్క నీరు లేదు. చెరువుల్లో నీరు ఇంకిపోయిన కారణంగా భూగర్భ జలాలు పడిపోయాయి.
బోరుబావుల్లో 20 నుండి 30 మీటర్ల వరకు నీటి మట్టం పడిపోయినట్లు అధికారుల అంచనా. దీంతో బోరు బావులు పనిచేయక, నాగునీరు అందక, మెట్ట పంటలు ఎండిపోయి రైతులు దిగాలు పడు తున్నారు. చింతలపూడి మండలంలోని ప్రగడవరం, యర్రంపల్లి, వెలగలపల్లి, రాఘవ పురం, గణిజర్ల, ఎ.కొత్తగూడెం తదితర గ్రామల్లో కొందరు రైతులు కూరగాయలు పండిస్తుంటారు. తమ గ్రామల్లో పండించిన కూరగాయలను నేరుగా రైతులే మార్కెట్లకు తరలించి విక్రయిస్తూ జీవనోపాధి పొందు తుంటారు. అటువంటి కూరగాయల పంటలపై కూడా కరువు ఛాయలు అలుము కోవడంతో రైతుల జీవన స్థితి అగమ్యగోచరంగా మారింది.

ఎం.కిషోర్ కుమార్, చింతలపూడి

ఎండిపోయిన ఆంధ్రాకాల్వ ..

ఎండిపోయిన లింగసముద్రం చెరువు..

పేరుకే బందరు జిల్లాకేంద్రం

- కలెక్టర్, జేసీల బస విజయవాడలోనే
- బందరు – విజయవాడల మధ్య అధికారుల చక్కర్లు
- జిల్లా విభజనే పరిష్కారమంటున్న మేధావులు

(రాజధాని వార్తలు ప్రతినిధి – మచిలీపట్నం)

ఆటలో అరటిపండు... కూరలో కరివేపాకు.. అనే సామెతలు, ఉపమానాలు బందరు పట్టణానికి ఇట్టే సరిపో తాయంటే నమ్మడి...బ్రిటీష్ వారి హయాంలో ఓ వెలుగు వెలిగి, స్వాతంత్ర్యోద్యమంలో చరిత్రకెక్కిన బందరు పేరుకే జిల్లాకేంద్రంగా సాగుతోంది. ముఖ్య పాలకులంతా విజయవాడలోనే బస చేస్తుండటం ఇందుకు సాక్షం. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల కార్యాలయాలు, బంగ్లాలు బందరులో వందలాది ఎకరాల్లో ఉన్నా వారెవరూ ఇక్కడ కనిపించరంటే అతిశయోక్తి కాదు. సోమవారం మినహా మిగతా ఆరు రోజులు విజయవాడకే పరిమిత మవుతుండటం జిల్లా కేంద్రాన్ని చిన్నచూపు చూడటమే అని చెప్పకతప్పదు. సోమవారం కూడా కలెక్టర్ బందరు వస్తారనే గ్యారంటీ ఏమీ లేదు. ప్రజా పిర్యాదుల దినోత్సవం(మీకోసం)ని జేసీ, డిఆర్‌ఓలచేత కానిచ్చేసిన సందర్భాలు కోకొల్లలు.

అంతా పేరుకే... జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లాకోర్టుతో సహా సుమారు 40కి పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఉన్నా ముఖ్యులైన కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు విజయ వాడకు పరిమితమవు తుండటంతో బందరు పూర్తిగా కళ తప్పి కనిపిస్తోంది. జిల్లా సమీక్షా సమావేశం, మద్యం షాపులకు టెండర్లు, ఎన్నికల కౌంటింగ్ లాంటి అడపా దడపా సందర్భాల్లో మినహా బందరు ఎప్పుడూ జిల్లాకేంద్రంగా కనిపించదంటే నమ్మాల్సిందే సుమా.

జిల్లా కలెక్టర్లుగా విధులు నిర్వహించిన వారిలో ఏవిఎస్ రెడ్డి, నవీన్‌మిట్టల్, శైలజా రామయ్యర్ లాంటి వేళ్లమీద లెక్కపెట్టే కొద్దిమంది ఇక్కడ నుండే విధులు నిర్వర్తించి పట్టణాభివృద్ధికి సాయపడ్డారు. జాయింట్ కలెక్టర్‌లుగా పనిచేసిన రాజశేఖర్, సంపత్‌కుమార్‌లు కూడా ఇక్కడ నుండే జిల్లాను చుట్టివచ్చేవారు. కానీ ప్రస్తుత కలెక్టర్ బాబు.ఏ, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడులు పూర్తిగా విజయవాడలో ఉంటూ బందరు ప్రాధాన్యతను పూర్తి గా తగ్గించేస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు గుర్రుగా ఉన్నారు. రాష్ట్ర రాజధానిగా విజయవాడను ఎంచుకున్న చంద్రబాబు అక్కడ నుండే పాలనకు శ్రీకారం చుట్టడంతో కలెక్టర్, జేసీలకు నగరంలో ప్రాధాన్యత తగ్గిందని చెప్పొచ్చు. రాష్ట్ర స్థాయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడ సీఎం నిర్వహించే సమీక్షలకు తరలివస్తుండటం ఇందుకు కారణం. అయినా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు తమ మకాంను బందరుకు మార్చలేదు. విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్నీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నా సరే కలెక్టర్ విజయవాడను వీడకపోవడం గమనార్హం. జిల్లా సమీక్షా సమావేశాలు సైతం విజయవాడలోనే నిర్వహి స్తుండటంతో బందరు నుండే ఫైళ్ల కట్టలు, అధికారులు తరలివెళతున్నారన్నది జగమెరిగిన సత్యం. దీనివల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవు తుందనేది తెలియందికాదు. ఇప్పటికైనా దీనిపై ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> సోమవారం చుట్టం చూపుగ బందరు వచ్చే కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు పలు సమీక్షా సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేసి విజయవాడ వెళ్లిపోతారు. దీంతో ఫైళ్లు పట్టుకుని విజయవాడ –బందరుల మధ్య చక్కర్లు కొట్టడం అధికారుల వంతవుతుంది. కార్యాలయాలు, సిబ్బంది బందరులో ఉండటం, బాస్‌లు విజయవాడలో ఉండటంతో వీరి బాధ వర్ణణాతీతం. ముఖ్యంగా బందరులో ఉండే కొద్దిమంది అధికారుల కష్టాలు అన్నీఇన్నీ కావు. కొంతమంది జిల్లా అధికారులు సైతం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల బాటనే ఎన్నుకోవటంతో కిందిస్థాయి సిబ్బంది ఫైళ్లు మోసుకుంటూ విజయవాడ బాట పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దడం ఎవరికి సాధ్యం?.

బందరు కోనేరుసెంటర్ ...

కృష్ణాజిల్లా కలెక్టరేట్

జిల్లా విభజనే పరిష్కారమంటున్న పెద్దలు..

జిల్లా విభజన డిమాండ్ ఇప్పటిది కాదు. జిల్లాను తూర్పు, పశ్చిమ కృష్ణాజిల్లాలుగా విభ జించాలనే డిమాండ్ ఎప్పటినుండో ఉంది. జిల్లా కేంద్రం మచిలీపట్నం నుండి జగ్గయ్యపేట 135 కిలోమీటర్ల దూరంలో ఉండగా, తిరువూరు 120 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడి నుండి ప్రజలు ఏదైనా పనిమీద జిల్లాకేంద్రంకు రావాలంటే కనీసం ఐదు గంటలు ప్రయాణం తప్పనిసరి. ఇంత శ్రమపడి వస్తే మన కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు ఎంతవరకు అందుబాటులో ఉంటారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణా రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఓ కమిటీని నియమించింది అక్కడి ప్రభుత్వం. ఇక్కడ కూడా అలాంటి ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఒక్కో పార్లమెంట్ నియోజక వర్గాన్ని ఒక్కో జిల్లాగా మార్చాలని గతంలో ఓ మాజీ మంత్రి ప్రభుత్వానికి సలహా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం సముచితం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 70కి పైగా జిల్లాలు ఉన్న విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలి.

– ఎం.ఎస్.రాజ్, మచిలీపట్నం

చరిత్రకారుడు 'నశీర్ అహమ్మద్'కు మరో
'విశిష్ట సేవా పురస్కారం'



రాజధాని ప్రతినిధి – గుంటూరు : గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్‌కు చెందిన చరిత్ర కారుడు, బహుగ్రంథ రచయిత, శ్రీ సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు మరో 'విశిష్ట సేవా పురస్కారం' లభించింది. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పరిశోధించి అందులో వెలుగులోకి రాని విశిష్ట సమాచారాన్ని వెలికి తీసి వందలాది వ్యాసాలు, పద మూడు పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాల ద్వారా తెలుగు ప్రజలకు అందిస్తూ నశీర్ సాగిస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ పురుస్కారాన్ని అందించినట్టు 'నరసరావుపేట కళా వేదిక' వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పొన్నపాటి ఈశ్వరరెడ్డి ప్రకటించారు.'నరసరావుపేట కళా వేదిక' దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నశీర్‌కు 'విశిష్ట సేవా పురస్కారం' వేదిక ప్రతినిధులు మంగళవారం నాడు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సంస్థానాధీశుల వారసులు రాజామర్రాజు రామకృష్ణ కొండలరావు, నరసరావు పేట ఆర్టీవో యం. శ్రీనివాసరావు, నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తదితరులు పురప్రముఖులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు పితృవియోగం

రాజధాని ప్రతినిధి – నర్సాపురం : నర్సాపురం మున్సిపల్ చైర్మన్ పసుపు లేటి రత్నమాల తండ్రి కొవ్వలి అయ్యన్నాయుడు కన్నుమూయడంతో ఆమె కుటుంబం కన్నీటిలో మునిగిపోయింది. హఠాన్ మరణంతో కుటుంబం దిగ్భ్రాంతికి గురైంది. ఆయనకు 75 సంవత్సరాలు. భార్య కుమారుడు ముగ్గురు కుమార్తెలున్నారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కుమార్తె రత్నమాల చైర్మన్ కాగా కుమారుడు యతిరాజ రామ్మోహనరావు నాయుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగ అధిపతిగావున్నారు.ఆయన తన తండ్రి మరణంతో తీరని దుఃఖానికి గురయ్యారు. ఎమ్మెల్యేలు బండారు మాధవనాయుడు, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఎం.ఎ.షరీఫ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

అస్తవ్యస్తంగా 'అంగన్‌వాడీ ' కేంద్రాలు

- అటకెక్కిన హాజరు రికార్డుల నిర్వహణ.
- అరకొరగా పిల్లలకు ఆహార పంపిణీ
- పర్యవేక్షణ లోపం... జవాబుదారిశూన్యం.
- వేధిస్తున్న సిబ్బంది కొరత

రాజధాని ప్రతినిధి – కొవ్వూరు : కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొవ్వూరు, సమిత్ర గూడెం,పెరవలి, తణుకు, పెనుమంట్ర మండలాలు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల పని తీరు అస్త వ్యస్తంగా మారింది. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధి నిర్వహణలో నిర్లక్ష్యం, సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొదవపడడంతో కేంద్రాల్లో ఉదయం పూట జరగాల్సిన హాజరు నమోదు ప్రక్రియలు అటకెక్కే పరిస్థితి దాపురించింది.పేద, మధ్యతరగతి చిన్నా రులు, కిషోర్ బాలికలు, గర్భిణీస్త్రీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు, చిన్న వయస్సునుంచే విద్యపట్ల ఆశ కల్గించే లక్ష్యంతో పని చేయాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు దారి తప్పు తున్నాయనే దానికి నిదర్శనంగా పెనుమంట్ర, పెదవలి ఉదయం చిన్నారులు కేంద్రాలకు వచ్చిన వెంటనే వేయాల్సిన హాజరు పట్టీలు పిల్లలంతా ఇంటికి వెళ్లిన తరువాత గాని బయటకు తీయని పరిస్థితి ఉంది.అలాగే కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నా ఆహారం మాత్రం సగం మంది పిల్లకు మాత్రమే సిద్ధం చేస్తున్నారు.హాజరు మాత్రం మొత్తం అందరికి వేస్తారు. పెనుమంట్ర మండలంలోని కొన్ని కేంద్రాల్లో కార్యకర్త ఆయా ఇద్దరు సమన్వయంలో వ్యవహరించి, పిల్లలకు అందించాల్సిన పౌష్టి కాహారం, గుడ్లు పంచుకునేందుకు ఇదే విషయమై మండలంలో కొంత మంది యమ్‌టిటిసిలు, సిడిపిఓ దృష్టికి తీసుకురాగా, కొంతమంది కార్యకర్తలకు మంద లింపు జరిగాయి. పెనుగొండ,ఇరగవరం మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధులకు కూడా అంగన్ వాడీలు జవాబు దారీలుగా వ్యవహరించడం లేదనే విమర్శలు ఉన్నాయి.అత్తిలి, నిడదవోలు, కొవ్వురులో మండలాల్లో కొన్ని సెంటర్లలో కోడిగుడ్లు, పౌష్టికాహారాన్ని కూడా సక్రమంగా అందించడం లేదని స్వయముగా అధికార పార్టీ జెడ్‌పిటిసి, యమ్‌పిపిలు విమర్శిస్తున్నారు. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా జరగడం లేదనేది రాజధాని ప్రతినిధి పరిశీలనలో తేలింది.

హాజరు పట్టి నిర్వహణలో అంగన్‌వాడీ కార్య కర్తలను ప్రశ్నించగా, వారు తడబడి తరువాత తురకుని సర్దిచెప్పడానికి మీరు వార్తలు వ్రాస్తే మా పని అంతేనని కన్నిటి పర్యంత వైభవ సంఘటనలు ఎదురయ్యాయి. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై పూర్తి స్థాయి దృష్టి సారించాల్సి ఉందని పెనుమంట్ర మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కట్టా బాలాజీ వానకుమార్ తెలిపారు. ప్రభుత్వం కోట్లాది రూపా యలు వెచ్చించి అంగన్‌వాడీల బలోపేతానికి చేస్తున్న కృషికి అధికారాలు విధి నిర్వహణ పారదర్శకంగా ఉండాలని పెనుకొండ యమ్‌పిపి పల్లి.జాలీ సురేఖ కోరారు.

హడవిడిగా కేంద్రాల పరిశీలన : అంగన్‌వాడే కేంద్రాల పని తీరంపై రాజధాని వార్తల ప్రతినిధి పెనుమంట్ర, పెదవలి, కొవ్వురు,సిడిపిఓ లను వివరణ కోరగా నత్తరామేశ్వరి,నెగ్గిపూడి,సిద్ధాంతం, అజ్జరం, ముక్కామల, చిడిపి,సీతానగరం, మద్దురు కేంద్రాల సూపర్‌వైజర్లను తనీఖీలు చేయమని ఆదేశాలు జారీచేసారు. ఆహార పంపిణి, రికార్డులు నిర్వహణ,హాజరు పట్టీలు తనీఖీ సమయపాలన వంటి అంశాలపై గ్రామకార్యదర్శి,యు.ఆర్.ఓ సర్పంచ్, యమ్‌పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమక్షంలో కేంద్రాలు నడవాలని పలువురు కోరు కుంటున్నారు. సిబ్బంది కొరత వల్ల కూడా కేంద్రాల పనితీరు కుంటుపడుతుంది. తప్పు చేసిన కార్యకర్తలు ఆయాలకు శాఖా పరమైన చర్యలు తీసు కుంటామని కొంతవరకైనా సర్ధి చెబుతా మన్నారు.

– చవ్వాకుల.భరత్‌కుమార్

ఎవరిని వరిస్తుందో..!

మద్దె ఆలయ చైర్మన్ పదవిపై ఉత్కంఠ

రాజధాని ప్రతినిధి: జంగారెడ్డిగూడెం : మండలం గూడెంలోని స్వయం భూ: శ్రీ మద్దె ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రెస్ బోర్డు చైర్మన్ పదవి ఎవరిని వరించనున్నదో..? అని భక్తులు, రాజకీయ ప్రతినిధులు ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దె ఆలయానికి నేటి వరకు ధర్మకర్తలు మండలి సభ్యుల నియామకం జరుగలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ దేవాలయంగా శ్రీ మద్దె ఆలయము విరాజిల్లుతోంది.ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుమతితో జరుగనున్నది తెలిసింది. ఈ ఆలయ ప్రెస్ బోర్డు సభ్యుల నియా మకం కోసం రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ వారు ఈ ఏడాది జనవరిలో నోటిఫికేషన్ జారీ చేశారు. 2004లో 6 ఎ దేవాలయంగా అభివృద్ధి చెందిన ఈ ఆలయ పాలకవర్గ నియామకం రాష్ట్ర కమీషనర్ ఆదేశాల ప్రకారం జరుగ వలసివుంది. నోటిఫికేషన్ జారీ చేసి మూడు నెలలు పైగా అయినా నేటికి నియామకం జరుగక పోవటంతో రాజకీయ పార్టీల నాయకుల్లో ఉత్కంఠ రేకెత్తింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శాసన సభ్యులు పైడి కొండల మాగిక్యాలరావు (బి.జె.పి) రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రిగా, చింతలపూడి శాసన సభ్యురాలు పీతల సుజాత (టి.డి.పి.) రాష్ట్ర గనులు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. మద్దె ఆలయానికి మంత్రి మాణిక్యాలరావు పాలకవర్గాన్ని తాను నియమించు కోవటానికి, తన నియోజకవర్గంలోని ఈ ఆఅయానికి తాను సూచించిన వారినే నియ మించాలని మంత్రి సుజాత పట్టుపటడంతో ఈ ప్రెస్ బోర్డు నియామకం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద ఉన్నట్లుగా సమాచారం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కోసం ఉభయ గోదావరి జిల్లాల నుండి దాతలు,తెలుగుదేశం,బి.జె.పి. నాయకులు, పలువురు ప్రముఖులు 27 మంది దరఖాస్తులు అందచేశారు. దాతల నుండి ఇందు కూరి రంగ రాజు (చంటి రాజు) తాడేపల్లిగూడెం,కోనేరు మురళీకృష్ణసాయి, (రాజమహేంద్రవరం) దరఖాస్తు చేశారు.మిగిలిన వారిలో పలుగ్రామలువారున్నారు. ఇప్పటివరకు బి.జె.పి. సీనియర్ నాయకులు మల్లాది సీతా రామారావు (ఎంఎస్ఆర్): తెలుగు శశంనకు చెందిన సీనియర్ నాయకులు దల్లి కృష్ణారెడ్డి (గురువాయిగూడెం) చైర్మన్‌గా ఎంపిక కను కొన్నారని ప్రముఖంగా పేర్లు వినిపించాయి.

వీరిలో ఎం.ఎస్.ఆర్. దరఖాస్తు చేయకపోవటంతో దల్లి కృష్ణారెడ్డి చైర్మన్ అవుతారు.అందరు ఊహించారు. గత నెలలో ఏ పరిణామాలు జరిగాయో తెలియదను కొని కృష్ణారెడ్డిని జంగారెడ్డి గూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించటంతో ఎవరిని ప్రెస్‌బోర్డు చైర్మన్‌గా నియమిస్తారో అని గత పది రోజులుగా రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశమైంది. ఇదిలా ఉండగా దేవాలయానికి 8 కోట్ల రూపాయల విలువైనా ఎ.2-89 సెంట్లు భూమిని దానంగా ఇచ్చానా తాడేపల్లి గూడెంకు చెందినా పోదరులతో ఒకరైనా ఇందుకూరి రంగబాబు చైర్మన్‌గా నియమించ బడతారని, దీనికి ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నట్లుగా ఇక్కడకు అందిన సమాచారం బట్టి తెలుస్తోంది. ఇటీవల జరిగినా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి ప్రమాణ స్వీకార సభలో రాష్ట్రమంత్రి సుజాత మాట్లాడుతూ మద్దె ఆలయ కమిటీని నియమించటం ఆలస్య మవుతుంది, కృష్ణారెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ పదవి ఇచ్చామని తెలిపారు. కృష్ణారెడ్డి ఎన్నో పదవులు త్యాగం చేసారని గుర్తుచేసారు. ఇదే సభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆలయ కమిటీ నియామకం గురించి ప్రస్తావించారు. రాష్ట్ర స్థాయిలో స్వామి వారున్నారు. ముఖ్యమంత్రి దృష్టిలో ట్రస్టు బోర్డు నియామకం పడిందన్నారు. 1976 నుండి 2015 వరకు 10 మంది ట్రస్టుబోర్డు చైర్మన్‌గా పదవులు నిర్వ హించారు. వీరిలో లక్కవరంనకు చెందిన ఏడు గురున్నారు. ఈ పదిమందిలో జంగారెడ్డిగూడెం ప్రముకులు మద్దాల ప్రసాద్ కూడా చైర్మన్‌గా ఉన్నారు. దేవాదాయశాఖ నూతన నిబంధనల ప్రకారం ధర్మకర్తల మండలి సభల్లో దాతలకు కూడా సభ్యత్వం కల్పించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు వీదేశీ సర్యటనా నుండి వచ్చినా వెంటనే, ఈ నెలాఖరులోగా మద్దె ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం జరుగవచ్చునని భావి స్తున్నారు. చైర్మన్ పదవి ఇందుకూరి రంగరాజుకే దక్కే అవకాశాలు అధికంగా ఉన్నట్లు సమాచారం మద్దె ఆలయ చైర్మన్ పదవి ఎవరిని వరించ నున్నదో..?

– కేశిరాజు వెంకటరమణరావు

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.